దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747

# వార్తాప్రభ
RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
Circulated Telangana & Andhra Pradesh States

Y. Sreedevi
Proprietor
9397317951
Cell: 9515348320
GST : 36AHXPY3131E1ZX
NANDINI MEMENTOS
Corporate Gifting & Printing Services
Specialists in Medals*Gift Items*Shalls
E.mail- nandinimementos2@gmail.com
Chikkadpally, Hyderabad 500 020.

సంపుటి : 23 | సంచిక : 152 | ది.18-8-2024 | విజయవాడ | ఆదివారం | పేజీలు : 8 | వెల : రూ.1/-

# స్వర్ణభారత్ ట్రస్ట్ 23 ఏళ్ళ సేవా ప్రస్థానం అంకెలు కాదు.. స్ఫూర్తిదాయక గమనం..



- భారతదేశ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ ఖడ్
- స్వర్ణభారత్ 23 వసంతాల ఉత్సవం అందరి పండుగ అన్న భారతదేశ పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు
- నెల్లూరు వెంకటాచలంలో స్వర్ణభారత్ ట్రస్ట్ 23 ఏళ్ళ సేవా ప్రస్థాన ఉత్సవాలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉపరాష్ట్రపతి
- చక్కని కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ప్రశంస
- కార్యక్రమంలో భాగంగా ముప్పవరపు వెంకయ్యనాయుడు జీవన ప్రస్థాన ఛాయా చిత్ర ఆంగ్ల గ్రంథం ఆవిష్కరణ



**నెల్లూరు (వెంకటాచలం),ఆగష్టు 17 (వార్తాప్రభ) :** స్వర్ణభారత్ ట్రస్ట్ 23 ఏళ్ళ ప్రస్థానం అంటే అంకెలు కాదని, స్ఫూర్తిదాయక గమనమని, భారతదేశ గౌరవ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ ఖడ్ పేర్కొన్నారు. స్వర్ణభారత్ ట్రస్ట్ 23వ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన ముందుగా అక్షర విద్యాలయాన్ని సందర్శించారు. అక్కడి విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు తిలకించి వారిని అభినందించారు. అనంతరం అక్షర విద్యాలయం ఆవరణలోని సోమా నైపుణ్య శిక్షణా కేంద్రాన్ని సందర్శించిన ఆయన, అక్కడి శిక్షణార్థులతో ముచ్చటించి, నైపుణ్య కార్యక్రమాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత స్వర్ణభారత్ ట్రస్ట్ కు విచ్చేసిన ఆయన ట్రస్ట్ ఆవరణలో నూతనంగా నిర్మించిన అడ్మిన్ బిల్డింగ్ ను ప్రారంభించారు. అనంతరం ట్రస్ట్ ఆవరణలో మొక్కను నాటారు. స్వర్ణభారత్ ట్రస్ట్ %-% భగవాన్ మహావీర్ వికలాంగ్ సహాయ సమితి ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహిస్తున్న జైపూర్ ఫుట్ ఉచిత శిబిరాన్ని సందర్శించి కొందరికి కృత్రిమ అవయవాలను అందజేశారు. అనంతరం ట్రస్ట్ ఆవరణలో ఉన్న దంత వైద్యశాల, సాధారణ వైద్యశాలలను సందర్శించి వారి కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో భాగంగా ముప్పవరపు వెంకయ్యనాయుడు జీవన ప్రస్థాన ఛాయా చిత్ర ఆంగ్ల గ్రంథాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ ఖడ్ మాట్లాడుతూ వెంకయ్యనాయుడు ఆలోచనలు మహోన్నతమైనవని పేర్కొన్నారు. వారు తమ జీవితాన్ని దేశం కోసం అంకితం చేశారని, అలాంటి వ్యక్తులు చాలా అరుదుగా కనిపిస్తారని పేర్కొన్నారు. వారి హృదయం ఎప్పుడూ గ్రామీణ ప్రాంతాలతో మమేకమై ఉందని, దానికి వారి మానసపుత్రికగా ఈ ట్రస్ట్ ఓ ఉదాహరణగా నిలుస్తుందని పేర్కొన్నారు. వారికి ప్రతి అడుగులో సహకరిస్తున్న శ్రీ మతి ఉషమ్మ వారి విజయాల వెనుక ఉన్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్వర్ణభారత్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ దీపా వెంకట్ ను అభినందించిన ఆయన, ప్రభుత్వ సహకారం లేకుండా 23 ఏళ్ళ పాటు ట్రస్ట్ ను ఓ మహాయజ్ఞంలా నిర్వహించారని, దానికి ఎంతో నిబద్ధత కావాలని పేర్కొన్నారు. ముప్పవరపు వెంకయ్య నాయుడు మాట్లాడుతూ స్వర్ణభారత్ ట్రస్ట్ 23వ వార్షికోత్సవం అందరి పండుగ అని పేర్కొన్నారు. 23 ఏళ్ళ క్రితం మిత్రుల సహకారంతో ప్రారంభమైన ఈ సంస్థ లక్ష మందికి పైగా నైపుణ్య శిక్షణను అందించామని తెలిపారు. విద్య, నైపుణ్య శిక్షణతో పాటు మన భాష, సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవటానికి స్వర్ణభారత్ ట్రస్ట్ నిబద్ధతో పని చేస్తోందని పేర్కొన్నారు. ముఖ్యంగా రైతులు నవీన పద్ధతులను అందిపుచ్చుకుని సాధికారతతో తల ఎత్తుకుని నిలబడటం తమ కలగా అభివర్ణించిన ఆయన, మహిళలు సైతం అదే సాధికారతతో తల ఎత్తుకు నిలబడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి, పూర్వ ఉపరాష్ట్రపతి దంపతులతో పాటు ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల నజీర్ దంపతులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, పొంగూరు నారాయణ, పార్లమెంట్ సభ్యులు బీదా మస్తాన్ రావు, ఆదాల ప్రభాకర్ రెడ్డి, మేకపాటి శ్రీనివాసులు రెడ్డి, శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, స్వర్ణభారత్ ట్రస్ట్ చైర్మన్ మరియు శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్, ట్రస్టీలు సహా పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# పరిహారం కాదు... ప్రమాదాలు జరగకుండా చూడడమే లక్ష్యం - మంత్రి గొట్టిపాటి రవి కుమార్



**అమరావతి,ఆగష్టు 17 (వార్తాప్రభ) :** విద్యుత్ శాఖ అధికారులతో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ వర్చువల్ గా సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ షాక్ తో చనిపోయిన వారి వివరాలను అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. గతంలో కాకుండా ప్రాణ నష్టాన్ని తగ్గించే దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇప్పటి వరకు విద్యుత్ షాక్ తో చనిపోయిన వారు ఎలా మరణించారో రిపోర్టు తయారు చేయాలని పేర్కొన్నారు. అధిక ప్రాణ నష్టం ఏ విధంగా జరుగుతుందో అంచనా వేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. భూమి దగ్గర వేలాడుతున్న వైర్ల కారణంగా కూడా విద్యుత్ షాక్ తో ప్రజలు, సిబ్బంది చనిపోతున్నట్లు తన దృష్టికి వచ్చిందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అధికారులకు వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా వేలాడుతున్న విద్యుత్ వైర్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సూచించారు. ప్రజలు ఇబ్బంది పడుతున్న సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి, తగిన చర్యలు చేపట్టాలని చెప్పారు. విద్యుత్ లైన్ల మరమత్తులపై ప్రత్యేకంగా దృష్టి సారించి త్వరితగతిన వాటిని పూర్తి చేయాలని వివరించారు. తదుపరి సమీక్ష నాటికి అధికారులందరు పూర్తి సమాచారంతో రావాలని ఆదేశించారు. ప్రజల నుంచి ఫిర్యాదులు వచ్చినప్పుడు సమస్యను తక్షణనే పరిష్కారానికి చొరవ చూపాలని, అలా కాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యుత్ షాక్ తో చనిపోయిన వారికి నష్టపరిహారం ఇచ్చి చేతులు దులుపుకోవడం తమ ప్రభుత్వ విధానం కాదని, అసలు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకునే ప్రభుత్వమని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. తమ ప్రభుత్వం నష్టపోయిన ప్రతీ కుటుంబానికి న్యాయం చేస్తుందని పేర్కొన్నారు.

# ఏపీలో ఉద్యోగుల బదిలీలకు మార్గదర్శకాలు జారీ

- ఏపీలో అధికారంలోకి కూటమి ప్రభుత్వం
- 12 శాఖల్లో బదిలీలకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం

**అమరావతి, ఆగష్టు 17 (వార్తాప్రభ) :** ఏపీలో కొత్తగా అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఉద్యోగుల బదిలీలపై దృష్టి సారించింది. ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలపై తాజాగా మార్గదర్శకాలు జారీ చేసింది. మొత్తం 12 శాఖల్లో బదిలీలకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ప్రజా సంబంధ సేవల్లో ఉండే శాఖల్లో మాత్రమే బదిలీలు జరగనున్నాయి. పంచాయతీరాజ్, రెవెన్యూ, మున్సిపల్, గ్రామ సచివాలయాలు, వార్డు సచివాలయాలు, మైనింగ్, పౌర సరఫరాల శాఖ, అటవీ, విద్యుత్, పరిశ్రమలు, దేవాదాయ శాఖ, రవాణా శాఖల్లో బదిలీలు జరగనున్నాయి. ఆగస్టు నెలాఖరులోగా బదిలీల ప్రక్రియను పూర్తి చేయాలని ఉన్నతాధికారులను ప్రభుత్వం ఆదేశించింది. కాగా, ఉపాధ్యాయులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది బదిలీలకు మరికొంత సమయం పట్టే అవకాశం ఉంది. దీనిపై త్వరలోనే నిర్ణయం తీసుకోనున్నారు.

# కళాత్మక చేనేతను ప్రోత్సహిద్దాం

- ప్రజలకు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన పిలుపు



**విజయవాడ,ఆగష్టు 17 (వార్తాప్రభ) :** చేనేత ఉత్పత్తులను ఆదరించడం ద్వారా నేతన్నలకు చేయూతనిచ్చి.. ఈ గొప్ప కళ విశిష్టతను భావితరాలకు అందించేందుకు కలసికట్టుగా కృషిచేద్దామని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన పిలుపునిచ్చారు. నగరంలోని మేరిస్ స్టెల్లా కాలేజీ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ను కలెక్టర్ శనివారం సాయంత్రం సందర్శించారు. మన రాష్ట్రంతో పాటు వివిధ రాష్ట్రాలకు సంబంధించిన చేనేత ఉత్పత్తుల స్టాళ్లను పరిశీలించారు. గాంధీ బునకర్ మేళా పేరుతో చేనేత వస్త్ర ప్రదర్శనను గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ప్రారంభించారన్నారు. ఈ ప్రదర్శనను ప్రజలు సద్వినియోగం చేసుకొని.. చేనేతను ప్రోత్సహించాలని కోరారు. ప్రతి ఒక్కరు చేనేత వస్త్రాలను కొనుగోలు చేసి.. చేనేతకు ఊతమిద్దామని పేర్కొన్నారు. చేనేత ఉత్పత్తులను ప్రజలకు చేరువ చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇలాంటి ప్రదర్శనలు రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేస్తుందని వివరించారు. రాష్ట్రంలో చేనేత రంగం అభివృద్ధికి ఈ రంగంపై ఆధారపడి జీవిస్తున్న కార్మికుల సంక్షేమానికి వివిధ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# ఆంధ్రప్రదేశ రాష్ట్ర పునర్నిర్మాణానికి తోడ్పాటు అందించండి

- ప్రధాని మోదీ, నిర్మలా సీతారామన్ తో ముగిసిన చంద్రబాబు వరుస భేటీలు
- ఢిల్లీలో ఏపీ సీఎం చంద్రబాబు పర్యటన
- నేటి సాయంత్రం వరుస సమావేశాలతో చంద్రబాబు బిజీ
- ప్రధాని మోదీతో గంట పాటు సమావేశం





**న్యూఢిల్లీ ,ఆగష్టు 17 (వార్తాప్రభ) :** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ పర్యటన రెండో రోజున సాయంత్రం వరుస భేటీలతో బిజీ అయ్యారు. తొలుత ప్రధాని నరేంద్రమోదీతో సమావేశం అయ్యారు. మోదీతో చంద్రబాబు భేటీ దాదాపు గంట సేపు సాగింది. రాష్ట్ర పునర్ నిర్మాణానికి తోడ్పాటు అందించాలని మోదీని చంద్రబాబు కోరారు. రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్టు, విభజన హామీలు, వెనుకబడిన జిల్లాలకు నిధుల విడుదల అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. ఇతర ప్రాజెక్టుల నిర్మాణానికి కూడా నిధులు అందేలా చూడాలని చంద్రబాబు ప్రధాని మోదీకి విజ్ఞప్తి చేశారు. ప్రధానితో సమావేశం సందర్భంగా చంద్రబాబు వెంట కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, కేంద్ర సహాయమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, టీడీపీ లోక్ సభా పక్ష నేత లావు శ్రీకృష్ణదేవరాయలు ఉన్నారు. మోదీతో సమావేశం అనంతరం చంద్రబాబు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ను కలిశారు. కేంద్ర వార్షిక బడ్జెట్ లో ఏపీకి కేటాయింపులపై ఆమెతో చర్చించారు. సత్వరమే నిధుల విడుదల జరిగేలా చూడాలని కోరారు. నిర్మలాతో సమావేశం ముగిసిన అనంతరం సీఎం చంద్రబాబు... అక్కడే ఉన్న కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామితో సమావేశమయ్యారు. ఈ భేటీ అనంతరం చంద్రబాబు కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో సమావేశం కానున్నారు.

# సింగరేణి సంస్థ విశ్వవ్యాప్తంగా విస్తరించాలి

- మెటల్స్, నాన్ మెటల్స్ మైనింగ్ లో అడుగు పెట్టాలి
- లిథియంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలి
- సింగరేణిపై సమీక్షలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**హైదరాబాద్,ఆగష్టు 17 (వార్తాప్రభ) :** సింగరేణి సంస్థ దేశ స్వాతంత్రం కంటే ముందు నుంచీ ఉన్న సంస్థ. ఎంతో నిష్ణాతులైన, సమర్థులైన సిబ్బంది ఉన్న సంస్థ. బొగ్గు ఉత్పత్తిలో తిరుగులేని నైపుణ్యం ఉన్న సింగరేణి ఇతర మైనింగ్ రంగాల్లోకి విస్తరించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచించారు. శని వారం బాబాసాహెబ్ అంబేద్కర్ సచివాలయంలో సింగరేణి సంస్థ భవిష్యత్ ప్రణాళిలు, అభివృద్ధిపై జరిగిన సమీక్షా సమావేశంలో ఉప ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. పెట్రోల్, డీజిల్, బొగ్గు వంటి సాంప్రదాయ ఇంధన వనరులకు కాలం చెల్లుతోంది. భవిష్యత్ అంతా విద్యుత్ బ్యాటరీలే కేంద్రంగా మారబోతున్నాయి. ఈ పరిస్థితుల్లో లిథియం వంటి అనేక మూలకాల అన్వేషణ, వాటిని వెలికితీయడంపై సింగరేణి దృష్టి సారించాలని చెప్పారు. సింగరేణి సంస్థ తన మనుగడను కొనసాగిస్తూ ఆస్తులను సంపదను సృష్టించుకోవాలని సూచించారు. తద్వారా రాష్ట్ర ప్రజల సంపదైన సింగరేణి ద్వారా ఉద్యోగ-ఉపాధి అవకాశాల కల్పన జరుగుతుందని ఉప ముఖ్యమంత్రి చెప్పారు. సింగరేణి సంస్థ మెటల్స్, నాన్ మెటల్స్ మైనింగ్ లో ప్రపంచవ్యాప్తంగా విస్తరించాలన్నారు. ఇందుకోసం అవసరమైతే ఒక కన్సెల్టెన్సీని నియమించుకోవాలని సింగరేణి అధికారులకు ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గ్రీన్ ఎనర్జీలో భాగంగా రాష్ట్రంలో ఫ్లోటింగ్ సోలార్, పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్ లను ఏర్పాటుకు సన్నాహకాలు చేస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రికి సింగరేణి అధికారులు వివరించారు. ఇందుకు సంబంధించి పూర్తి డీపీఆర్ లు రూపొందిస్తున్నామని.. త్వరలోనూ వాటిని ప్రభుత్వానికి అందిస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు వివరించారు. ఒరిస్సాలోని నైనీ బ్లాక్ లో బొగ్గు ఎప్పటినుంచి ఉత్పత్తి ఆరంభిస్తారని ఉప ముఖ్యమంత్రి ఆరా తీశారు. ఈ సమీక్షా సమావేశంలో ఎనర్జీ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ఉప ముఖ్యమంత్రి స్పెషల్ సెక్రెటరీ కృష్ణభాస్కర్, సింగరేణి సీఎండీ బలరామ్ నాయక్ తదితరలు పాల్గొన్నారు.

# పోడు భూముల సమస్యల పై అధ్యయనం చేపట్టండి

- అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ



**హైదరాబాద్,ఆగష్టు 17 (వార్తాప్రభ) :** పోడు భూముల సమస్యల పై అధికారులు లోతైన అధ్యయనం చేపట్టి, లోటుపాట్లను వెలికితీసి, పోడు భూముల సమస్యలన్నింటికి శాశ్వత ముగింపు పలికేలా మార్గదర్శకాలను రూపొందించాలని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. అటవీ అధికారులకు, గిరిజనులకు మధ్య నెలకొన్న ఘర్షణను నివారించి, సహృద్భావ వాతావరణ నెలకొనేలా విధివిధానాలు రూపొందించాలని మంత్రి ఉన్నతాధికారులకు సూచించారు. శనివారం డా. బిఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో అటవీ మంత్రిత్వ శాఖ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో మంత్రి కొండా సురేఖ, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ఆధ్వర్యంలో పోడు భూముల సమస్యల పై సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పోడు భూములు విస్తరించి ఉన్న నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, పలు జిల్లాల కలెక్టర్ లు, ఐటిడిఎ పిఓలు, డిఎఫ్ఓలు తదితరులతో మంత్రులు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇప్పటివరకు ఆయా జిల్లాల్లో పంపిణీ చేసిన పోడు భూముల వివరాలు, పోడు హక్కులు, తగాదాలు, అడవులు ఆక్రమణ తదితర అంశాల పై చర్చించారు. ఈ సమావేశంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు, మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీ నాయక్, అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్, పిసిసిఎఫ్ (హెచ్ఓఎఫ్ఎఫ్) ఆర్ఎం డోబ్రియాల్, పిసిసిఎఫ్(వైల్డ్ లైఫ్) ఏలుసింగ్ మేరు, సిసిఎఫ్ ప్రియాంక వర్గీస్, డిప్యూటీ సెక్రటరీ శ్రీలక్ష్మి, ట్రైబల్ వెల్ఫేర్ సెక్రటరీ ఎ. శరత్, ట్రైబల్ వెల్ఫేర్ అడిషనల్ డైరక్టర్ సర్వేశ్వర్ రెడ్డి, ట్రైబల్ కల్చరల్ రీసర్చ్ అండ్ ట్రెయినింగ్ ఇన్స్టిట్యూట్ జాయింట్ డైరక్టర్ సముజ్వల తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, పోడు భూముల సమస్య పై సమగ్ర అధ్యయనం చేసి పోడు సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొనాలని మంత్రి సురేఖ అధికారులను ఆదేశించారు. పోడు భూములు ఎన్ని ఎకరాల్లో విస్తరించి ఉన్నాయి ? ఎంతమందికి పోడు పట్టాల పంపిణీ జరిగింది? పోడు పట్టాలు పొందిన వారిలో అనర్హులెవరైనా ఉన్నారా ? స్వీకరించిన దరఖాస్తులు ఎన్ని? తదితర అంశాల పై ఆయా జిల్లాల కలెక్టర్లు సునిశిత పరిశీలన చేపట్టి నివేదిక రూపొందించాలని మంత్రి సూచించారు. ఇప్పటివరకు పంపిణీ చేసిన పోడు భూముల వివరాలను మంత్రి సురేఖ అధికారులను ఆరా తీయగా, ఇండివిడ్యువల్ ఫారెస్ట్ రైట్ కింద 6,51,822 దరఖాస్తులు రాగా 2,30,735 మంది పట్టాదారులకు 6,69,676 ఎకరాల పోడు భూమి పంపిణీ ప్రక్రియను పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు. కమ్యూనిటి ఫారెస్ట్ రైట్స్ కింద 3,427 దరఖాస్తులు రాగా, 721 దరఖాస్తుదారులకు పట్టాలు అందించగా, పలు కారణాలతో 1,024 దరఖాస్తులను పెండింగ్ లో పెట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా పోడు భూముల పై హక్కుల కోసం వచ్చిన ప్రతి దరఖాస్తు ఆన్లైన్ లో నమోదుకావాలని మంత్రి సురేఖ అధికారులకు సూచించారు. తిరస్కరించిన దరఖాస్తుల విషయంలో తిరస్కరణకు కారణాలను వివరించాలని మంత్రి అధికారులకు స్పష్టం చేశారు. అటవీ భూములు, రెవెన్యూ భూముల విషయంలో నెలకొన్న వివాదాన్ని పరిష్కరించేందుకు కమిటి వేసి సమస్యను పరిష్కరించాలని మంత్రి సురేఖ అధికారులను ఆదేశించారు. అదే విధంగా ఇతర సాంప్రదాయ అటవీ నివాసుల కేటగిరీలో పోడు భూములు పొందిన గిరిజనేతర లబ్ధిదారుల వివరాలను పునః పరిశీలించాలని మంత్రి సురేఖ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. సమీక్షా సమావేశానికి హాజరైన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు, మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీ నాయక్ తో పాటు, ఆర్మూల్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్ తదితరులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గిరిజనుల పోడు భూముల హక్కులు, అడవుల ఆక్రమణ, అటవీ భూముల గుండా రవాణాకు సంబంధించి తాము ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి కొండా సురేఖతో ప్రస్తావించారు. ఈ సందర్భంగా అటవీభూముల సంరక్షణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అటవీ అధికారులను మంత్రి సురేఖ మందలించారు. దీని పై ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఎమ్మెల్యేలు ప్రస్తావించిన సమస్యలను ఆయా జిల్లాల పరిధిలోని కలెక్టర్లు, డిఎఫ్ఓలు సమన్వయంతో వ్యవహరిస్తూ పరిష్కరించాలని సూచించారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ, అడవులు, గిరిజనుల మధ్య నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో ఆయా జిల్లాల కలెక్టర్లు, ఐటిడిఎల పిఓలు, డిఎఫ్ఓలు సామరస్యపూర్వకంగా, సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు. అటవీ భూముల్లో మౌలిక సౌకర్యాల కల్పన సమయంలో అడవుల రమణీయత దెబ్బతినకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. పోడు భూముల సమస్యల పరిష్కారం దిశగా ఆదర్శవంతమైన విధివిధానాలను రూపొందించాక, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో సమావేశాన్ని నిర్వహించి, మార్గదర్శకాలకు ఆమోదం లభించేలా కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని మంత్రి సురేఖ అటవీశాఖ ఉన్నతాధికారులకు స్పష్టం చేశారు.

## వార్తాప్రభ - పంచాంగం

**18-8-2024 ఆదివారం**

శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్షఋతువు, జ్యేష్ఠమాసం, కృష్ణపక్షం. ఆషాఢమాసం, శుక్లపక్షం

తిథి : త్రయోదశి ఉ. 5.52 వరకు
తదుపరి చతుర్దశి రా. 3.05 వరకు
నక్షత్రం : ఉత్తరాషాడ ప. 10.15 వరకు
వర్జ్యం : ప.1.54 నుండి 3.22 వరకు
దుర్ముహూర్తం : సా.4.44 నుండి 5.35 వరకు
రాహుకాలం : సా.4.50 నుండి 6.25 వరకు
మంచి సమయం : ఉ. 6.50 నుండి 7.20 వరకు
సూర్యోదయం : 5.48కి
సూర్యాస్తమయం : 6.25కి

వార్తాప్రభ తెలుగు దినపత్రిక క్లాసిఫైడ్స్
రోజుకు రూ.300/- మాత్రమే
మినిమం 1X6 నెలకు : రూ.1999/-
మరిన్ని వివరాలకు : 9347993188, 9666568661
అమ్మకం
అద్దెకు
కంప్యూటర్
ఫర్నీచర్స్
స్థలం
ఆటోమొబైల్స్
కావలెను
సర్వీసు

## వార్తాప్రభ - రాశిఫలాలు




12 రాశుల వారు ఎలాంటి పరిహారాలు పాటించాలనే ఆసక్తికరమైన విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం...

**మేష రాశి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు కుటుంబ వాతావరణంలో ఆహ్లాదకరంగా ఉంటుంది. మీ తల్లితో మీకు కొన్ని సైద్ధాంతిక విభేదాలు ఉండొచ్చు. కాబట్టి జాగ్రత్తగా ఉండాలి. ఈ సాయంత్రం మీ ఇంటికి అతిథి రావొచ్చు.

**వృషభ రాశి వారి ఫలితాలు..**ఈ రాశి వారికి ఈరోజు ప్రేమ జీవితంలో ఆనందంగా ఉంటుంది. అయితే కొందరు కుటుంబసభ్యుల వల్ల మీరు సమస్యలను ఎదుర్కోవలసి రావొచ్చు. మీ జీవిత భాగస్వామి నుండి పూర్తి మద్దతు పొందుతారు.

**మిధున రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు స్నేహితులతో సరదాగా గడుపుతారు. మీరు ఈ సాయంత్రం కుటుంబ సభ్యులతో సరదాగా గడుపుతారు. ఒకవేళ ఏదైనా ఆస్తికి సంబంధించిన వ్యవహారం నడుస్తుంటే, ఈరోజు మళ్లీ అది రిపీట్ కావొచ్చు. మీ మాటలపై నియంత్రణ ఉండాలి.

**కర్కాటక రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు ఇంటి పనులన్నీ త్వరగా పూర్తి చేయొచ్చు. మీ కుటుంబ సభ్యులతో ఈరోజు బిజీగా గడపొచ్చు. మీ స్నేహితులతో కలిసి ఎక్కడికైనా వెళ్లాలని ప్లాన్ చేసుకోవచ్చు. ఈరోజు మీరు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకునేందుకు పుష్కలమైన అవకాశాలను పొందుతారు.

**సింహ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు సమాజంలో గౌరవం పెరుగుతుంది. మీ స్నేహితుల సంఖ్య కూడా పెరుగుతుంది. మీ సోదరి వివాహం గురించి ఆందోళన చెందుతుంటే, అది ఈరోజు ముగిసే అవకాశం ఉంది.

**కన్య రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు ఇంటి మరమ్మతుల కోసం కొంత డబ్బు ఖర్చు చేయొచ్చు. మీ కుటుంబ జీవితంలో సంతోషంగా ఉంటుంది. మీ ప్రేమ జీవితంలో కొత్త శక్తి ప్రవహిస్తుంది. ఈ కారణంగా మీ జీవిత భాగస్వామి మీతో సంతోషంగా ఉంటారు.

**తులా రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో వ్యాపారులకు మంచి పురోగతి లభిస్తుంది. మీ సామాజిక సర్కిల్ కూడా పెరుగుతుంది. మీ స్నేహితుల సంఖ్య కూడా పెరుగుతుంది. అయితే కొందరు కొత్త శత్రువులు కూడా తలెత్తొచ్చు.

**వృశ్చిక రాశి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు కుటుంబ సభ్యులను తమ మాటతీరుతో ఆకట్టుకుంటారు. ఈరోజు మీరు కుటుంబ వ్యాపారాన్ని ముందుకు తీసుకెళ్లడానికి మీ తండ్రి నుండి సలహా తీసుకోవచ్చు. ఈరోజు మీ వ్యాపారులకు మంచి లాభాలు వచ్చే అవకాశం ఉంది.

**ధనస్సు రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు ఏదైనా శుభవార్త వినే అవకాశం ఉంది. మీ జీవిత భాగస్వామితో ఏదైనా వివాదం ఉంటే, అది ఈరోజు ముగిసే అవకాశం ఉంది. మీ తల్లిదండ్రులతో పాటు మీ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. మీరు ఎక్కడైనా పెట్టుబడి పెట్టాలని ఆలోచిస్తున్నట్లయితే, ఈరోజు మంచిగా ఉంటుంది.

**మకర రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో ఉద్యోగులు కార్యాలయంలో అదనపు గంటలు పని చేయాల్సి రావొచ్చు. మీరు కుటుంబ సభ్యుల కోసం సమయాన్ని వెచ్చించలేరు. కుటుంబ సభ్యులు కూడా మీపై కోపం తెచ్చుకోవచ్చు.

**కుంభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు పెండింగ్ పనులన్నింటినీ పూర్తి చేసేందుకు సిద్ధంగా ఉండాలి. ఈరోజు కొత్త ప్రాజెక్ట్‌పై పని చేయాలని ఆలోచిస్తే, అది కూడా పూర్తవుతుంది. ఈరోజు బంధువుల నుండి ఆర్థిక లాభం పొందే అవకాశం ఉంది.

**మీన రాశి వారి ఫలితాలు ..** ఈ రాశి వారు ఈరోజు చాలా విషయాల్లో ఇతరుల సాయం పొందుతారు. దీంతో మీ సంబంధాలు బలపరుస్తాయి. వ్యాపారులు చాలా విషయాల్లో జాగ్రత్తగా ఉండాలి. లేకపోతే భవిష్యత్తులో మీరు నష్టపోవచ్చు.

## కాపు కార్పొరేషన్ చైర్మన్‌గా ఆకుల రామకృష్ణ?



**అమలాపురం,ఆగష్టు 17 (వార్తాప్రభ) :** తెలుగుదేశం జనసేన బిజెపి మూడు పార్టీల కుటమి ప్రభుత్వం కొలువు తీరి రెండు నెలలు పూర్తి కావడంతో నామినేటెడ్ పదవులపై ఆ ఆ పార్టీల్లో ఆశామహులు పదవులు పొందెందుకు పైరవీలు మొదలుపెట్టి ఆ పార్టీ నేతలను ప్రసన్న చేసుకుంటూ ఎదురుచూపులు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో కోస్తా జిల్లాల్లో తో పాటు ఉత్తరాంధ్ర జిల్లాల లో కాపుల ప్రభావం అత్యధికంగా ఉండటంతో ఈసారి కాపు కార్పొరేషన్ చైర్మన్ కోస్తా జిల్లాలకు చెందిన వ్యక్తికి కట్టబెట్టేందుకు కూటమి ప్రభుత్వము నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది దీనిపై చంద్రబాబు పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా దృష్టి సారించి కాపు కార్పొరేషన్ చైర్మన్ గా సమర్థత కలిగిన వ్యక్తిని ఎంపిక చేసి తద్వారా ఆ వర్గాలను సంతృప్తి పరచడంతో పాటు వివిధ రకాల సంక్షేమ సేవా కార్యక్రమాలు అమలు జరపటం ద్వారా కాపు సామాజిక వర్గీయులు ప్రభుత్వంపై మరింత విశ్వాసం పెంపొందించుకునే విధంగా అడుగులు వేస్తున్నారు 2014లో అప్పుడు ఏర్పాటైన ఇదే కూటమి ప్రభుత్వం జనసేన ప్రభుత్వంలో భాగస్వామ్యం కానప్పటికీ అప్పుడు కూటమి విజయానికి కృషి చేశారు అనంతరం చంద్రబాబు నాయుడు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసి కాపులకు సంవత్సరానికి 1000 కోట్లు చొప్పున నిధులు కేటాయించి కాపుల అభ్యున్నతికి కృషి చేస్తామని ప్రకటించి అమలు చేసిన సంగతి తెలిసిందే. 2019లో ఏర్పాటు అయిన వైసీపీ ప్రభుత్వం కాపు కార్పొరేషన్ ను పూర్తిగా ఎలాంటి నిధులు కేటాయించకుండా అటకెక్కించింది దీంతో ఆ ప్రభుత్వంపై ఆగ్రహించిన కాపులు ఈసారి కూటమి ప్రభుత్వానికి 90 శాతం మద్దతిచ్చి ఓట్లు వేసి వెన్నుదన్నుగా నిలిచారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం చూపు సమర్థత గల నాయకుడు గత 30 సంవత్సరాల నుండి కాపు ఉద్యమాలు కాపు పోరాటాల్లో తనదైన ముద్ర వేసుకొని యువతలో మంచి బలమైన నాయకుడిగా పేరు ఉన్న. బిఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజక వర్గం రావులపాలెం మండలం గోపాలపురం గ్రామానికి చెందిన ఆకుల రామకృష్ణ పేరు ప్రధానంగా కూటమి ప్రభుత్వం ప్రభుత్వం ఎంపిక చేయనున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఆకుల రామకృష్ణకు ఈ చైర్మన్ గిరి ఇవ్వడం ద్వారా అటు ప్రభుత్వానికి ప్రయోజనకరంగా ఉంటుందని మరొకపక్క తెలుగుదేశం పార్టీ ఏర్పాటు నుండి ఆ పార్టీలో కొత్తపేట నియోజకవర్గంలో ముఖ్య నాయకునిగా కీలక వ్యక్తిగా వ్యవహరిస్తూ సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్లను రాష్ట్ర తెలుగు రైతు అధ్యక్షుడు గాను అలాగే పార్టీలో వివిధ హోదాలు నిర్వహిస్తూ మధ్యలో కొంత విరామం ఉన్నప్పటికీ తెలుగుదేశం పార్టీలోనే అత్యంత విశ్వాసంతో పని చేసిన ఆకుల రామకృష్ణకు సముచిత స్థానం కల్పించినట్లు ఉంటుందని చంద్రబాబు నాయుడు ఆకుల వైపే ముగ్గు చూస్తున్నారు. ఇప్పటికే కాపు సామాజిక వర్గాల కాపుల్లోనూ సంఘ నాయకులు కార్పొరేషన్ చైర్మన్ ఆకుల రామకృష్ణకు ఇవ్వడం సరైన నిర్ణయమని అన్న ప్రకారం నిధులు కేటాయించి కాపులకు విదేశీ విద్య మహిళలకు భరోసా వివిధ సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలని కాపు సంఘాల నుంచి అభిప్రాయాలు ఎక్కమవుతున్నాయి.

## మయూరి శ్యామ్ నేతృత్వంలో అన్నదాన కార్యక్రమం



**గూడూరు,ఆగష్టు 17 (వార్తాప్రభ) :** శ్రీ కృష్ణ సేవా సమితి అధ్యక్షుడు డాక్టర్ బి.శ్యామసుందరరావు (మయూరి శ్యామ్ యాదవ్) దాతృతమ్ తో గుడూరు పట్టణం గమళ్ళపాలెంలో ఉన్న ఓం సాయి రాం వసతి గృహం లోని నిరాశ్రయలకు నెలలో ఒక రోజు క్రమం తప్పకుండా జరిగే అన్నదాన కార్యక్రమాన్ని ఈ రోజు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ తాను చేయు ఈ సేవా కార్యక్రమాలకు ఆ దేవ దేవుడు శ్రీ కృష్ణ పరమాత్మడు ఆశీస్సులు , నా తల్లిదండ్రులు కీర్తిశేషులు బండి కృష్ణయ్య , బండి వనమ్మ ల దీవెనలుతో పాటు మయూరి స్వీట్స్ & బేకరీ మరియు వనజాకృష్ణ కళ్యాణమండపం సహాయ సహకారాలతో నిర్వహించడం జరుగుతున్నదని మయూరి శ్యామ్ యాదవ్ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేర్ టేకర్ కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

CHAITANYA COLLEGE
Huda : Maitrivanam, Ground Floor, Ameerpet, Hyderabad-38
Ph : 040-23734825
Direct 10th Class in 6 Months (APOSS) (NIOS) | INTER in 6 Months (APOSS) (NIOS)
ONE SITTING (for Discontinued)
B.A./B.Com./B.Sc (All), B.B.A./B.C.A./M.A., M.Com./M.Sc.(All), M.B.A./M.C.A. M.S.W./M.A.(Edu)., Polytechnic Diploma, B.Tech (All), M.Tech (All) M.Phil (All Desiplene)
Director & Correspondent
B.V. TRINADH
MA. M.Ed, M.Phil (Edu.), L.L.B., Cell : 93908 22625

సాయి
కాలేజ్ ఆఫ్ నర్సింగ్ సద్గురు
స్కూల్ ఆఫ్ నర్సింగ్
కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపి & రీహెబిలిటేషన్
B.P.T., M.P.T. (Neuro, Ortho, Cardio & Respiratory)
B.Sc. (నర్సింగ్), M.Sc. (నర్సింగ్), G.N.M
రాజమండ్రి : 533 103. ఫోన్ : 0883-2490222, 2493
www.saiedugroup.com

ప్రొ॥జి.రాంబాబు సెల్ 9912288666 9010033294
శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర రియల్ ఎస్టేట్
ఇన్సూరెన్స్ ఏజెంట్
LIC
వసంత పంచమి శుభాకాంక్షలు
ఇల్లు, స్థలాలు, పొలాలు
అమ్మదలచినా, కొనదలచినా సంప్రదించండి
మీ జీవిత భద్రత కోసం లైఫ్/హెల్త్ ఇన్సూరెన్స్ కొరకు సంప్రదించండి

ఎం.బి. పెయింట్స్
MALLAIAH BROTHERS 60
హెడ్ ఆఫీస్ : 4-8-847, గౌలీగూడ, హైదరాబాద్-500 012.
తెలంగాణ బ్రాంచి ఆఫీస్ : 29-1-25/8, శేషాద్రి వీధి, గవర్నర్‌పేట విజయవాడ - 520 002. ఆంధ్రప్రదేశ్
మా వద్ద అన్ని రకాల ఆయిల్ బేస్ ఎనామిల్ పెయింట్స్, వాటర్ బేస్ డిస్టంబర్స్, సిమెంట్ ప్రీమియర్, వాల్ పుట్టీ, వార్నిష్, పెయింట్స్, అల్యూమినియం పెయింట్స్, కెపిఎఫ్ గ్రే ఎనెన్ తిన్నర్, బిరువా ఫర్నిచర్‌కు వేసే కలర్స్, ప్యూమర్ టోన్ కలర్, పౌడర్ టెక్స్‌తో సహా అన్ని రకాల షేడ్స్, మార్కెట్లో లేని కలర్స్ మా వద్ద సరసమైన ధరలకు లభించును.

పోతిన కుమార్ సెల్ : 6300148993 9014094388
విజయ మిల్క్ పార్లర్
కుమార్ మిల్క్
విన్నకోటవారి చౌక్, విజయవాడ-1
మా వద్ద విజయవారి పాలు, పాల పదార్థములు ఆర్డరుపై సప్లయి చేయబడును.
డోర్ డెలివరీ సౌకర్యము కూడా కలదు

SHREE YADAV & CO.,
EXCLUSIVE SHOWROOM : TILES - SANTARYWARE - FAUCETS - KITCHEN SINKS - MIRRORS cere Kajaria, MYK LATICRETE ADHESIVES & GROUTS
Dealers & Stockist in : RAMCO, RASSI, COROMANDAL KINGS Cements ALL Brands Cements & White cement Visaka & Charminar AC Sheets, G.I., C.I., S.W.G., M.S.Pipes & Fittings, AC Sheets, Doors, Windows, Steel Sink, CP Bathroom Fittings Tiles, Sanitary Ware & Hardware Ets., Marbles, Granite & Elevation Tiles (Stone Polishing & Cutting Works)
MARBLES, GRANITES & ELEVATION TILES (STONE POLISHING & CUTTING WORKS)
#10-127, Prem Vijaya Nagar colony, Near Mirzalguda Bus Stop, Malkajgiri, Hyderabad - 500 047

Satish : 8019483304 - Ranga : 9247284050
దివ్యసాయి ఎలక్ట్రికల్స్
DIVYASAI ELECTRICALS
WHOLESALE & RETAIL ELECTRICAL GOODS
Opp. Steel Palce, Samarangam Chowk, Main Road, Vijayawada - 520 001
VIHAN GM legrand FINECAB

### దసరా నుంచి స్కిల్ యూనివర్సిటీలో బోధన ప్రారంభం: సీఎస్ శాంతికుమారి

**తెలంగాణ,ఆగష్టు 17 (వార్తాప్రభ) :** యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో దసరా నుంచి కోర్సులు ప్రారంభించనున్నట్లు తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి వెల్లడించారు. ప్రాథమికంగా ఆరు కోర్సులను ప్రారంభిస్తామని, ఆ తర్వాత క్రమంగా దాదాపు 20 కోర్సులను అందుబాటులోకి తెస్తామన్నారు. స్కిల్ యూనివర్సిటీ ప్రారంభం, విధివిధానాలు, కోర్సుల ప్రారంభం తదితర అంశాలపై ఈరోజు ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

-యాడ్స్ మేనేజర్, వార్తాప్రభ

## గిరిజన సంక్షేమానికి ప్రభుత్వం నిరంతర కృషి..

● హెన్ ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డి.ఎన్.మూర్తి





**కాకినాడ,ఆగష్టు 17 (వార్తాప్రభ) :** కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్నత వైద్య సేవల కొరకు వచ్చే గిరిజన రోగులకు మెరుగైన వైద్య సేవలతో పాటుగా సదుపాయాల కల్పనకు ప్రభుత్వ పరంగా కృషి చేస్తానని చెప్పారు హెల్త్, ఎడ్యుకేషన్, న్యూట్రిషన్ (హెన్) స్టేట్ ప్రాజెక్టు ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డి.ఎన్.మూర్తి. శనివారం కాకినాడలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని మాతా శిశు విభాగంలోని స్వస్థ పేరిట నిర్వహిస్తున్న గిరిజన రోగుల సహాయకులు నిరీక్షణ కేంద్రాన్ని మూర్తి సందర్శించారు. అల్లూరి సీతారామ రాజు జిల్లా కొయ్యూరు మండలం తీగలమెట్ట గ్రామానికి చెందిన గిరిజన మహిళ బోనంగి జానికి గురువారం రాత్రి మగ శిశువుకు జన్మనిచ్చింది. శిశువు ఉదర భాగంపై చర్మం ఏర్పడక పోవడంతో పేగులు బయటకు రావడంతో మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. వైద్యులు శస్త్ర చికిత్స చేయడంతో శిశువుకు ప్రాణాపాయం తప్పింది. ఈ సందర్భంగా గిరిజన నిరీక్షణ కేంద్రంలో ఉన్న జానకి యోగక్షేమాలు తెలుసుకున్న డి.ఎన్.మూర్తి ఆసుపత్రి సూపరింటెండెంటు డాక్టర్ ఎస్. లావణ్య కుమారిని కలిసి గిరిజన బాలింత జానికి కూడా బిడ్డతో పాటుగా మెరుగైన వైద్య సహాయం అందించాల్సిందిగా కోరగా, తక్షణమే ఆమెను బాలింతల సంరక్షణ వార్డులో చేర్చేందుకు ఆదేశాలు జారీ చేశారు. ఆసుపత్రి సూపరింటెండెంటు.ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త అల్లూరి సురేంద్ర,మలిరెడ్డి చారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ ఎం.వి.ఆర్.ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణమస్తు పథకం గోల్డ్ కాయిన్ అందజేత



**విస్సన్నపేట,ఆగష్టు 17 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో విస్సన్నపేట మహిళా పాల సంఘం నందు పాల రైతు కే లత కుమార్తె వివాహ సందర్భంగా కృష్ణ మిల్క్ యూనియన్ కళ్యాణమస్తు 20 వేల రూపాయల గోల్డ్ కాయిన్ ను బహుమతిగా అందించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షురాలు ఎన్ వాణిశ్రీ తిరువూరు క్లస్టర్ మేనేజర్ టీ సాంబశివమూర్తి పాల సంఘం రైతు కుటుంబాలు పాల్గొన్నారు. కృష్ణ మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## బైజుస్ టాబ్ లలో ఈ కంటెంట్ ను అప్లోడ్ చేయాలి

● 9 ,10 తరగతి లకు ఇచ్చిన ట్యాబ్లు విద్యార్థులకు ఉపయోగకరంగా మార్చాలి. ● ప్రభుత్వానికి నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి

**విజయవాడ,ఆగష్టు 17 (వార్తాప్రభ) :** ఇప్పటికే గత రెండు సంవత్సరాల నుంచి విద్యార్థులకు ఇచ్చిన ట్యాబ్ల లో బైజస్ కంటెంట్ రాక విద్యార్థులు ఇబ్బందికి , వారి టాబ్లలో ఈ - కంటెంట్ ను అప్లోడ్ చేసి ఆ టాబ్ లను సద్వినియోగం చేసుకునేలా సరైన మెకానిజంను ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కరణం హరికృష్ణ మరియు మాగంటి శ్రీనివాస్ రావు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఈ సంవత్సరం పదవ తరగతి సిలబస్ పూర్తిగా మారిందని మారిన సిలబస్ లో విద్యార్థులకు రివిజన్ కు అదే విధంగా అనుమానాల నివృత్తి కొరకు బైజూస్ ఈ - కంటెంట్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అందువలన దయచేసి బై జుస్ మరియు ఇతర ఈ - లెర్నింగ్ యాప్ లు ట్యాబ్లో విద్యార్థులు ఉపయోగించుకునేటట్లుగా తగిన సాంకేతిక మార్పులు చేసి విద్యార్థుల్లో అభ్యసన ప్రగతిని పెంచేలా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. గత సంవత్సరం నుండి టాబ్ లలో ఈ కంటెంట్ రాక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని సీబీఎస్సీ పాఠశాలలో చదివే విద్యార్థులకు కూడా బైజూస్ చాలా ఉపయోగకరంగా ఉంటుందని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. సాంకేతికత వినియోగంలో వచ్చే దుష్పరిణామాలను దృష్టిలో ఉంచుకుని సాంకేతిక పరికరాలను ఉపయోగించటం మనం ఆపలేమని, కాకపోతే వాటిని విద్యార్థుల ప్రగతికి ఉపయోగించుకునే లా సరైన కౌన్సిలింగ్ ను విద్యార్థులకు అందించడం ద్వారా మార్చవచ్చని అభిప్రాయపడ్డారు. క్షేత్రస్థాయిలో ఏవైనా ఇబ్బందులు ఉన్నట్లయితే వాటికి తగిన చర్యలు తీసుకునే స్వేచ్ఛను సంబంధిత పాఠశాల మరియు మండల స్థాయి అధికారులకు అధికారాలు ఇవ్వాలని అలా కాకుండా ఆ టాబ్ లు నిరుపయోగంగా ఇతర చెడు కు ఉపయోగించే లా వదిలేయడం వల్ల జరిగే మంచి కంటే చెడు ప్రభావమే ఎక్కువగా ఉంటుందని విశ్లేషించారు.

## జనసేన పార్టీ నూతన సభ్యత్వాలు నియోజకవర్గంలో అత్యధికంగా నమోద చేయించిన వీర మహిళ పిప్పళ్ళ సుప్రజ



**నర్సాపురం,ఆగష్టు 17 (వార్తాప్రభ) :** రాష్ట్ర జనసేన పార్టీ అధినేత ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు నరసాపురం నియోజకవంర్గం శాసనసభ్యు లు బొమ్మిడి నాయకర్ ఆధ్వర్యంలో నియోజకవర్గ జనసేన పార్టీ వీర మహిళ పిప్పళ్ళ సుప్రజ అతి తక్కువ వ్యవధిలో నరసాపురం నియోజకవర్గంలో జనసేన పార్టీ సభ్యత్వాలు అందరికంటే ఎక్కువ నమోద చేయించడం తో 78వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు పురస్కరించుకుని పార్టీ కార్యాలయం ఆవరణలో శుక్రవారం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు జనసేన పార్టీ నాయకులు చాగంటి మురళీకృష్ణ ఆమెను ఘనంగా సత్కరించారు ముందుగా ఆమెకు పుష్పగుచుమిచ్చి మెడలో శాలువ కప్పి మెమెంటో షీల్డ్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో భారీగా కూటమి అభ్యర్థులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, బిజెపి నాయకులు, కార్యకర్తలు ఆమెకు అభినందనలు తెలియజేశారు.

## మూడు విడతల్లో 57,983 మంది రైతులకు 415 కోట్ల 34 లక్షల 84 వేల 332 రూపాయలు రుణమాఫీ...

రైతులకు ఇబ్బందులు తలెత్తితే గ్రీవెన్స్ పోర్టల్ ద్వారా పరిష్కారానికి చర్యలు– జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 17 :(వార్తా ప్రభ ప్రతినిధి),** రైతు రుణమాఫీ లో భాగంగా మూడు విడతల్లో 57,983 మంది రైతులకు 415 కోట్ల 34 లక్షల 84 వేల 332 రూపాయలు రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హత కలిగిన ప్రతి రైతుకు రుణమాఫీ జరుగుతుందని తెలిపారు. మొదటివిడత రుణమాఫీలో 28,801 మంది రైతులకు 136 కోట్ల 64 లక్షల 86 వేల 132 రూపాయలు, రెండో విడతలో 17309 మంది రైతులకు 147 కోట్ల 33 లక్షల 79 వేల 632 రూపాయలు, మూడో విడుతలో 11873 రైతులకు 131 కోట్ల 36 లక్షల 18 వేల 568 రూపాయలు రుణమాఫీ నగదు రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని తెలిపారు.వ్యవసాయం మరియు సహకార శాఖ పంట రుణాలు రుణ మాఫీ 2024 ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కారానికి మార్గదర్శకాలు సూచనలను కలెక్టర్ ప్రకటించారు .1. మండలంలో ఉన్న అన్ని బ్యాంకు శాఖలు/ సహకార సంఘాల రుణాకు మండల వ్యవసాయ అధికారి బాధ్యత వహిస్తారు. 2. 2. ఫిర్యాదుల యొక్క అన్ని సందర్భాల్లో మండల వ్యవసాయ అధికారి తప్పనిసరిగా CLW% bþsÁ¼ýÙ (%www.clw.telangana.gov.in) లో రైతు సమాచార పత్రాన్ని యాక్సెస్ చేయాలి మరియు రైతు సమాచార పత్రం (రైతు సమాచార పత్రం) కాపీని రైతుతో పంచుకోవాలి. 3. ఆధార్ తప్పుగా ఉన్న సందర్భాల్లో మండల వ్యవసాయ అధికారులు తప్పనిసరిగా రైతు నుండి ఆధార్ కార్డు కాపీని పొందాలి, పోర్టల్‌లో సరైన ఆధార్ అప్‌లోడ్ చేయాలి. ఓటరు కార్డు, వాహన లైసెన్స్, రైతు రేషన్ కార్డు వంటి ప్రత్యామ్నాయ గుర్తింపు పత్రాన్ని సేకరించి అప్‌లోడ్ చేయాలి. 4. కుటుంబాలు ఇంకా నిర్ణయించబడని సందర్భాల్లో మండల వ్యవసాయ అధికారులు తప్పనిసరిగా రైతు ఇంటిని సందర్శించి, రైతు వెల్లడించిన ఆధార్ కాపీలు, కుటుంబ సభ్యుల సంఖ్యను తప్పనిసరిగా సంగ్రహించాలి. కుటుంబ వివరాలను మండల వ్యవసాయ అధికారులు ద్వారా తప్పనిసరిగా పోర్టల్‌లో అప్‌డేట్ చేయాలి. 5. రైతుకు రైతు పాస్‌బుక్ లేని సందర్భాల్లో, రైతు నుండి పొందిన తర్వాత దానిని పోర్టల్‌లో అప్‌లోడ్ చేయవచ్చు. 6. ఆధార్‌లో పేరు మరియు లోన్ ఖాతాలో పేరు మధ్య లోపాలు లేదా అసమతుల్యత ఉన్న సందర్భాల్లో, రుణం తీసుకున్న వ్యక్తి యొక్క గుర్తింపును ఏర్పాటు చేయాలి మరియు రుణం తీసుకున్న వ్యక్తి యొక్క సరైన ఆధార్ నంబర్‌ను పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలి. 7. అసలు మరియు వడ్డీ మొత్తంలో సరిపోని పక్షంలో, రైతు నుండి ఒక దరఖాస్తును తీసుకుని, వివరాలను క్లుప్తంగా పేర్కొంటూ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయవచ్చు. నిర్ధారణ మరియు దిద్దుబాటు కోసం అదే సంబంధిత బ్యాంకుకు పంపబడుతుంది. 8. పై కార్యకలాపాలలో పోర్టల్‌లో నవీకరణ ఉంటుంది కాబట్టిబీ పోర్టల్ త్వరలో నవీకరించబడిన తర్వాత ప్రస్తుత ప్రాతినిధ్యాలు మరియు పత్రాలను సేకరించి అప్‌లోడ్ చేయవచ్చు.

## శేరిలింగంపల్లి అభివృద్ధి కి అన్ని విధాల కృషి చేస్తా

– ఎమ్మెల్యే అరికపూడి గాంధీ కి రాష్ట్ర మంత్రి, రంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్ శ్రీధర్ బాబు హామీ



**శేరిలింగంపల్లి,ఆగస్టు 17 (వార్తాప్రభ):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై రంగారెడ్డి జిల్లా ఇంచార్జి మరియు ఐటీ శాఖ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ని వారి నివాసంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్,కాంగ్రెస్ పార్టీ నాయకులు రఘునాథ్ రెడ్డి తో మర్యాదపూర్వకంగా కలిసి చర్చించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులకై నిధులు మంజూరు చేయాలని కోరారు, శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని,వర్షాల వలన దెబ్బ తిన్న రోడ్ల ను పునరుద్ధరించాలని,ముంపు ప్రాంతాలను దృష్టి లో పెట్టుకొని ప్రథమ ప్రాధాన్యత గా పనులను చేపట్టాలని, అభివృద్ధి విషయంలో రాజీ పడకుండా నిధులు ఎక్కువ మొత్తంలో మంజూరు చేసి అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే గాంధీ కోరారు. వాస్తవ పరిస్థితులను పరిగణలోకి తీసుకుని పనిచేస్తే ప్రజా సమస్యలు తగ్గి మంచి పేరు ప్రఖ్యాతులు వస్తాయి అని,డిపార్ట్మెంట్ల మధ్య సమన్వయ లోపం వలన పనులు సరిగ్గా జరుగట్లేదు అని,అధికారుల సమన్వయ లోపం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు అని,అన్ని విభాగాల అధికారులతో ఒక సమన్వయ సమీక్షా సమావేశం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే గాంధీ మంత్రి ని కోరడం జరిగినది. చెరువుల అభివృద్ధి,పార్కుల అభివృద్ధి, డ్రైనేజి,సీసీ రోడ్ల వంటి మౌలిక వసతుల కల్పన కై దృష్టి పెట్టాలని,అధిక మొత్తంలో నిధులు మంజూరు చేసి అభివృద్ధికి సహకరించాలని,అసంపూర్తిగా మిగిలిపోయిన చెరువుల సుందరికరణ పనులు వేగవంతం చేసేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని,పనులలో వేగం పెంచేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. దీనికి సానుకూలంగా స్పందించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని,నిధులు మంజూరు చేస్తానని,త్వరలోనే అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేస్తామని,ప్రతి సమస్యను పరిష్కరిస్తానని మంత్రి శ్రీధర్ బాబు తెలియచేసారు.

## రాష్ట్రంలో డాక్టర్లకు భద్రత కల్పించాలి– చంద్రమౌళి

**వరంగల్ ఆగస్టు 17 (వార్తాప్రభ)** "కలకత్తా డాక్టర్ మానభంగం, హత్యకు నిరసనగా మన రాష్ట్రం సహా దేశవ్యాపితంగా సాగుతున్న సమ్మెకు ఎస్సీఆర్పిఎస్ మద్దత్తు ప్రకటిస్తుందని శనివారం ఎస్సీ హక్కుల పరిరక్షణ సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఎర్ర చంద్రమౌళి తెలిపారు. మన రాష్ట్రములో డాక్టర్లకు ప్రత్యేకించి మహిళా డాక్టర్లకు, నర్సులు, ఇతర మహిళా స్టాఫ్ కు భద్రత కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

## అఖిల భారత యాదవ మహాసభ తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులుగా గొర్ల యశ్వంత్ యాదవ్

■ మీ నమ్మకాన్ని నిలబెడతా ■ అఖిల భారత యాదవ మహాసభ యువజన విభాగం అధ్యక్షునిగా ఎంపిక చేసినందుకు కృతజ్ఞుణ్ణి. ■ గొర్ల యశ్వంత్ యాదవ్



**హైదరాబాద్, ఆగస్టు 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అఖిల భారత యాదవ మహాసభ తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులుగా గొర్ల యశ్వంత్ రాజ్ యాదవ్ ను నియమిస్తూ ఆ రాష్ట్ర అధ్యక్షులు బద్దుల బాబు రావు యాదవ్, జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మణ్ యాదవ్ ల సమక్షంలో నియామక పత్రం అందజేశారు. యశ్వంత్ యాదవ్ తన చిన్న వయసు నుండే అతని తండ్రి గొర్ల మహేశ్వర్ రాజ్ యాదవ్ మరియు బాబాయ్ రాగం నాగేందర్ యాదవ్ ప్రోత్సహంతో యాదవ సంఘ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేవారు. అతని ప్రస్థానం భెల్ ఎంప్లాయీస్ యాదవ సంఘం, శేరిలింగంపల్లి యాదవ సంఘం నుండి ఈరోజు రాష్ట్ర మరియు జాతీయ స్థాయి నాయకునిగా ఎదిగిన యాదవ యువ నేత యశ్వంత్ రాజ్ యాదవ్..అతని సేవలు గుర్తించి 2011లో జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మణ్ యాదవ్ ఆదేశాల మేరకు వారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువజన కార్యదర్శిగా అప్పటి రాష్ట్ర అధ్యక్షులు ఐలబోయిన రమేష్ యాదవ్ నియమించారు. ఆ తరువాత అంచెలంచెలుగా ఎదుగుతూ అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి గా, జాతీయ యువజన కోఆర్డినేటర్ గా, ఇప్పుడు రాష్ట్ర యువజన అధ్యక్షులుగా నియమించడం రాష్ట్ర నాయకత్వం యువకులలో ఉత్సాహం నింపారు అని తెలపడంలో ఏ మాత్రం సందేహంలేదు. యశ్వంత్ నియామకం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పలు యాదవ నేతలు మరియు యువ నేతలు సంతోషం వ్యక్తపరిచి రాష్ట్ర కార్యవర్గానికి ప్రశంశలు మరియు యశ్వంత్ కీ శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఈ సందర్భంగా యశ్వంత్ యాదవ్ మాట్లాడుతూ యాదవ సంఘంలో కింద స్థాయి నుండి ఎదిగిన తనను గుర్తించి తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షునిగా నియమించినందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు. యాదవులలో ఐక్యత, చైతన్యం తీసుకురావడానికి యాదవ్ పెద్దల దశ నిర్దేశంతో కృషి చేస్తానని అన్నారు. ముఖ్యంగా నిరక్షరాస్యతను గ్రామాల్లో నిర్మూలించే విధంగా తగు ప్రణాళికను సిద్ధం చేస్తామని తెలిపారు. యాదవుల చరిత్రను యాదవులు మర్వకుండ తగు చర్యలు తీసుకుంటామన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలను ముఖ్యంగా యాదవ ఐక్యతకు చిహ్నంగా నిలిచిన సదర్ ఉత్సవం ప్రతి ఏటా అన్ని మండల మరియు జిల్లాల సెంటర్లో ఉత్సవాలు ఘనంగా జరుపుకునే విధంగా యువతలో చైతన్యం నింపే విధంగా కృషి చూస్తామని తెలిపారు., అలాగే నిరుద్యోగులకు జాబ్ మేళ, స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ తరగతులు జిల్లాల వారీగా నిర్వహించే ప్రయత్నం పెద్దల ఆదేశ సహయ సహకారాలతో నిర్వహిస్తామని యశ్వంత్ యాదవ్ తెలిపారు. అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బద్దుల బాబు రావు యాదవ్ మరియు జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మణ్ యాదవ్ ల ఆశిస్సులతో రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాల అధ్యక్షులు మరియు యాదవ మహాసభ ముఖ్య నాయకులతో కలుపుగోలుగా ఉంటూ, యువ యాదవుల సహకారంతో యాదవుల అభివృద్ధికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. త్వరలో రాష్ట్ర కార్యవర్గం, జిల్లా అధ్యక్షులను మరియు జిల్లా యాదవ మహాసభ నాయకులను సంప్రదించి యూత్ కమిటీలను పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. తనపై నమ్మకంతో తెలంగాణ రాష్ట్ర యువజన అధ్యక్షునిగా నియమించినందుకు జాతీయ అధ్యక్షులు డాక్టర్ శ్వపన్ ఘోష్, జాతీయ కార్యనిర్వహక అధ్యక్షులు డాక్టర్ శ్యామ్ సింగ్ యాదవ్, ఉపాధ్యక్షులు మరియు శతాబ్ది ఉత్సవ సమితి చైర్మన్ సత్య ప్రకాష్ సింగ్ యాదవ్, ఉపాధ్యక్షులు సోం ప్రకాష్ యాదవ్, మా గురుదేవులు జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మణ్ యాదవ్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బద్దుల బాబు రావు యాదవ్, జాతీయ యువజన అధ్యక్షులు ప్రదీప్ బెహరా యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ చింతల రవీందర్ యాదవ్, జాతీయ కార్యదర్శి అయిలబోయిన రమేష్ యాదవ్, రాష్ట్ర కోశాధికారి దారబోయిన శ్రీనివాస్ యాదవ్, కార్యదర్శి మరియు జి ఎచ్ ఎం సి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, దొంతిబోయిన శ్రీనివాస్ యాదవ్ లకి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులకు, ఉపాధ్యక్షులకు, కార్యదర్శులకు మరియు సహకరించిన ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా యశ్వంత్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.




## నాడు నేడు మిత్రులమే!! కష్టనష్టాలు పంచుకునే దోస్తులమే!!

■ ఆపత్కాల వేళ బాల్యమిత్రుల బాధ్యత... సహాయం ■ క్యాన్సర్ పేషెంట్ గుండు కనకయ్యకు ఆర్థిక సహాయం అందించిన దోస్తులు ■ వైద్య సహాయానికి ఒక లక్ష మూడు వేల రూపాయలు జమ చేసిన 86–87 జెడ్పి బ్యాచ్ మేట్స్ ■ అధైర్య పడవద్దు.. తోడుగా నిలుస్తామంటున్న ఫ్రెండ్స్



**పెద్దపల్లి/ రామగుండం: ఆగస్టు 17 (వార్తాప్రభ ప్రతినిధి)** ఆపత్కాల వేళ బాల్యమిత్రుల బాధ్యత... సహాయం చూసి మానవతా హృదయుల హృదయ స్పందనను కలిగించినది. క్యాన్సర్ పేషెంట్ గుండు కనకయ్యకు ఆర్థిక సహాయం అందించినారు దోస్తులు. ఒక రూపాయి రెండు రూపాయలు కాదు ఏకంగా ఒక లక్ష మూడు వేల రూపాయలు. 1986 87 విద్యా సంవత్సరంలో రామగుండంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి విద్యను అభ్యసించిన దోస్తులు నేటి ఆధునిక టెక్నాలజీని వినియోగించుకుంటూ వాట్సప్ వేదికగా బాల్యమిత్రులు అనే గ్రూప్ మెయింటైన్ చేస్తూ అనారోగ్య స్థితిలో ఉన్న తన మిత్రుడు గుండు కనకయ్య పరిస్థితిని చూసి చలించి అందరూ కలిసి లక్షకు పైగా రూపాయలను జమచేసి నేరుగా అతని గృహంలో శనివారం కలిసి ధైర్యాన్ని అందించి ఆ డబ్బులను అందజేశారు. ఈ సందర్భంగా బాల్యమిత్రులు గ్రూప్ అడ్మిన్ అయినటువంటి బిజెపి నాయకులు కందుల సంధ్యారాణి పోశం మాట్లాడుతూ.... మిత్రుడు కనకయ్య పరిస్థితిని చూసి గ్రూపులో పోస్ట్ పెట్టిన తర్వాత మిత్రులందరికీ కూడా స్పందించి తగిన సహాయం చేసి చేదోడు వాదోడుగా నిలుస్తామని ధైర్యాన్ని ఇవ్వడం సంతోషకరమైన విషయమని అన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న మిత్రుడు అధైర్య పడవద్దు అని, నాటి నేటి మిత్రులం అందరం తోడుగా నిలుస్తామని భరోసా ఇవ్వడం బాల్యమిత్రుల బంధాన్ని మరింత దృఢపరుస్తున్నది అని హర్షం వ్యక్తం చేశారు. సమాజంలో బాధ్యతగా వ్యవహరిస్తూ మిత్రులను ఆపద వేళ ఆదుకునే మిత్రులు తోడు ఉండడం ఎంతో గొప్ప వరం అని కొనియాడారు. నాడు నేడు మిత్రులమే.. కష్టనష్టాలు పంచుకునే దోస్తులమే అని భుజం తట్టి చెప్పడం కళ్ళు చెమ్మగిల్లేలా చేశాయని అన్నారు. సేవా కార్యక్రమంలో నాటి బాల్యమిత్రులు భాగ్యనగరం రాజాబాబు, రమేష్, సలీం, శ్రీనివాస్, అబ్దుల్, ఆసీఫ్, నర్సింగరావు, మల్లేష్, భూమేష్, జోసెఫ్, సత్యనారాయణ, గట్టయ్య, శ్రీనివాస్, సారయ్య, మోయినుద్దీన్, ఉప్పుల్, వెంకటేష్, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని కాలనీలలో దశలవారీగా మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తా

■ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



**శేరిలింగంపల్లి,ఆగస్టు 17 (వార్తాప్రభ):** శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లి తండా వాసుల విజ్ఞప్తి మేరకు కాలనీ వాసులు తో కలిసితో పర్యటించి ఎక్కడ ఉన్నా సమస్యలు అడిగి తెలుసుకునీ నెలకొన్న సమస్యలపై సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవటం జరుగుతుందని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా తమ కాలనీలో అసంపూర్తిగా మిగిలిపోయిన యూజీడీ పైప్ లైన్ నిర్మాణము పనులను పూర్తి చేయాలని,మంచి నీటి వసతిని మెరుగుపర్చాలని,పారిశుధ్యం పనులు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ని కోరారు. దీంతో అక్కడే ఉన్న అధికారులకు ఆయా సమస్యల పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలపై అధికారులతో చర్చించారు. అందుకు కావలసిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీ లో అసంపూర్తిగా మిగిలిపోయిన యూజీడీ పైప్ లైన్ పనులను మరియు రోడ్లను త్వరితగతిన పూర్తి చేస్తామని,మంజీర మంచీ నీటి వసతిని మెరుగుపరుస్తామని,దశల వారిగా అన్ని పనులు పూర్తి చేసి గోపనపల్లి తండా లో చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని తెలియచేసారు. పెరుగుతున్న జనాభా దృశ్య భూగర్భ డ్రెయినేజీ పైప్ లైన్ డయా పెంచి లెవల్స్ తో అనుసంధానం చేస్తూ ఒక్క కాలనీ నుండి మరొక కాలనీ కి మధ్యన ఇబ్బందులు తల్లెత్తకుండ పనులు ప్రణాళిక బద్ధంగా అన్ని కాలనీలకు దశలవారీగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ దుర్గాప్రసాద్,డిఈ విసాలాక్షి,ఏఈ రమేష్,వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్,సీనియర్ నాయకులు శేఖర్,మన్నే రమేష్,రాజు,నరసింహ,సురేష్ శంకర్,విష్ణు,కాలనీ వాసులు,స్థానిక నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వార్తా ప్రభ

# హైదరాబాద్

## "వి వాంట్ జస్టిస్ అంటూ హోరెత్తిన వైద్య సిబ్బంది నినాదాలు"




**అడ్డగూడూర్ ఆగష్టు 17 (వార్తాప్రభ)** అడ్డగూడూర మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ మరియు వారి సిబ్బందితో కలిసి ధర్నా నిర్వహించారు. ఇటీవల కలకత్తా ఆర్ జి కే మెడికల్ కాలేజీలో జూనియర్ డాక్టర్ పై జరిగినఅత్యాచారానికి నిరసనగాదేశవ్యాప్తంగానిరసనలుజరుగుతున్న సందర్భంగా హాస్పటల్ సిబ్బంది ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. వీ వాంట్ జస్టిస్ మాకు న్యాయం కావాలి అంటూ నినాదాలతో హోరెత్తుతూ హాస్పిటల్ ఆవరణ లో పెద్ద ఎత్తున నినాదాలతో మార్మోగించారు. మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలంటూ వైద్యం చేసి బ్రతికించే డాక్టర్లకే ఈ విధంగా జరగడంపై మేము తీవ్ర ఆందోళన చెందుతున్నామని వారుతెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన చర్యలు చర్యలు తీసుకొని కఠినమైన శిక్షలు అమలు చేయాలని వారు పేర్కొన్నారు. న్యాయం కావాలంటూ ప్లే కార్డులు పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రమణారెడ్డి, ఫార్మసిస్ట్ పవన్, ఏఎన్ఎంలు సిహెచ్ జ్యోతి వేరీ, జి లలిత కుమారి, ఏ రమ, మరియరాణి,వెంకటరమణ, విజయ , గీత, ఎమ్ఎల్ హెచ్ పి మౌనిక , సైదులు, అశోక్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## సుజాతనగర్ లో గుట్టుగా గుట్కా దందా?

■ రవాణా గుట్టు తెలిసిన గంతలు కట్టుకున్న అధికారులు

■ బానిసలు అవుతున్న యువత,పేద కూలీలు




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సుజాతనగర్, మండలంలో గుట్టుగా గుట్కా దందా కొనసాగుతుందని జోరుగా ప్రచారం మండలంలో 20 పంచాయతీల వరకు విస్తరించిన వ్యాపారం సాగుతుందని నిషేధిత గుట్కా రవాణా విక్రయాలు యతీచ్ఛగా సాగుతున్న గుట్కా వ్యాపారులపై ఉక్కు పాదం మోపాల్సిన అధికారులు తమకేమీ పట్టనట్టు వ్యవహరించటం పట్ల ప్రజల్లో ఆగ్రహం తెప్పిస్తుంది యువత పేద కూలీలు అనేకమంది ప్రాణాల మీదకు తెచ్చుకుంటే గుట్కా రవాణాకు అడ్డుకట్ట వేయాల్సిన అధికారుల్లో ఉలుకు పలుకు లేదు కారణం కొందరు అధికారులకు గుట్కా వ్యాపారాలు ఇచ్చే మామూళ్లకు అలవాటు పడ్డారట ఫలితం గుట్కా గుట్టు తెలిసిన దాడులు చేసేందుకు వెనకాడుతున్నారట ఇకనైనా అధికారులు నిషేధిత గుట్క స్థావరాలపై గుట్కా రవాణాపై ఉక్కు పాదంవాల్సిన అవసరం ఉందని ప్రజలు అంటున్నారు

## వీరస్వామి నగర్ లో ఆర్చ్ (కమాన్) కు శంకుస్థాపన




**కుత్బుల్లాపూర్ ఆగస్టు 17 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని వీరస్వామి నగర్ లో, సంక్షేమ సంఘం వారు నిర్మించబోతున్న ఆర్చ్ ( కమాన్ ) శంకుస్థాపన కార్యక్రమానికి, శనివారం సంక్షేమ సంఘం వారి యొక్క ఆహ్వానం మేరకు, ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కె.యం.ప్రతాప్ విచ్చేసి, ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ, వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా, చక్కటి ఇంజనీరింగ్ ప్లాన్ తో, ఆర్చ్ ను (కమాన్ ) నిర్మింప చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కూన రామ్ చందర్ గౌడ్, రాజ్ కుమార్ గౌడ్, వీరస్వామి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు గార శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఎల్.శ్రీనివాస్, ఉపాధ్యక్షులు అప్పలనాయుడు, సలహాదారులు ఏ. సత్యనారాయణ, కోశాధికారి జి.రామన్న, బస్తీ వాసులు పి.జయమ్మ రెడ్డి,మమ్మద్ ముస్తఫా, ఎస్ఎంటి.సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఎల్ఎం పరీక్ష రాసిన మంత్రి సీతక్క

**హైదరాబాద్ ఆగస్టు 17 (వార్తాప్రభ) :** హైదరాబాద్ లోని ఉస్మానియా యూనివర్సిటీలో శనివారం మంత్రి సీతక్క ఎల్ఎల్ఎం నాలుగవ సెమిస్టర్ లా పరీక్ష రాశారు. పరీక్ష రాయడానికి మంత్రి సీతక్క ఉస్మానియా యూనివర్సిటీకి చేరుకుని పరీక్ష రాసేందుకు వచ్చారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క ఎల్ఎల్ఎం నాలుగవ సెమిస్టర్ కానిస్టిట్యూషన్ పేపరు రాశారు. మంత్రి హోదాలో ఉండి అందరితో పాటు సమానంగా ఒక సాధారణ విద్యార్థినిగా పరీక్షకు హాజరయ్యారు.

# ఎడిటోరియల్

## జగన్ ఆ 'మూడ్' నుంచి బయటకు వస్తేనే!

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర ఓటమి తర్వాత కూడా వైసీపీ అధినేత వైఎస్ జగన్ వ్యవహార శైలిలో ఏమాత్రం మార్పు రాలేదనేది సగటు వైసీపీ కార్యకర్తల అభిప్రాయమని అంటున్నారు. జగన్ చెప్పుకున్నట్టు.. చెప్పుకుంటున్నట్టు దేశంలోనే కనీవినీ ఎరుగని రీతిలో సంక్షేమ పథకాలు అమలు జేసినా ప్రజలు ఈ స్థాయిలో (కేవలం 11 సీట్లకే పతనం) ఎన్నికల్లో చాకిరేవు ఎందుకు పెట్టారో వాస్తవ కారణాలను ఆయన విశ్లేషించుకోలేకపోతున్నారని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు నెలలు కూడా పూర్తి కాలేదు. అప్పుడే ఎన్నికల్లో హామీ ఇచ్చిన అన్ని పథకాలను అమలు చేసేయాలని జగన్ డిమాండ్లు వినిపిస్తుండటంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అదే జగన్ ఉండి ఉంటే ఈపాటికే ఆ పథకం కింద, ఈ పథకం కింద నిధులు జమ అయ్యేవని ఆయన చెప్పుకుంటున్నారు. ప్రతి చోటా ఆయన ఇదేపాట పాడుతున్నారు. హత్యకు గురయిన వైసీపీ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించడానికి వినుకొండకు వెళ్లినప్పుడు కూడా అసలు విషయాన్ని 'జగన్ ఉండి ఉంటే' అంటూ అదే పల్లవిని ఎత్తుకున్నారని గుర్తు చేస్తున్నారు.సహజంగానే జగన్ వ్యాఖ్యలపై కూటమి నేతల నుంచి తీవ్ర స్థాయిలో విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రూ.1000 పింఛన్ పెంచడానికి ఐదేళ్లు తీసుకున్న నువ్వు సంక్షేమం గురించి మాట్లాడమేమిటంటూ జగన్ పై ట్రోల్స్ చేస్తున్నారు. చంద్రబాబు హయాంలో రూ.2000గా ఉన్న పింఛన్ ను జగన్ హయాంలో రూ.3 వేలు చేయడానికి ఐదేళ్లు సమయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఏడాదికి రూ.250 చొప్పున పెంచారు. అదే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ.3000 పింఛన్ ను ఒకేసారి రూ.1000 పెంచి రూ.4 వేలు చేసింది. ఇదే విషయాన్ని కూటమి నేతలు ఎత్తిచూపుతున్నారు.జగన్ వ్యవహారశైలిపై వైసీపీలోనే అంతర్గతంగా తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయని అంటున్నారు. ఎన్నికల్లో ఓడిపోవడానికి అసలు కారణాలు, లోపాలను గుర్తించడం, వాటిని సరిదిద్దుకోవడం వంటివి ఏమీ ఆయనలో కనిపించడం లేదనేది వారి ఆవేదనగా కనిపిస్తోందని చెబుతున్నారు.రాష్ట్రంలో ఓటర్లంతా తనకే ఓట్లు వేశారని.. అయితే ఈవీఎంలతో చంద్రబాబు ముఠా మోసం చేయడం వల్లే తాను ఓడిపోయానని ఇప్పటికీ జగన్ భ్రమల్లోనే జీవిస్తున్నారని అంటున్నారు. కళ్లు మూసుకుంటే ఐదేళ్లూ ఇట్టే గడిచిపోతాయని.. చంద్రబాబు పాపాలు శిశుపాలుడి పాపాల్లా పండుతాయంటూ పదే పదే జగన్ చేస్తున్న వ్యాఖ్యలపైనా ఆ పార్టీ నేతలే పెదవి విరుస్తున్నట్టు తెలుస్తోంది.గత ఐదేళ్లు జగన్ ప్రజలకు దూరమైపోయి.. ప్రజల్లోకి వస్తే పరదాలు కట్టుకుని తిరగడం వల్లే ఓటమి పాలయ్యామని వైసీపీ నేతలు భావిస్తున్నారు. చివరకు పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులను సైతం కలవకుండా ఏదైనా సమస్య ఉంటే రీజినల్ కోఆర్డినేటర్లతో మాట్లాడుకునేట్టు చేశారని వైసీపీ నేతలు గుర్తు చేసుకుంటున్నారు.ఎన్నికల్లో చిత్తుగా ఓడాక కూడా స్వీయ పరిశీలన, స్వీయ విమర్శ చేసుకోకుండా.. వారంలో రెండు మూడు రోజులు బెంగళూరుకు వెళ్లిపోవడం.. వీక్ డేస్ లో రాష్ట్రానికి రావడం, అది కూడా ట్విట్టర్ లో పోస్టులు చేయడం మినహా జగన్ చేస్తున్నదేమీ లేదనేది వైసీపీ నేతల అంతర్గత ఆందోళనగా ఉందని అంటున్నారు.కనీసం ఒక ఆరు నెలలు కొత్త ప్రభుత్వానికి అవకాశమిచ్చి.. వారు హామీల అమలులో విఫలమైతే అప్పుడు ప్రజా పోరాటాలపైన దష్టి పెట్టాలని కోరుతున్నారు. అలా కాకుండా చీకటి తర్వాత వెలుగు వస్తుందని, ఐదేళ్లు ఇట్టే గడిచిపోతాయని, ఈవీఎంలతో మోసం చేశారని.. ఇలా తన తప్పులను, లోపాలను కప్పిపుచ్చుకుని భ్రమల్లో జీవించేయడంపైనే సెటైర్లు పడుతున్నాయి. 2019 ఎన్నికల్లో నాడు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు ఓడిపోతానని అనుకోలేదు. అయితే ఎన్నికల్లో టీడీపీ ఓడిపోయింది. అయితే చంద్రబాబు వెంటనే వాస్తవంలోకి వచ్చారు. మళ్లీ ప్రజలకు దగ్గరవుతామని.. వారి ఆదరణ పొందుతామని.. తిరిగి అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. అంతేతప్ప 'చంద్రబాబు ఉండి ఉంటే'.. అని ఆయన అనలేదు.కానీ జగన్ మాత్రం ప్రజలకు దగ్గరయ్యే పనులు చేయకుండా 'జగన్ ఉండి ఉంటే'.. అంటూ అదే పల్లవి ఎత్తుకోవడంపై విమర్శలు వస్తున్నాయి. ఎంత తొందరగా జగన్ ఈ మూడ్ నుంచి బయటకు వస్తే వైసీపీకి అంత మంచిదని అంటున్నారు.

## కలకత్తా దుర్ఘటన నిరసనగా షేక్ రాజా సాహెబ్ ప్రసూతి వైద్యశాల డాక్టర్ల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శనలు





**విజయవాడ పశ్చిమ ఆగస్టు 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఈ నెల 9 న కోల్కత్తా మెడిసకల్ కాలేజీ, హాస్టల్లో పోస్ట్ గ్రాడ్యుయేట్ ట్రెయినీ డాక్టర్ మౌమిత దేవ్నాథ్ హత్యకు నిరసనగా మన రాష్ట్రంలో 13 వ తేది నుండి నిరవధిక నిరసన కొనసాగిస్తున్న క్రమంలో ఇండియా మెడికల్ అసోసియేషన్ దేశవ్యాప్తంగా ఒక రోజు వైద్య సేవల్ని నిలిపివేయాలని పిలుపునిచ్చినందునఈ మేరకు శనివారం కొత్తపేట లోని షేక్ రాజా సాహెబ్ ప్రసూతి వైద్య శాల డాక్టర్లు,సిబ్బంది నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. విజయవాడ నగరంలో ఏరియా హాస్పిటల్స్, డిస్ట్రిక్ట్ హాస్పిటల్స్ లోనిగవర్నమెంట్ డాక్టర్లు అందరూ కూడా సామూహిక నిరసన జయప్రద చేశారు. నగరంలో జే ఏ సి పిలుపు మేరకుషేక్ రాజా సాహెబ్ ప్రసూతి వైద్య శాల సిబ్బంది ఉదయం9 గంటల నుండి గంటల వరకు కొంత సేపు ఓ పి సేవలు నిలిపేశారు. ఎమర్జెన్సీ సేవలు మాత్రం మానవతా దృక్పథంతోకొనసాగించారు. ఉదయం 10 గంటలకుఈ అత్యంత దారుణమైన సంఘటనను ఖండిస్తూ షేక్ రాజా సాహెబ్ ఆసుపత్రినుండి చిట్టి నగర్ కలరా హాస్పిటల్ మీదుగా మళ్ళీ తిరిగి ఆసుపత్రికి చేరారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శాంతి కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఈ ర్యాలీ లో డాక్టర్లు పి బిందు, సాయిరామ్, గౌస్ బాషా,వీరాంజనేయులు,సతీష్, శ్రీలేఖ,రాగశ్రీ ,అయేషా,స్టాఫ్ నర్సులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతన్నల గోడును పోలీసులకు వివరించిన నేమకల్లు రైతన్నలు

**రాయదుర్గం ఆగస్టు 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**బొమ్మనహాళ్ మండలం నేమకల్లు గ్రామంలో పరిశ్రమల వెదజల్లే కాలుష్యం వల్ల పంటలు తీవ్రంగా నష్టపోతున్నామంటూ రైతన్నలు తమ గోడును శనివారం పొల్యూషన్ అధికారికి వివరించుటకు పెద్దఎత్తున పంట పొలాల వద్దకు రైతన్నలు విచ్చేశారు. అలర్ట్ అయిన పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. రైతన్నల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వచ్చే అధికారికి మీమీ సమస్యలను నిదానంగా వివరించాలన్నారు. రూరల్ సీఐ, హీరేహాల్ ఎస్ఐ, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రంగా పవిత్ర సంగమం ప్రాంతాన్ని తీర్చిదిద్దుతాం

- దసరా ఉత్సవాల నాటికి పవిత్ర సంగమం వద్ద నవ హారతులు సిద్ధం చేస్తున్నాం..
- జిల్లా కలెక్టర్ డా. జి. సృజన



**ఇబ్రహీంపట్నం ఆగస్టు 17(వార్తా ప్రభ ప్రతినిధి ):–** ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రంగా పవిత్ర సంగమం ప్రాంతాన్ని తీర్చిదిద్దుతామని ముందస్తు ప్రణాళికతో అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసి దసరా ఉత్సవాల నాటికి నవ హారతులకు సిద్ధం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ డా. జి. సృజన తెలిపారు. ఇబ్రహీంపట్నం సమీపంలోని పవిత్ర సంగమం వద్ద కృష్ణా, గోదావరిలకు నవ హారతులను ఇచ్చేందుకు చేపట్టాల్సిన ఏర్పాట్లను పరిశీలించేందుకు శనివారం జిల్లా కలెక్టర్ డా. జి. సృజన సంబంధిత శాఖల అధికారులతో కలిసి పవిత్ర సంగమం ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పవిత్ర సంగమం వద్ద నవ హారతుల కార్యక్రమాన్ని పునరుద్దరించాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆలోచన అనుగుణంగా పవిత్ర సంగమం ప్రాంతాన్ని ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. పవిత్ర సంగమం ప్రాంతం అభివృద్ధి చేయడానికి అన్ని శాఖల సహకారం తీసుకుంటున్నామన్నారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వారి దేవస్థానం ఆలయ అధికారులు, ఇరిగేషన్, సీఆర్డీఏ, ఆర్ అండ్ బి, ట్రాన్స్ కో, పోలీస్ తదితర శాఖల అధికారుల సమన్వయంతో అభివృద్ధి పనులను దసరా నాటికి పూర్తి చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఇబ్రహింపట్నం నుండి పవిత్ర సంగమం వరకు సుమారు 1.7 కి.లో మీటర్ల ప్రధాన రహదారిని అభివృద్ధి చేయడంతో భవిష్యత్‌లో రోడ్డు దెబ్బతినకుండా కాలవగట్లను పటిష్ట పరిచేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.నవ హారతుల సమయంలో భక్తుల్లో ఆధ్యాత్మిక భావం పెంపొందేలా వాఖ్యాత, భక్తి గీతాలు ఏర్పాటు చేయడం, విద్యుద్దీపాలంకరణలు చేయడం, పోలీసుల పర్యవేక్షణలో పటిష్ట బందోబస్తు ఉండేలా ముందస్తు ప్రణాళికలతో చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ జి. సృజన తెలిపారు.పవిత్ర సంగమం ప్రాంతాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ వెంట జాయింట్ కలెక్టర్ నిధి మీనా, ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కృష్ణారావు, దేవస్థానం ఎఇ ఎల్. రమ, కొండపల్లి మునిసిపల్ కమీషనర్ బి. రమ్యకీర్తన, సిఆర్‌డిఏ సిఇ శివప్రసాద్‌రాజు, ఏపి టూరిజం జియం పి. నాగేశ్వరరావు, ఇబ్రహీంపట్నం తహశీల్దార్ వై వెంకటేశ్వర్లు, యంపిడివో రామకృష్ణ నాయక్, ఏపిసిపిడిసిఎల్ ఇఇ జి.బి.శ్రీనివాసరావు, ఆర్అండ్‌బి ఎస్ ఇ వి.కె. విజయశ్రీ, మత్స్యశాఖ జిల్లా అధికారి వి. పెద్దిబాబు, మత్స్య శాఖ ఎఫ్‌డిఒరఓ పి. అలేఖ్య, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అనురాగ్ ఆసుపత్రిలో వైద్యుల నిరసన ప్రదర్శన



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కలకత్తా లో అమానుష ఘనటకు నిరసిస్తూ విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని హిందూ హైస్కూలు దగ్గరున్న అనురాగ్ ఆసుపత్రికి చెందిన వైద్యులు మేము సైతం అంటూ నిరసన ప్రదర్శనలు నిర్వహించారు.అత్యంత క్రూరంగా అమానుష పద్ధతిలో కోల్ కత్తా లో జూనియర్ వైద్యురాలు మోమితాపై అత్యాచారం చేసి హత్య చేసినవారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ 53వ డివిజన్ లో డాక్టర్ శ్రీమతి మాజేటి మాధవి ఆధ్వర్యంలోఅనురాగ్ హాస్పిటల్ సిబ్బంది ధర్నా కార్యక్రమము నిర్వహించి,నిరసన తెలియచేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మహాదేవు అప్పాజీరావు కూడా పాల్గొని నిరసన కారులకు తన మద్దతు తెలిపారు.

## సర్వజన ఆసుపత్రిలో నిరసన జ్వాల!!!

### విధులను బహిష్కరించిన డాక్టర్లు వైద్య సిబ్బంది!!!



**మచిలీపట్నం ఆగస్టు 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కలకత్తాలో జూనియర్ మహిళ డాక్టర్ మోమిత ను అతి క్రూరంగా అత్యాచారం చేసి ఆపై హత్య చేసిన ఘటన పై దేశ ప్రజలు మండిపడుతున్నారు. దేశంలోని పలు రాష్ట్రాలలో కలకత్తా వైద్యరాలుపై అత్యాచారం ఆపై హత్య చేయడంను వైద్యులు అందరూ తీవ్రంగా ఖండించారు. వైద్యురాలిని హత్యచారం,హత్య చేయడం పై పలుచోట్ల వైద్యులు, వైద్య సిబ్బంది నిరసన వ్యక్తం చేశారు.. దీనిలో భాగంగా శనివారం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మచిలీపట్నం శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో డాక్టర్లు ,నర్సులు ఇతర వైద్య సిబ్బంది నల్ల రిబ్బన్లతో నిరసన వ్యక్తం చేస్తూ కాసేపు అత్యవసర విభాగంలోను, క్యాజువాలిటీలోనూ వివిధ రకాల విధులను బహిష్కరించారు.వైద్య విద్యార్థులకు రక్షణ కరువైందని దీనికి కలకత్తాలోని వైద్య విద్యార్థిని పై అత్యాచారం ఆపై హత్య ఒక ఉదాహరణగా కనబడుతోందని అన్నారు. ఇలాంటి ఘటనలు సమాజంలో అమానుషంగా ప్రవర్తించిన నిందితులు తీరు సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉందని అన్నారు. ఇటీవల కాలంలో వైద్యులపై వైద్య వృత్తిని అవలంబించే వారిపై దాడులు పెరిగాయని ప్రభుత్వం ,డాక్టర్లకు రక్షణ కల్పించాలని కోరారు. బేటి బచావో బేటి పడావో అని నినాదం అనుసరిస్తున్న తరుణంలో వైద్య విద్యార్థినిపై గ్యాంగ్ రేప్ ఆపై హత్య ఘటనతో మహిళలకు రక్షణ కరువైందని, మహిళలు కాలేజీలలోనూ పాఠశాలలోను పని ప్రదేశాలలోనూ ధైర్యంగా పిల్లలు చదువుకోవడానికి పనిచేసుకోవడానికి స్వేచ్ఛగా తిరగడానికి రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.సర్వజన ఆస్పత్రి ప్రాంగణంలో "వి వాంట్ జస్టిస్" అంటూ డాక్టర్లు, వైద్య సిబ్బంది పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కలకత్తా లోని మహిళా డాక్టర్ ను అత్యాచారం చేసి ఆపై హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని, ఇలాంటి ఘటనలు దేశంలో మళ్ళీ పునరావృతం కాకుండా నిందితులను కఠినంగా శిక్షించాలని, మహిళలపై అఘాయిత్యానికి పాల్పడే వారికి వెన్నులో వణుకు పుట్టే విధంగా శిక్ష ఒక గుణపాఠం కావాలని వైద్యులు, వైద్య సిబ్బంది ప్రభుత్వాన్ని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో మచిలీపట్నం సర్వజన ఆస్పత్రి వైద్యులు, నర్సులు, ఫార్మసిస్టులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రాణం పోసే వైద్యురాలకు రక్షణ లేకపోవడం బాధాకరం

- కోలకత్తా జూనియర్ డాక్టర్ అత్యాచారం నిందితులను కఠినంగా శిక్షించాలి
- ఇబ్రహీంపట్నం లో ప్రభుత్వ మరియు నిమ్రా వైద్య విద్యార్థుల నిరసన ర్యాలీ






**ఇబ్రహీంపట్నం ఆగస్టు 17(వార్తా ప్రభ ప్రతినిధి ):–**కోలకత్తా ఆర్.జి.కర్ మెడికల్ కలేజ్ లో మెడికల్ విద్యార్దిని డాక్టర్ మౌమితదెబ్నాత్ పై జరిగిన అత్యాచార హత్య ఘటనను ఖండిస్తూ ప్రభుత్వ వైద్యులు మరియు నిమ్రా మెడికల్ కళాశాల విద్యార్థులు ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ లో నిరసన ర్యాలీ ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు డాక్టర్ పద్మావతి మరియు డాక్టర్ ఫర్హీన్ పాల్గొన్నారు. వైద్య విద్యార్థులు సంఘటనపై న్యాయం చేయాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలకత్తాలో జూనియర్ డాక్టర్ హత్యాచారం లో నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్వహణలోని ఆర్జీకర్ హాస్పిటల్ లో ఈ సంఘటన జరగడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సంఘటనలో అత్యాచారానికి తెగబడ్డ నిందితులను రక్షించే ప్రయత్నం జరగటం బాధాకరమన్నారు. వైద్యులపై దాడులను, ఇటువంటి దుష్ట సంఘటనలను యావత్తు దేశ ప్రజలు ముక్తకంఠంతో ఖండించాలని కోరారు. వైద్యుల పట్ల ఎవరూ ఎటువంటి దుర్ఘటనలకి పాల్పడకుండా ఉండేలా చట్టంలో కఠినమైన మార్పులు తేవాలని, వైద్య విద్యార్థులకు కూడా రక్ష కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమవటం బాధాకరమన్నారు. రాత్రి సమయాల్లో మహిళలు ప్రాణాలు తెగించి వైద్య వృత్తిని నిర్వహిస్తున్నారని, వారికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య సిబ్బంది,నిమ్రా మెడికల్ కళాశాల, వైద్య కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## కలకత్తాలో జూనియర్ డాక్టర్ హత్యాచారంలో నిందితులను కఠినంగా శిక్షించాలి

- వైసిపి రాష్ట్ర కార్యదర్శి ఆకుల శ్రీనివాస్ కుమార్ డిమాండ్




**విజయవాడ పశ్చిమ ఆగస్టు 17: (వార్తా ప్రభ ప్రతినిధి)** కలకత్తాలోని ప్రభుత్వ వైద్యశాలలో జూనియర్ డాక్టర్ హత్యాచారం సంఘటనలో సామూహిక అత్యాచారానికి తెగబడిన దోషులను కఠినంగా శిక్షించాలని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి ఆకుల శ్రీనివాస్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. ప్రభుత్వ నిర్వహణలోని ఆర్జీకర్ హాస్పిటల్ లో ఈ సంఘటన జరగడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటనలో అత్యాచారానికి తెగబడ్డ నిందితులను వెంటనే అరెస్టు చేసి ఉరితీయాలని డిమాండ్ చేశారు. వైద్యులపై దాడులను, ఇటువంటి దుష్ట సంఘటనలను యావత్తు దేశ ప్రజలు ముక్తకంఠంతో ఖండించాలని ఆకుల శ్రీనివాస్ కోరారు. వైద్యుల పట్ల ఎవరూ ఎటువంటి దుర్ఘటనలకి పాల్పడకుండా ఉండేలా చట్టంలో కఠినమైన మార్పులు తేవాలని ఆకుల శ్రీనివాస్ కోరారు. ఈ కేసును త్వరితగతిన విచారించి నిందితులకు ఉరిశిక్ష వేసేలా చూడాలని సిబిఐ యంత్రాంగానికి ఆకుల శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

## కాన్వెంట్ కి వాటర్ బాటిల్స్ తేవద్దు

### చిన్నారుల తల్లిదండ్రులకు ఓ కాన్వెంట్ అధినేత అదేశాలు

**విజయవాడ పశ్చిమ ఆగస్టు 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నీళ్లు ఎక్కువగా తాగడం వల్ల కాన్వెంట్ చిన్నారులతో ఇబ్బందులు ఎదురవ్వడం మాములే ఎందుకంటే వారు మాట మాటకీ మూత్ర విసర్జనకు వెళుతుంటారు.వారికి చాకిరీ చేయడానికి కాన్వెంట్ లో ఆయాలను నియమించడం జరుగుతోంది. కానీ పాతబస్తీలో 47 వ ,డివిజనులో ఓ కాన్వెంట్ అధినేతకు కొత్త ఐడియా వచ్చింది. అస్సలు వాటర్ బాటిల్స్ నిషేధిస్తే పిల్లల మూత్ర విసర్జన నియంత్రణ చర్యలు చేపట్టినట్లు అవుతుందని భావించిన ఆయన ఐడియా వచ్చిందే తడవుగా ఆదేశించారు. మీ పిల్లల భవిష్యత్ "అరుణ" కిరణాలు మించేలా చేస్తామని భరోసా ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి చిన్నారుల తాగునీరు విషయంలో కఠినంగా వ్యవహరించడాన్ని తల్లిదండ్రులు విస్మయానికి గురౌతున్నారు. మూత్ర పిండాలు ఆరోగ్యంగా ఉండాలంటే నీరు అధికంగా తాగాలని మూత్రపిండాలు వైద్యులు పదే పదే చెబుతున్నారు. ఈ విషయం నేడు యూ ట్యూబ్, షోషల్ మీడియాల్లో సైతం నిత్యం హోరెత్తిస్తున్న విషయం తెల్సిందే. ఇలాంటి పరిస్థితుల్లో ఏకంగా ఓ కాన్వెంట్ అధినేతే ఇలా ప్రవర్తించడం సరైనది కాదని తల్లిదండ్రులు వాపోతున్నారు.

## వి వాంట్ జస్టిస్ అంటూ హోరెత్తిన వైద్యుల నినాదాలు






**చేజర్ల ఆగష్టు 17 (వార్తాప్రభ)** మండల కేంద్రమైన చేజర్ల బస్టాండ్ ఆవరణలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మెహతాబ్ మరియు వారి సిబ్బందితో కలిసి ధర్నా నిర్వహించారు. ఇటీవల కోల్కత్తా ఆర్ జి కే మెడికల్ కాలేజీలో జూనియర్ డాక్టర్ పై జరిగిన అత్యాచారానికి నిరసనగా దేశవ్యాప్తంగా నిరసనలు జరుగుతున్న సందర్భంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ముందుగా వారు ర్యాలీగా బయలుదేరి వీ వాంట్ జస్టిస్ మాకు న్యాయం కావాలి అంటూ నినాదాలతో హోరెత్తుతూ బస్టాండ్ ఆవరణ మొత్తం పెద్ద ఎత్తున నినాదాలతో మార్మోగించారు. మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలంటూ వైద్యం చేసి బ్రతికించే డాక్టర్లకే ఈ విధంగా జరగడంపై మేము తీవ్ర ఆందోళన చెందుతున్నామని వారు తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన శిక్షలు అమలు చేయాలని వారు పేర్కొన్నారు.న్యాయం కావాలంటూ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## సోషల్ మీడియా ను హెచ్చరించిన ఎస్పీ గంగాధర్ రావు!!!

**ఆగస్టు 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కులాలను,మతాలను రెచ్చగొట్టే పోస్ట్ లు చేసిన వారి పై కట్టిన చర్యలు తీసుకుంటాం మచిలీపట్నం శనివారం కృష్ణాజిల్లా



ఎస్పీ ఆర్ గంగాధర్ రావు నిర్వహించిన విలేకరుల సమావేశంలో కులాలను, మతాలను రెచ్చగొట్టే విధంగా ఫేక్ పోస్టులు సోషల్ మీడియా లో పోస్ట్ చేసిన లేదా షేర్ చేసిన వ్యక్తులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని కృష్ణ జిల్లా ఎస్పీ సోషల్ మీడియా వినియోగదారులను హెచ్చరించారు. భారత రాజ్యాంగం భావవ్యక్తీకరణ స్వేచ్ఛ కు అందరూ సమానమేనని కానీ రాజ్యాంగంలో ఉన్న పరిమితులకు లోబడి వాటిని వినియోగించుకోవాలని లేనియెడల చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు అదేవిధంగా సోషల్ మీడియా గ్రూప్ అడ్మిన్లకు కొన్ని జాగ్రత్తలు సూచించారు. గ్రూప్ అడ్మిన్లు సోషల్ మీడియాలో వచ్చే ఫేక్ పోస్ట్ లను పరిశీలించాలని కులాలను, మతాలను, రాజకీయ నాయకుల పై వైశ్యామ్యాలు రెచ్చగొట్టే విధంగా పోస్టులు చేసిన, షేర్ చేసిన ఎడల వాటిని నిర్దాక్షిణంగా డిలీట్ చేయాలనీ లేకపోతే గ్రూప్ అడ్మిన్ లు దీనికి బాధ్యత వహించాలని ఎస్పి అన్నారు

# హసనాపురంలో వైభవంగా వరలక్ష్మీ వ్రతం



**అనుమసముద్రంపేట ఆగస్టు 17 (వార్తాప్రభ)** మండలంలోని హసనాపురం గ్రామంలో వైభవంగా వరలక్ష్మీ వ్రతాన్ని శనివారం నిర్వహించారు. గ్రామంలోని శ్రీ బాల చౌడేశ్వరి దేవి ఆలయంలో అమ్మవారికి వరలక్ష్మీ వ్రతం ప్రత్యేక పూజా కార్యక్రమాలను పూజారి విజయ్ కుమార్ నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేకంగా గాజులతో అలంకరించారు. మహిళలు సామూహికంగా వరలక్ష్మీ వ్రతంలో పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం ప్రసాదాలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పశ్చిమ బెంగాల్లో డాక్టర్ పై జరిగిన అమానుష సంఘటనపై నిరసన తెలియజేసిన గ్రామీణ వైద్యులు




**సంగం, అగస్టు 17 (వార్తప్రభ):** శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా సంగం మండల కేంద్రంలో పశ్చిమ బెంగాల్లో డాక్టర్ పై జరిగినటువంటి అమానుష సంఘటనను నిరసిస్తూ ఆర్.ఎం.పి, పి.ఎం.పి వైద్యులు, మెడికల్ షాప్ నిర్వాహకులు నిరసన చేపట్టారు. బస్ స్టాండ్ సెంటర్ నుండి పలు ప్రాంతాల లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పై జరిగిన హత్యాచార సంఘటనను వారు తీవ్రంగా ఖండించారు. డాక్టర్ పై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇటువంటివి పునరావృత్తం కాకుండా ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి.ఎం.పి ఆత్మకూరు డివిజన్ ప్రధాన కార్యదర్శి జగన్మోహన్రావు, డాక్టర్ వెంకట రమణయ్య, ఫిజియోథెరపిస్ట్ రెహమాన్, మెడికల్ షాప్స్ యాజమాన్యం వడ్డీ రాము, సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి రూ.5లక్షల ఎక్స్ గ్రేషియో మంజూరు

- చెక్కు అందజేసిన ఎమ్మెల్యే కృష్ణప్రసాద్



**ఇబ్రహీంపట్నం ఆగస్టు 17(వార్తా ప్రభ ప్రతినిధి):**–బాధిత కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంజూరైన ఆర్థిక సాయాన్ని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ శనివారం అందజేశారు. ఇబ్రహీంపట్నం మండలం తుమ్మలపాలెం గ్రామానికి చెందిన లంకె అన్నవరం ఇటీవల కృష్ణానదిలో జరిగిన పడవ ప్రమాదంలో మృతి చెందారు. రాష్ట్రప్రభుత్వం నుంచి రూ.5లక్షల ఎక్స్ గ్రేషియో మంజూరైంది చెక్కును మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని శాసనసభ్యుని కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియచేశారు. స్థానిక ఎన్డీఏ మహాకూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన



**జగ్గయ్యపేట ఆగస్టు 17 (వార్తప్రభ)**పట్టణం లోని 31 వ వార్డు శాంతినగర్ లో 10 లక్షల రూపాయల వ్యయం తో నిర్మిస్తున్న డ్రైనేజీ నిర్మాణ పనులకు వార్డు కౌన్సిలర్స్ మరియు స్థానిక నాయకులతో కలిసి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసిన శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వార్డు కౌన్సిలర్స్,నాయకులు మరియు అధికారులు పాల్గొన్నారు.

## వత్సవాయి ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన పిక్కి ఉమా మహేశ్వరరావు



**వత్సవాయి ఆగస్టు17 (వార్తప్రభ)**ఎన్టీఆర్ జిల్లా సాధారణ బదిలీల్లో భాగంగా వత్సవాయి పోలీస్ స్టేషన్ నూతన ఎస్సై గా పిక్కి ఉమామహేశ్వరరావు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ లా అండ్ ఆర్డర్ కాపాడేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. మహిళా సమస్యలు పై ప్రత్యేక దృష్టి సారిస్తాం అని తెలిపారు. అంతే కాకుండా మండలంలో ప్రజలకు అందుబాటులో ఉంటానని, ప్రజలకు ఏ సమస్య వచ్చినా నేరుగా తమను కలవచ్చునని ఆయన తెలిపారు ఎటువంటి అసాంఘిక సంఘటనలు, కార్యకలాపాలు జరిగిన, వాటిని ప్రోత్సహించినవారు ఎవరైనా ఉపేక్షించేది లేదని అన్నారు. అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ప్రశాంతమైన జీవితం సాగించాలని ఘర్షణలకు, దొంగతనాలకు, తదితర చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని కోరారు.

# వికసిత్ ఆంధ్ర ప్రదేశ్ భవిష్య ప్రణాళికకు ఆదేశం- జిల్లా కలెక్టర్!!!



**మచిలీపట్నం ఆగస్టు 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కృష్ణాజిల్లాకు సంబంధించి "2047 నాటికి వికసిత్ ఆంధ్ర ప్రదేశ్" భవిష్య ప్రణాళిక (విజన్ డాక్యుమెంట్) సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ జిల్లా అధికారులను ఆదేశించారు. 2047 నాటికి వికసిత్ ఆంధ్ర ప్రదేశ్" భవిష్య ప్రణాళిక సిద్ధం చేయడానికి శనివారం కలెక్టరేట్ మీకోసం సమావేశ మందిరంలో వివిధ శాఖల జిల్లా అధికారులకు కార్యశాల నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కార్యశాలలో పాల్గొని మాట్లాడుతూ వికసిత్ భారత్ భారత్ఏ2047కి అనుగుణంగా "2047 నాటికి వికసిత్ ఆంధ్రప్రదేశ్" కింద రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రోడ్ మ్యాప్ను సిద్ధం చేస్తోందన్నారు. ఈ దిశగా ఆంధ్రప్రదేశ్ ఏటా 15% వృద్ధిని సాధించే లక్ష్యంతో రాష్ట్రానికి సంబంధించిన ముసాయిదా విజన్ డాక్యుమెంట్ ఖరారు దశలో ఉందన్నారు. 2024 అక్టోబరు 2న భారత ప్రధానమంత్రి ఈ పత్రాన్ని విడుదల చేస్తారని కలెక్టర్ తెలిపారు. వృద్ధి రేటు లక్ష్యాలు సాధించడానికి జిల్లా/మండల స్థాయిలో ఆర్థిక మరియు సామాజిక ప్రణాళికలు అవసరమన్నారు. దీని కోసం రాబోయే 5 సంవత్సరాలకు (2024–29) బలాలు, సంభావ్య ప్రాంతాలు, వృద్ధి ఇంజిన్లు మరియు అభివృద్ధి చెందుతున్న రంగాలను స్పష్టంగా గుర్తిస్తూ ఒక దృక్కోణ జిల్లాప్రణాళికను కలిగి ఉండాలన్నారు. 2024–29 నాటికి ఏటా 15% వృద్ధిరేటు జి ఆర్ సాధించాలనే ప్రాథమిక లక్ష్యంతో ప్రతి జిల్లా ఇలాంటి విజన్ ప్లాన్లను సిద్ధం చేయాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రణాళికా విభాగం నీతి ఆయోగ్ మద్దతుతో ఈ పత్రాన్ని సిద్ధం చేస్తోందన్నారు. ఇదే తరహాలో జిల్లా స్థాయిలో జిల్లా విజన్ డాక్యుమెంట్ తయారు చేయాలన్నారు. ఇప్పటికే గుజరాత్ రాష్ట్రం ఈ డాక్యుమెంట్ రూపొందించిందని, దీనిని నమూనాగా పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. ఉదాహరణకు మనకు కాలువలు డ్రైన్లలో రైతులకు ఇబ్బంది కరంగా మారిన గుర్రపు డెక్క ను వినియోగించి క్లాత్ తయారు చేసే వీలుందని తెలిసిందని, తద్వారా ఇరిగేషన్ శాఖకు ఆదాయం లభించే అవకాశం ఉందన్నారు. పర్యాటక, పారిశ్రామిక రంగాలను మరింత అభివృద్ధి చేయడం ద్వారా ఉపాధి అవకాశాలు మెండుగా లభించి ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయని, ఈ విధంగా పరిశోధనాత్మక ఆలోచనలతో వివిధ శాఖలలో అందుబాటులో ఉన్న వనరులతో వృద్ధి సాధించేందుకు ఈ డాక్యుమెంట్ రూపొందించాలని కలెక్టర్ జిల్లా అధికారులకు సూచించారు. ఈ కార్యశాలలో వివరించే విషయాలు సరిగ్గా అర్థం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. నియోజకవర్గ/ మండల స్థాయిల్లో కూడా కార్యశాలలు నిర్వహించుటకు షెడ్యూలు రూపొందించినట్లు, నియోజకవర్గ స్థాయి కార్యాశాలల్లో తప్పకుండా పాల్గొంటానని తెలిపారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈవో ఆనంద్ కుమార్, డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ జి గీతాబాయి, డీఎస్ఓ వి పార్వతి, మున్సిపల్ కమిషనర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు

# అన్న క్యాంటీన్లను నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండండి

- విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలు



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అన్న క్యాంటీన్లను నిరంతరం పర్యవేక్షిస్తుండాలని, ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చూసుకోవాలని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర శనివారం అధికారులను ఆదేశించారు. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర శనివారం సిబ్బందితో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలో ఉన్న 11 అన్న క్యాంటీన్లను నిరంతరం పర్యవేక్షించేందుకు ఏర్పాటుచేసిన 11 నోడల్ ఆఫీసర్లను, 11 పరిశీలన ఆఫీసుర్లు నిరంతరం పర్యవేక్షిస్తుండాలని, అన్న క్యాంటీన్లో వసతులు కానీ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు కానీ ఎటువంటి సమస్యనా వెంటనే సంబంధిత శాఖలకు తెలియపరచాలని, సమస్యను తెలిపిన వెంటనే ఆ సమస్యను సంబంధిత శాఖధిపతులు 15 నిమిషాలలో పరిష్కరించాలని కమిషనర్ ఆదేశాలు ఇచ్చారు. ప్రతిరోజు ఉదయం పరిశీలన అధికారులు ఆహారం లో నాణ్యత, ఇస్తున్న టోకెన్లు, క్యాంటీన్లో ప్రజలకు కల్పించిన సదుపాయాలలో సమస్యలు ఏవైనా గమనించినచో వెంటనే తెలియపరచాలని అన్నారు. హెచ్బి కాలనీ అన్న క్యాంటీన్,ఆర్టీసీ వర్క్ షాప్ రోడ్ అన్న క్యాంటీన్ కు నోడల్ ఆఫీసర్ గా సతీష్ కుమార్ డి. ఈ.ఈ , పరిశీలన అధికారులు వెల్ఫేర్ సెక్రెటరీలు రమ్యకృష్ణ, సురేష్, గాంధీజీ మహిళా కళాశాల అన్న క్యాంటీన్ కు నోడల్ ఆఫీసర్గా జి.ప్రసాద్ టిపిఎస్, పరిశీలన అధికారిగా అశోక రాణి వెల్ఫేర్ సెక్రెటరీ, ధర్నా చౌక్ అన్న క్యాంటీన్కు నోడల్ ఆఫీసర్గా డాక్టర్ రామకోటేశ్వరరావు అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్, పరిశీలన అధికారిగా వెల్ఫేర్ సెక్రెటరీ, రామకృష్ణ పతంగి, బావజీపేట అన్న క్యాంటీన్ నోడల్ ఆఫీసర్ గా వి. శ్రీనివాస్ ఈ ఈ –2, కాసింబి షేక్ – వెల్ఫేర్ సెక్రెటరీ, అయోధ్య నగర్ అన్న క్యాంటీన్ కు ఎం జగదీష్ ఏ.సి. పి 2–నోడల్ ఆఫీసర్ గా,పరిశీలన అధికారిగా వెల్ఫేర్ సెక్రెటరీ రాంబాబు, సింగ్ నగర్ అన్న క్యాంటీన్ కు నోడల్ ఆఫీసర్గా సానిటరీ సూపర్వైజర్ రమేష్ బాబు, పరిశీలన అధికారిగా వెల్ఫేర్ సెక్రెటరీ బాబు ప్రభాకర్ రావు, ఏపీఎస్ఆర్ఎంసి హై స్కూల్ అన్న క్యాంటీన్ నోడల్ఆఫీసర్గా ఉమామహేశ్వరి, పరిశీలన అధికారిగా వెల్ఫేర్ సెక్రెటరీ వెంకటేశ్వర్లు, రాణి గారి తోట అన్న క్యాంటీన్ కు నోడల్ ఆఫీసర్గా డిప్యూటీ సిటీ ప్లానర్ జుబిన్, పరిశీలన అధికారిగా వెల్ఫేర్ సెక్రెటరీ పద్మాను, సాయిబాబా టెంపుల్, నేతాజీ బ్రిడ్జి వద్ద గల అన్న క్యాంటీన్ కు నోడల్ ఆఫీసర్గా ప్రవీణ్ చంద్ర డి.ఈ.ఈ, పరిశీలనాధికారిగా వెల్ఫేర్ సెక్రెటరీ జస్వంత్ ను, పటమట హై స్కూల్ వద్దగల అన్న క్యాంటీన్ కు నోడల్ ఆఫీసర్గా సానిటరీ సూపర్వైజర్ సలీం అహ్మద్, పరిశీలన అధికారిగా వెల్ఫేర్ సెక్రెటరీ రాగిణి ...నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రతి అన్న క్యాంటీన్ నివేదికను ప్రతిపూట ఎనీ టోకెన్ లు ఇచ్చారు, ఆహారం ఎన్నింటికి క్యాంటీన్ వద్దకు వచ్చింది ఏ సమయం నుండి ప్రజలకు టోకెన్ల ద్వారా ఇస్తున్నారు, త్రాగునీరు, మరుగుదొడ్ల నిర్వహణ, హ్యాండ్ వాష్, సదుపాయాలు ఎలా ఉన్నాయి అని నిరంతరం పర్యవేక్షిస్తూ నివేదికను సమర్పిస్తూ ఉండాలని కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలిచ్చారు.

## ప్రాణాలలో చెలగాటం మాడుతున్న జీనియస్ గ్లోబల్ స్కూల్ ను సీజ్ చేయాలి- విద్యార్థి సంఘాలు




**గోనెగండ్ల. ఆగస్టు 17. (వార్తాప్రభ ప్రతినిధి)** :గోనెగండ్లలో జీనియస్ గ్లోబల్ స్కూల్ , ప్రభుత్వం నిబంధనలను పాటించకుండా, ప్రాణాలతో చెలగాడమ్మాడుతుందని, వెంటనే విద్యాశాఖ అధికారులు, రక్షణ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు కర్నూల్ ప్రధాన రహదారిలో ధర్నా నిర్వహించడం జరిగింది. సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ జీనియస్ గ్లోబల్ స్కూల్ బస్సులు సరైన ఫిట్నెస్ లేవని, టాటా సుమో టాటా ఏసీలో అధిక మొత్తంలో విద్యార్థులను తరలిస్తూ ప్రాణాలతో చెలగాటం మాడుతున్నారని తెలిపారు. ఈరోజు ఉదయం గంజిహళ్లి కు విద్యార్థుల కోసం వెళ్తున్న స్కూల్ బస్సు ఒక యువకుడిని తలిగి చనిపోవడం జరిగిందని, ఆ కుటుంబానికి 25 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. పాఠశాలకు సరైన వసతులు క్రీడాస్థలం సరైనటువంటి ఉపాధ్యాయులు కూడా లేరని విద్యాశాఖ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని తెలిపారు. అనంతరం సీఐ గంగాధర్ కు పలు అంశాలపై వినతి పత్రం సమర్పించారు. కేవలం విద్యార్థుల నుంచి ఫీజులు మాత్రమే దండుకుంటున్నారని, స్కూల్ పక్కలో పెట్రోల్ బంక్, మరియు మెయిన్ రహదారి ఉన్నాయని ఇది విద్యార్థులకు చాలా ఇబ్బందిగా ఉందని తెలిపారు. ఈ పాఠశాలపై దశలవారీగా ఉద్యమాలు చేస్తామని డిఈఓ కలెక్టర్ గారిని కలిసి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. విద్యార్థి నాయకులు . కేవలం ఆ విద్యా సంస్థల్ని వ్యాపార రంగగా మార్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మునిస్వామి,బీసీ,ఎస్సీ,ఎస్టీ విద్యార్థి సంఘం మద్దిలేటి, శేఖర్,ఎన్ఎస్యుఐ వీరేష్ యాదవ్, నరసన్న, పిడిఎస్యు మహేంద్ర బాబు, రాజేష్,యుఎస్ఎఫ్ఐ ఉదయ్,ఏపీఎస్ఎఫ్ ఉసేన్,డిఎస్వైఎఫ్ వెంకటేష్,వైయస్సార్ ఎస్యు సోమశేఖర్ ,షరీఫ్, నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

## ట్రైనీ డాక్టర్ అత్యాచారానికి నిరసనగా నర్సింగ్ స్టూడెంట్లు- ప్రభుత్వ వైద్యులు ప్రదర్శన




**జగ్గయ్యపేట ఆగస్టు 17 (వార్త ప్రభ)**స్వాతంత్ర దినోత్సవం ఆగస్టు 15వ తేదీన కలకత్తా లో ఒక హాస్పిటల్లో ట్రైనీ డాక్టర్ మౌమిత దెబ్నత్ ని అత్యాచారం చేసి హత్య చేసిన సంఘటనకు నిరసనగా, న్యాయం జరగా లని కోరుతూ వాగ్దేవి కాలేజ్ ఆఫ్ నర్సింగ్ జగ్గయ్యపేట ఆధ్వర్యంలో పట్టణ ప్రధాన మార్గాలలో నిరసన కార్యక్రమం నిర్వహించటం జరిగింది . ఈ కార్యక్రమంలో నర్సింగ్ విద్యార్థినిలు ,ట్యూటర్స్ ప్రభుత్వ డాక్టర్ అనిల్ కుమార్ నర్సింగ్ సిబ్బంది వాగ్దేవి నర్సింగ్ కళాశాల డైరెక్టర్ బుస్సా సురేష్, ఫ్యాకల్టీ ఈశ్వరి బీఎస్సీ నర్సింగ్ విద్యార్థినిలు, ఎం. పి. హెచ్. డబ్ల్యు విద్యార్థులు పాల్గొని ట్రైనింగ్ డాక్టర్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, దోషులను కఠినంగా శిక్షించాలని నిరసన కారులు డిమాండ్ చేశారు. మౌనంగా ఉండకుండా అందరూ మాట్లాడండి, న్యాయం జరిగే వరకూ పోరాడండి అని వక్తలు పిలుపునిచ్చారు.

# వర్గీకరణకు వ్యతిరేకంగా విజయవాడలో రేపు సదస్సు



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 17 (వార్తా ప్రభ ప్రతినిధి):**– ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పునః సమీక్షించి వర్గీకరణను రద్దు చేయాలని మాలల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు పంతగాని రమేష్ డిమాండ్ చేశారు. ఉద్యమ కార్యాచరణ పై ముఖ్య నాయకులతో చర్చించేందుకు శనివారం ఇబ్రహీంపట్నంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ సవరణ చేయకుండా ఎస్సీ వర్గీకరణపై తీర్పు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఎస్సీ వర్గీకరణపై రాష్ట్రంలోని మాల ఎమ్మెల్యేలు, ఎంపీలు స్పందించాలని కోరారు. జాతిలో పుట్టటం వల్ల పదవులు పొందామన్న విషయాన్ని గుర్తు చేసుకుని జాతికి జరుగుతున్న అన్యాయంపై జరిగే పోరాటంలో కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఈనెల 19న విజయవాడ స్టెల్లా కళాశాల ఆడిటోరియంలో జరిగే సదస్సుకు వివిధ పార్టీల మాల ప్రజాప్రతినిధులు, నాయకులు, ఉద్యోగ, విద్యార్థి, ఉద్యమ సంఘాల నాయకులు, మేధావులు హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రాజకీయంగా, విద్య, ఉద్యోగ పరంగా మాలలకు జరిగే నష్టం పై చేస్తున్న పోరాటానికి మద్దతుగా నిలవాలని కోరారు. ఈ సమావేశంలో పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ కు ముగ్గురు ఎస్సైల నియామకం

**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 17 (వార్తా ప్రభ ప్రతినిధి):**– ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ కు ముగ్గురు నూతన ఎస్సైలను నియమిస్తూ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. పోలీస్ స్టేషన్ లో రెండు ఎస్సై పోస్టులు, ఒక క్రైం ఎస్సై పోస్టు ఖాళీగా ఉన్నాయి. వీఆర్ లో ఉన్న ఫణీంద్ర, రంగనాథ్, జాషువాలకు కమిషనర్ పోస్టింగ్ ఇచ్చారు. వీరు రెండు రోజుల్లో బాధ్యతలు చేపట్టే అవకాశం ఉంది.

## మురడి అంజన్నకు ప్రత్యేక పూజలు

**రాయదుర్గం, ఆగస్టు 17 (వార్తా ప్రభ ప్రతినిధి):**డి హీరేహాల్ మండలం మురిడి గ్రామంలో వెలిసిన ప్రసిద్ధ ఆంజనేయుడికి శ్రావణమాసం మొదటి శనివారం సందర్భంగా పురోహితులు ప్రత్యేక పూజలు చేపట్టారు. స్వామివారికి పంచామృత, కుంకుమ అర్చనలు చేపట్టి స్వామివారిని విశేషంగా అలంకరించి మంగళ నైవేద్యాలు అందించారు. శ్రావణమాసం మురిడి అంజన్నను దర్శించుకుంటే కోరిన కోర్కెలు నెరవేరుస్తాడని ప్రజలు ప్రగాఢ విశ్వాసంగా నమ్ముతారు. ఇతర రాష్ట్రాల నుండి సైతం భక్తులు దర్శించుకున్నారు.

## ఇబ్రహీంపట్నం సీఐ మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన నాయకులు

**ఇబ్రహీంపట్నం ఆగస్టు 17(వార్తా ప్రభ ప్రతినిధి):**– ఇబ్రహీంపట్నం నూతన



సీఐ చంద్రశేఖర్ మర్యాదపూర్వకంగా కలిశారు జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కమిటీ సభ్యులు యర్రంశెట్టి నాని. ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలపై దృష్టి సారించాలని , మాదకద్రవ్యాల విషయంలో ఉక్కుపాదం మోపాలని , శాంతి భద్రతలు కాపాడే విషయంలో స్థానిక ప్రజలుగా మా సహకారం ఎపుడు ఉంటుంది అని తెలియజేయడం జరిగింది. సీఐ గని కలిసిన వారిలో యర్రంశెట్టి సాయి, ఆనం మహేష్, హేమంత్, ఖాజాబాబు,బొల్లిశెట్టి రాము,రత్నాకర్ తదితరులు ఉన్నారు.

## మాస్టారు హితవు




చింత ఎంతో భారము
తరిమికొట్టు దూరము
లేకుంటే మాత్రము
మనశ్శాంతి మాయము
సుగుణాలే అందము
చేసుకొనుము సొంతము
దుర్గుణాలు వికారము
పోగొట్టును గౌరవము
బహు గొప్పవి బంధాలు
చూడ పూల గంధాలు
వాటితో ముడిబడినవి
మానవ జీవితాలు
దాచుకున్న తప్పులు
తగలబెట్టు నిప్పులు
దిద్దుబాటు ముఖ్యము
గుర్తించుము! సత్యము

**-గద్వాల సోమన్న**
9966414580

# ప్రాణం పోసే వైద్యురాలి ప్రాణం తీయడం దుర్మార్గం-కోయ సుధ



**మైలవరం ఆగస్టు 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రాణం పోసే వైద్యురాలి ప్రాణం తీయడం అంతకంటే దుర్మార్గం మరొకటి లేదని మదర్ థెరీసా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు కోయ సుధ అన్నారు. ఏపివివిపి, మైలవరం ప్రభుత్వ హాస్పిటల్, మదర్ థెరీసా చారిటబుల్ ట్రస్ట్ ,ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మైలవరం బ్రాంచ్, హ్యూమన్ రైట్స్ సంయుక్తాధ్వర్యంలో కలకత్తా ఆర్.జి.కర్ మెడికల్ కలేజ్ లో మెడికల్ విద్యార్థిని డాక్టర్ మౌమితదెబ్నాబ్ పై జరిగిన హత్యను తీవ్రంగా ఖండిస్తూ ప్రభుత్వ హాస్పిటల్ నుంచి భారీ ఎత్తున ర్యాలీ చేపట్టి మైలవరం పట్టణం ప్రధాన కూడలిలో మానవహారం నిర్వహించారు. మైలవరం సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డాక్టర్ జయప్రకాష్, మదర్ థెరీసా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షు రాలు కోయ సుధ ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగ ర్యాలీలో మైలవరం బ్రాంచ్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారు,ప్రైవేట్ డాక్టర్లు, వివిధ స్వచ్ఛంద సంస్థలు, హ్యూమన్ రైట్స్,వి వి ఆర్ గవర్నమెంటు కళాశాల విద్యార్థులు,ఆశావర్కర్లు,సి ఐ టి యు నాయకులు పాల్గొని తమ సంఘీభావా న్ని తెలియజేశారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ జయప్రకాశ్ మట్లాడుతూ వైద్య వృత్తిలో ఉన్న ప్రతి ఒక్కరికీ సరైన భద్రత కల్పించాలన్నారు రాత్రి డ్యూటీలో ఉన్న మహిళా వైద్యుల పరస్థితి ఇబ్బందికరంగా ఉందని,డాక్టర్ మౌమితాకి వెంటనే న్యాయం జరగాల న్నారు. కోయ సుధ మాట్లాడుతూ ప్రతి ఇంట్లో తల్లిదండ్రులు ఆడపిల్లలకు మంచిచెడ్డలు నేర్పినట్లే చిన్న వయస్సు నుంచే మగపిల్లలు కూడా సమజంలో ఆడపిల్లల పట్ల ఎలా ప్రవర్తించాలో నేర్పాల్సిన అవసరం ఉందన్నారు. డ్రగ్స్ అండ్ సెక్స్ రాకెట్ రహితసమాజంలో మార్పురావాలన్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు డాక్టర్ హరిప్రసాద్ మాట్లాడుతూ పాస్ట్ కోర్టులు ద్వారా వెంటనే న్యాయం జరిగేలా చట్టాలు తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. అనంతరం స్థానిక తహశీల్దార్ కి వినతి పత్రాన్ని అందజేశా రు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వహాస్పిటల్ మహిళా వైద్యులు డాక్టర్ నిహిత, డా.అమర్,డాక్టర్ సూర్య,ఆసుపత్రి సిబ్బంది, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్. నిమ్మగడ్డ పూర్ణచంద్రరావు,కార్యదర్శి డా.శాగం దినేష్ రెడ్డి,డా.బి శిరీష, డా. ఇందిరా సతీష్ బాబు,డాక్టర్.ఇందిరా ప్రియదర్శిని, వైద్యులు,సి ఐ టి యు మండల కార్యదర్శి చాట్ల సుధాకర్, బొడ్డపాటి దాసు,జూనియర్ కళాశాల అధ్యాపకులు రాధాకృష్ణ, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# స్కూల్ మేనేజ్మెంట్ చైర్మన్ గా మాదల రామకృష్ణ

**వీరుల పాడు, ఆగస్టు 17: (వార్తా ప్రభ ప్రతినిధి)** జిల్లా పరిషత్ హైస్కూల్ చైర్మన్ గా మాదాల రామకృష్ణను విద్యార్థుల తల్లిదండ్రులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ నన్ను స్కూల్ మేనేజ్మెంట్ చైర్మన్ బాధ్యతలు ఎంపిక చేసినందుకు ఉపాధ్యాయులు మరియు విద్యార్థులకు తల్లిదండ్రులు కు ప్రత్యేకమైన అభివందనాలు తెలియజేశారు. స్కూల్లో చదివే విద్యార్థులకు ఉపాధ్యాయులు సహకారంతో క్రమశిక్షణ గా గల విద్యార్థులు తయారు చేయడానికి కృషి చేస్తానన్నారు. జూనియర్ కాలేజీ మంజూరైనప్పటికీ తక్కువ మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ కోర్సులు అడ్మిషన్లు పొంది ఉన్నారనీ, కాలేజీ ఉపాధ్యాయులు కొరత వల్ల జూనియర్ కాలేజీ పూర్తిస్థాయి ఏర్పాటు కాలేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చే విద్యా సంవత్సరానికి జూనియర్ కాలేజీ ఏర్పాటుకు నందిగామ శాసనసభ్యురాలు సౌమ్య దృష్టికి తీసుకెళ్లి కాలేజీ ఏర్పాటుకు కృషి చేస్తానని మాదల రామకృష్ణ అన్నారు. పరిషత్ పాఠశాల చైర్మన్ గా ఎంపికైనందుకు పలువురు నాయకులు అభినందించారు. మాజీ సహకార సంఘం అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కాపా రాంబాబు, తమ్మిశెట్టి వీరబాబు, కలక నారాయణ, తమ్మిశెట్టి లక్ష్మీనారాయణ తదితరులు అభినందించారు.



# గడ్డమణుగు లోయ పిల్లలను పాఠశాలల్లో చేర్పించాం

– ఎంఈఓ వీరాస్వామి

– "వార్తా ప్రభ" కథనానికి స్పందన





**జి.కొండూరు: ఆగస్టు 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గడ్డమణుగు లోయ గ్రామం లోని మాస్టర్, గాంధీ క్యాంపులలో నివాసం ఉంటున్న వారి పిల్లలను పాఠశాలల్లో చేర్పించామని మండల విద్యాశాఖ అధికారి –2 వీరాస్వామి శనివారం తెలిపారు. ఈ నెల 17వ తేదీ శనివారం "వార్తా ప్రభ" దినపత్రికలో ప్రచురించిన "బడిఈడు పిల్లలు బడి బయటేనా..!"కథనానికి విద్యాశాఖ అధికారులు స్పందించారు. ఈ కథనం పై ఎంఈఒ –1వీరాస్వామి వారి వివరణ తెలియజేశారు. గడ్డమణుగు గ్రామ శివారు లోయ గ్రామం మాస్టర్ క్యాంపు కు సంబంధించి 14 మంది విద్యార్థుల ను గడ్డమణుగు ప్రాథమిక పాఠశాలలో చేర్పించడం జరిగిందని తెలిపారు. వీరందరికి స్టుడెంట్ కిట్స్ అందజేశామ న్నారు. విద్యార్థుల ట్రావెలింగ్ ఎలవెన్స్ కోసం ఫైల్ విద్యాశాఖ ఉన్నతాధికారు లకు పంపించామని తెలిపారు. అలాగే పినపాక గ్రామ శివారు కడింపోతవరం గాంధీ క్యాంపు కు సంబందించి 12 మంది విద్యార్థులను గుర్తించి పినపాక మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో చేర్పించడం జరిగిందని వెల్లడించారు. పినపాక ఎంపియుపి పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు కూడా ట్రావెలింగ్ ఎలవెన్స్ కోసం చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అయితే కొంతమంది విద్యార్థులకు ఆధార్ కార్డ్, బ్యాంక్ ఎకౌంట్ లేకపోవడం కారణంగా ట్రావెలింగ్ ఎలవెన్స్ కై ప్రపోజల్ పంపించడం సాధ్యపడటం లేదన్నారు. గడ్డమణుగు లోయ ప్రాంతం లో నూతన పాఠశాల ఏర్పాటుకు లాండ్ కోసం సంభందిత అధికారులకు ప్రతిపాధనలు పంపించడం జరిగిందని తెలిపారు. ఈ ఒ ఎస్ సి ఎన్రోల్మెంట్ డ్రైవ్ లో మండల విద్యా శాఖాధికారి 1 పి వి నరసింహారావు,మండల విద్యా శాఖాధికారి –2 యమ్. వీరాస్వామి సంబందిత పాఠశాల ప్రదానోపాధ్యాయు లు, సి ఆర్.పి లు పాల్గొన్నట్లు తెలియజేశారు.

# కోల్‌కతాలో డాక్టర్ అత్యాచారం, హత్య కేసు!!

■ సంఘటనపై దేశమంతటా భగ్గుమంటున్న వైద్యులు ■ సింగరేణి ఏరియా ఆసుపత్రిలో నిరసన తెలిపిన వైద్య బృందం ■ వైద్యులకు పటిష్టమైన భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే ■ డాక్టర్.కిరణ్ రాజ్ కుమార్, సింగరేణి ఏరియా ఆసుపత్రి డిప్యూటీ చీఫ్ మెడికల్ ఆఫీసర్



**పెద్దపల్లి/ గోదావరిఖని: ఆగస్టు 17 (వార్తాప్రభ ప్రతినిధి)** కోల్‌కతాలో డాక్టర్ అత్యాచారం, హత్య కేసు సంఘటనపై దేశమంతటా భగ్గుమంటున్న వైద్యులు ఒక్కోరకంగా నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. శనివారం గోదావరిఖని సింగరేణి ఏరియా ఆసుపత్రిలో డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్ నేతృత్వంలో వైద్య బృందం, వైద్య సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సింగరేణి ఏరియా ఆసుపత్రి డిప్యూటీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ మాట్లాడుతూ..... వైద్యులకు పటిష్టమైన భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే అని అన్నారు. దోషిని శిక్షించేందుకు ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చట్టాలను మార్చాలి అని కోరారు.

# వాతావరణం లో మార్పులు పంటలు పైన ప్రభావం చూపుతాయి- ఏడీఏ మారుతీ దేవి





**నంగం, ఆగష్టు 17 (వార్తప్రభ):** శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా సంగం మండలంలో రైతులకు వాతావరణం లో వచ్చు మార్పులు పంటలపై ఏ విధమైన ప్రభావం చూపుతాయో అని జిల్లా వనరుల కేంద్ర ఏడిఏ మారుతీ దేవి మండలంలోని సంగం, తరుణవాయ, వంగళ్లు గ్రామాలోని రైతులకు సాగుల వైవిధ్యం పై అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అతివృష్టి, అనావృష్టి పరిస్థితుల వల్ల పంటలకు తెగుళు ఎక్కువగా సోకే ప్రమాదం ఉందన్నారు. విచక్షణ రహిత రసాయన మందులు వాడటం వల్ల వాతావరణం లో మార్పులు ఏర్పడతాయని తెలిపారు. అంతర పంట సాగు, సేంద్రియ సమతుల్య ఎరువుల వాడకం, సమగ్ర సంరక్షణ రైతులు చర్యలను పాటించాలన్నారు. సుస్థిర ఆదాయం పొందే వరకు మిశ్రమ వ్యవసాయం, ఉద్యాన పంటల సాగు, పశుగ్రాసాలు పెరటి కూరగాయల సాగు, కోళ్ల పెంపకం చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం ఎవో. శైలజ, వ్యవసాయ అధికారి శ్రీహరి మరియు శిరీష, ప్రనుష, కళ్యాణి, గీత, విజయ మరియు రైతులు పాల్గొన్నారు.

# కలిదిండి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కు సాంస్కృతిక కార్యక్రమాల్లో తృతీయ బహుమతి.



**కలిదిండి ఆగస్టు 17 (వార్తా ప్రభ)** ఏలూరు జిల్లా,కైకలూరు నియోజకవర్గం,కలిదిండి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు ఏలూరు పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో 78వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి, తృతీయ బహుమతి గెలుపొందారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గృహ నిర్మాణ శాఖామంత్రి కొలుసు పార్థసారథి,జిల్లా కలెక్టర్ శ్రీమతి వెట్రి సెల్వి, జిల్లా విద్యాశాఖాధికారి ఎస్ అబ్రహం చేతుల మీదుగా ప్రశంసా పత్రం, షీల్డ్ అందుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులకు, ఉపాధ్యాయ బృందానికి, ముఖ్యంగా కర్రసాము కోచ్ ఏ మధు కు స్కూల్ కరస్పాండెంట్ సానా వెంకటరామారావు, ఛైర్మన్ శ్రీమతి సానా మీనా సరస్వతి మరియు ప్రిన్సిపాల్ కేజే పాండురంగారావు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# నిందితులను బహిరంగంగా ఉరి తీయాలి

– జూనియర్ డాక్టర్ పై హత్యాచారాన్ని ఖండిస్తూ కూటమి నేతల కొవ్వొత్తుల ర్యాలీ




**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 17 (వార్తా ప్రభ ప్రతినిధి ):–** జూనియర్ డాక్టర్ పై హత్యాచారానికి పాల్పడిన నిందితులను బహిరంగంగా ఉరి తీయాలని ఎన్డీయే కూటమి మహిళా నేతలు డిమాండ్ చేశారు. కోల్ కతా ఆర్జీకర్ మెడికల్ కళాశాలలో జూనియర్ డాక్టర్ మౌమిత దెబ్నాబ్ పై జరిగిన హత్యాచార ఘటనను ఖండిస్తూ ఇబ్రహీంపట్నం ఎన్డీయే కూటమి మహిళలు, నాయకులు శనివారం రాత్రి రింగ్ సెంటర్ లో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూనియర్ డాక్టర్ క్రూరంగా చంపారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలపై దారుణాలకు ఒడిగడుతున్న మానవ మృగాలను కఠినంగా శిక్షించాలని కోరారు. జూనియర్ డాక్టర్ కుటుంబానికి న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామని హెచ్చరించారు. నిందితులను కఠినంగా శిక్షిస్తేనే ఆమె ఆత్మకు శాంతి కలుగుతుందన్నారు. మహిళలు ప్రాణాలకు తెగించి బయటకు వస్తున్నారని, వారికి ప్రభుత్వాలు రక్షణ కల్పించాలని కోరారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీడీపీ మహిళా కౌన్సిలర్లు ధరణికోట విజయలక్ష్మి, కరిమికొండ శ్రీలక్ష్మి, బీజేపీ మహిళా నాయకులు తమ్మినేని మాధురి, కీర్తి, బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ నూతులపాటి బాలకోటేశ్వరరావు, కొండపల్లి మున్సిపాలిటీ టీడీపీ చైర్మన్ అభ్యర్థి చెన్నుబోయిన చిట్టిబాబు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు చుట్టుకుదురు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీసిటీలో వేడుకగా గోపూజ మహోత్సవం



**తిరుపతి : ఆగస్టు 17 (వార్తప్రభ)** శ్రావణమాసం ఉత్సవాల్లో భాగంగా శ్రీసిటీ ఆధ్యాత్మిక సాహిత్య వేదిక శ్రీవాణి ఆధ్వర్యంలో స్థానిక శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం నిర్వహించిన గోపూజ మహోత్సవం అత్యంత వేడుకగా సాగింది. భక్తిశ్రద్ధలతో పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వేద మంత్రోచ్చారణలు, సుప్రభాత సేవ, ఇతర ప్రత్యేక పూజలతో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. వేంకటాచల మహత్యంలో వివరించిన విధంగా వేద పండితులు 'గోవింద మరియు గోమాత'ల మధ్య ఉన్న పవిత్ర బంధాన్ని తెలియచేస్తూ గోపూజ ప్రాముఖ్యతను వివరించారు. వేడుకల్లో భాగంగా తిరుమల తిరుపతి దేవస్థానానికి చెందిన అన్నమాచార్య ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో సాగిన 'అన్నమయ్య సంకీర్తనావళి' కార్యక్రమం భక్తులను ఎంతగానో అలరించింది. ప్రఖ్యాత సంగీత విద్వాంసులు టి.తేజోవతి (గాత్రం), కె.భరద్వాజ్ (కీబోర్డ్), కె.గోపి (తబలా), జి.శ్రీనివాసులు (శృతి) ఆరు ప్రసిద్ధ అన్నమాచార్య కృతులను, గోవింద నామావళిని ఆలపించారు. శ్రీ తిరు వేంకట రామానుజ భక్త సమాజం సభ్యులు శ్రీ వేంకటేశ్వర స్వామిని కీర్తిస్తూ తమ భజనలతో కార్యక్రమానికి సహకరించారు. గోపూజ మహోత్సవంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడం పట్ల శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. భక్తులు స్వామి వారిని దర్శించుకుని తీర్థ అన్న ప్రసాదాలను స్వీకరించారు.

# అన్యాయం జరిగిన కార్మికునికి రావలసిన వేతనం ఇప్పించిన కార్మిక నేత రవిసింగ్




**కుత్బుల్లాపూర్ ఆగస్టు 17 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాంధీనగర్ ఇండస్ట్రీ ఏరియాలో "ఓసియన్ ఫార్మా కూల్ ప్రైవేట్ లిమిటెడ్" కంపెనీలో కార్మికుడు లింగారెడ్డి గత కొన్ని సంవత్సరాలుగా నుండి పని చేస్తున్నారు. ఓసియన్ ఫార్మా కూల్ ప్రైవేట్ లిమిటెడ్ కాంట్రాక్టర్ శంకర్ రావు, ఏదో రకంగా ఇబ్బంది పెడుతూ డ్యూటీ నుంచి తొలగించారు. లింగారెడ్డి కి రావలసిన మే నెల వేతనం ఇవ్వకుండా, ఇబ్బంది పెడుతూ నిర్లక్ష్యం చేస్తూ కార్మికునికి ఇబ్బంది పెడుతూ పంపించేవారు, కార్మికుడు ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే తనకు న్యాయం చేస్తారో అని తోటి కార్మికుల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అతని గురించి తెలుసుకొని రవిసింగ్ ఆఫీస్ వద్దకు వెళ్లి కార్మికునికి జరిగిన అన్యాయం చెప్పుకున్నారు, వెంటనే స్పందించిన, రవిసింగ్ హుటాహుటిన, 'ఓసియన్ ఫార్మా కూల్ ప్రైవేట్ లిమిటెడ్, కంపెనీ దగ్గరికి వెళ్లి కాంట్రాక్టర్ శంకర్ రావు, అతని యజమాన్యంతో మాట్లాడి కార్మికునికి రావలసిన వేతనం గురించి పలుమార్లు చర్చించి, వేతనం ఇప్పించారు. కార్మికుడు లింగారెడ్డి మాట్లాడుతూ తనకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కు తన తరపున, ఆయన కుటుంబ సభ్యుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# కమనీయం... శ్రీవారి కల్యాణోత్సవం



**మల్కాజిగిరి :ఆగస్టు 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శ్రీ వారి కల్యాణోత్సవం కన్నుల పండువగా సాగింది. బ్రహ్మోత్సవాల సందర్భంగా మల్కాజిగిరి ఆనంద్ బాగ్ లోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో కళ్యాణోత్సవం నిర్వహించారు. ఈ వేడుకల్లో మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, మాజీ శాసన సభ్యులు మైనంపల్లి హనుమంతరావు, మల్కాజ్ గిరి కార్పొరేటర్ ఉరవపల్లి శ్రవణ్ కుమార్, కార్పొరేటర్ రాజ్యలక్ష్మి స్వామివారిని దర్శించుకుని పూజలో పాల్గొన్నారు.

# వలిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

■ కలెక్టర్ హనుమంత్ కే జెండగే

**వలిగొండ: ఆగస్టు 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ హనుమంతు కే జండగే వలిగొండ ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ చేసిన ప్రతిరోజు వస్తున్న అవుట్ పేషెంట్ల వివరాలు,ల్యాబ్ లో నిర్వహిస్తున్న పరీక్షల వివరాలను పరిశీలించారు. వార్డులు తిరిగి పేషెంట్లతో ఏ సమస్యలపై ఆసుపత్రికి వచ్చింది అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలం కాబట్టి సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని,అందుబాటులో అన్ని రకాల మందులను, రాపిడ్ కిట్స్ సిద్ధంగా ఉంచుకోవాలని వైద్యాధికారులకు సూచించారు. ఆరోగ్య కేంద్రంలో పారిశుద్యపనులు పక్కగా నిర్వహించాలని, దోమల వ్యాప్తి నివారణకు అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్వర్ణలత,డాక్టర్ స్వామి,ఎంపీడీఓ జితేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# త్రాగునీటి సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య కృషి



**వత్సవాయి ఆగస్టు 17 (వార్తప్రభ)** వత్సవాయి గ్రామంలో త్రాగునీటి సమస్య ఉండటం వలన గ్రామ ప్రజలు శాసనసభ్యులు శ్రీరాం తాతయ్య దృష్టికి తీసుకురాగా శనివారం తాతయ్య వత్సవాయి గ్రామంలో అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి లింగాల వద్దనున్న కొత్త పైపులైనుకు గతంలో వత్సవాయి గ్రామానికి ఉన్నటువంటి పాత పైపులైను ను జాయింట్ చేసి గ్రామ ప్రజలకు త్రాగునీరు అందించి నీటి సమస్య లేకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో వత్సవాయి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు గారు, గ్రామ సర్పంచ్ భూక్య సీతమ్మ మరియు అధికారులు నాయకులు పాల్గొన్నారు.

# లైఫ్ స్కిల్స్ పై ఒక రోజు కార్యశాల

**కామారెడ్డి ఆగస్టు 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కామారెడ్డి ప్రభుత్వ ఆర్ట్స్ సైన్స్ కళాశాలలో టియస్ కేసి ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో లైఫ్ స్కిల్స్ పై ఒక రోజు కార్యశాల నిర్వహించినట్లు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కిష్టయ్య తెలిపారు. ఈ కార్యశాలను ఉద్దేశించి వైస్ ప్రిన్సిపాల్ కిష్టయ్య మాట్లాడుతూ, ఈ నాటి మారుతున్న కాలానికి అనుగుణంగా తాము నేర్చుకోవడమే కాకుండా నేర్చుకున్న విద్యను ఇతరులకు పంచిపెట్టి సమాజ సేవలో ముందు ఉండేలా మా విద్యార్థులు ముందుకు రావడం కళాశాలకు గర్వకారణమని పేర్కొన్నారు.

## గవర్నర్ పేట త్రీ టౌన్ సీఐ గా బాధ్యతలు స్వీకరించిన ముత్యాల శ్రీనివాస్ కు అభినందనలు



విజయవాడ,ఆగష్టు 17 (వార్తాప్రభ) : గవర్నర్ పేట త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ సి.ఐ.గా నూతనంగా బాధ్యతలు తీసుకున్న ముత్యాల శ్రీనివాస్ ని మర్యాదపూర్వకం గా కలిసి సెంట్రల్ నియోజకవర్గం టి.ఎన్.టి.యు.సి. అధ్యక్షుడు గరిమెళ్ళ చిన్నా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ నియోజవర్గం టి.ఎన్.టి.యు. సి. నాయకులు ముని అప్పలస్వామి, కరణం సుబ్రహ్మణ్యం,లెనిన్ సెంటర్, ఆటో స్టాండ్ , ప్రెసిడెంటు పాపిశెట్టి శివయ్య .రైల్వే స్టేషన్ గడియార స్తంభం ఆటో స్టాండ్ ప్రెసిడెంట్ దండూరి శ్రీనివాసరావు, చల్లపల్లి బంగ్లా ఆటో స్టాండ్ సెక్రెటరీ దేవరపల్లి రాజేష్, నిజాంపట్నం అశోక్.తదితరులు సి.ఐ.కి శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది.

## శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయం:సిఐ సునీల్ కుమార్



కాకినాడ,ఆగష్టు 17 (వార్తాప్రభ) : కాకినాడ పోర్టు పోలీసు స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పి.సునీల్ కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ సునీల్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ కాకినాడ పోర్టు పోలీసు స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. జనసాంద్రత ఎక్కువగా ఉండటమే కాకుండా మాస్ ఏరియాగా ఉన్న ఈ ప్రాంతంలో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.రాత్రి సమయంలో పనులు ముగించుకుని నిర్దిష్ట సమయానికే ఇళ్లకు చేరుకోవాలని,అకారణంగా రోడ్లపై తిరిగితే చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా రాత్రి సమయాల్లో నిర్దేశిత సమయానికి మద్యం షాపులు మూసివేయాలని, బహిరంగంగా మద్యపానం చేసే వారిపై కఠినంగా వ్యవహరించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా రోడ్లపైనే భారీ వాహనాలు ట్రాఫిక్ అంతరాయం కలిగేలా పార్కింగ్ చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని వాహనదారులు లారీ యూనియన్ నాయకులు ప్రజలకు అసౌకర్యం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.ప్రజలందరూ పోలీసు వారికి సహకరించి నేరాలును నిరోధించేందుకు సహకరించాలని సీఐ పి.సునీల్ కుమార్ కోరారు.

## సురక్షిత సమాజం మనకు కావాలి - వైద్య సిబ్బంది డిమాండ్






విస్సన్నపేట,ఆగష్టు 17 (వార్తాప్రభ) : కాల్ కతాలో జూనియర్ వైద్యురాలిపై జరిగిన అత్యాచార ఘటన దారుణమని తగు న్యాయం చేయాలని దోషిని శిక్షించాలని స్థానిక మండలంలో వైద్యులు భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఒక్కరూ సురక్షితంగా ఉండే సమాజం మనకందేలా చట్టాలు ఉండాలని ఇలాంటి ఘటనలు జరగకుండా కఠినమైన శిక్షలు అమలు చేయటం ఏకైక మార్గమని బాధిత కుటుంబానికి ప్రతి ఒక్కరం మోరల్ సపోర్ట్ అందించుదామని వుయ్ వాంట్ జస్టిస్ అంటూ నినాదాలతో ర్యాలీ నిర్వహించారు.

## మయూరి శ్యాం యాదవ్ కు స్వాతంత్ర్య దినోత్సవ అవార్డు




గూడూరు,ఆగష్టు 17 (వార్తాప్రభ) : గూడూరు పట్టణానికి చెందిన ప్రముఖ సంఘ సేవకులు,శ్రీకృష్ణ సేవా సమితి అధ్యక్షులు,రొటేరియన్, గౌరవ డాక్టర్ మయూరి శ్యాం యాదవ్ ఉత్తమ సేవలకు స్వాతంత్ర్య దినోత్సవ అవార్డు లభించింది.గూడూరు పట్టణం లోని అల్లూరు ఆదిశేషా రెడ్డి ప్రభుత్వ స్టేడియం లో జరిగిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్, ఆర్డీఓ కిరణ్ కుమార్,డీఎస్పీ రమణ కుమార్ ల చేతులు మీదుగా శ్యాం యాదవ్ కు ప్రశంసా పత్రం ను అందజేసి ఆయన సేవలను అభినందించారు.మయూరి శ్యాం యాదవ్ శ్రీకృష్ణ సేవా సమితి ద్వారా ప్రతి నెలలో ఒకరోజు క్రమం తప్పకుండా నిరాశ్రయుల కేంద్రం,అనాధ శరణాలయాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అదేవిధంగా విద్యార్థుల విద్యాభివృద్ధికి సహకరిస్తూ మినీ గురుకులంలోని నిరుపేద విద్యార్థులకు జన్మదిన వేడుకలు జరుపుతున్నారు.పలు సేవా కార్యక్రమాలకు దాతృత్వం వహిస్తున్నారు. రొటేరియన్ గా రోటరీక్లబ్ సేవా కార్యక్రమాల్లో కూడా చురుగ్గా పాల్గొంటూ సమాజ సేవలో సేవా భావం తో పనిచేస్తున్నారు.ఇటీవలి కాలం వరకూ విజయవాడ డివిజనల్ రైల్వే యుజర్స్ కమిటీ సభ్యులుగా పనిచేసి గూడూరు కేంద్రం గా రైల్వే ప్రయాణికుల సమస్యల పరిష్కారానికి శ్యాం యాదవ్ కృషిచేశారు.నిస్వార్థ సేవలందిస్తూ సమాజ హితం కోసం పనిచేస్తున్న మయూరి శ్యాం యాదవ్ కు స్వాతంత్ర్య దినోత్సవ పురస్కారాన్ని ఇవ్వడం పట్ల పలువురు ఆయనను అభినందిస్తున్నారు.ఈ సందర్భంగా మయూరి శ్యాం యాదవ్ మాట్లాడుతూ తన సేవలను గుర్తించి అవార్డు కు ఎంపిక చేసిన ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్,ఆర్డీఓ కిరణ్ కుమార్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

## తల్లిదండ్రుల పేర్లుతో సేవలు అభినందనీయం ఎమ్మెల్యేలు వనమాడి, పంతం



కాకినాడ,ఆగష్టు 17 (వార్తాప్రభ) : అన్నదమ్ములు ఐక్యతతో తల్లిదండ్రుల పేర్లు పెట్టి సేవలు అందించడం అభినందనీయమని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే, సిటీ ఎమ్మెల్యే పంతం నానాజీ ,కొండబాబులు పేర్కొన్నారు. కాకినాడ జిల్లా స్పోర్ట్స్ మైదానం విడియాల వారి వీధి, పి జి ఆర్ టవర్స్ ఆపోజిట్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన మణి మల్టీ స్పెషాలిటీ క్లినిక్ ను,సుదర్శన్ అసోసియేట్స్ ను వారు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిటీ ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ అన్నదమ్ముల ఐక్యతతో ముందుకు పోతూ పెద్ద కుమారుడు డాక్టర్ కె.సునీల్ కాంత్ అమ్మ పేరున మణి మల్టీ స్పెషాలిటీ డెంటల్ క్లినిక్ గా, తమ్ముడు ప్రముఖ ఇంజనీర్ కె .చైతన్య కుమార్ తండ్రి పేరు నా సుదర్శన్ అసోసియేట్స్ గా రెండు ఒకే దగ్గర పెట్టి ప్రజలకు తక్కువ ఖర్చుతో సేవలు అందించడం అభినందనీయం అన్నారు. అనంతరం డాక్టర్ కె. సునీల్ కాంత్ మాట్లాడుతూ మా డెంటల్ క్లినిక్ యందు దంతాలకు కావలసిన అన్ని రకాల అత్యాధునిక వైద్యం తక్కువ ఖర్చుతో అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ప్రముఖ ఇంజనీర్ కె.చైతన్య కుమార్ మాట్లాడుతూ సుదర్శన్ అసోసియేట్ ద్వారా ఇండ్ల నిర్మాణం,ప్లాన్లు తదితర సౌకర్యాలను అందుబాటు ధరలోనే అందిస్తున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, కాకినాడ స్మార్టు సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబులకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారిని దుశ్శాలువాలతో ,పుష్పగుచ్చం, జ్ఞాపిక అందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కె.సుదర్శన్ రావు, మణి కుమారి దంపతులు, ప్రముఖ న్యాయవాది దయానంద రాజు, సర్పంచ్ ఉమా సతీష్,మల్లిపూడి వీరు ,జనసేన నాయకులు కోటిపల్లి శ్రీను, వాసం శెట్టి త్రిమూర్తులు,గోపాల్, ర్యాలీ సతీష్ , పండు, ఎం.సుబ్రహ్మణ్యం, కిల్లాడి కుటుంబ సభ్యులు కూటమి సభ్యులు నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ కాలేజ్ ఆఫ్ వెటర్నరీ సైన్స్ యూనివర్శిటీ నీ ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు



గన్నవరం,ఆగష్టు 17 (వార్తాప్రభ) : గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయం కు ఎదురుగా నేషనల్ హై వే కు పక్కనే ఉన్న ఎన్టీఆర్ కాలేజ్ ఆఫ్ వెటర్నరీ సైన్స్ యూనివర్సిటీ కి సంబంధించిన ప్రహరీ గోడ కు మరమత్తులు చేయకపోవటం .... యూనివర్సిటీ ప్రధాన ద్వారం వద్ద సుందరీకరణ సరిగా లేకపోవటం పై గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు అసహనం వ్యక్తం చేశారు . శనివారం ఆయన యునివర్సిటీ నీ ఆకస్మిక తనిఖీ చేశారు. యూనివర్సిటీ ప్రతినిధులను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మరమ్మత్తు పనులకు సంబంధించి తమ యునివర్సిటీ లో ఎటువంటి ఫండ్స్ లేవని ఎంఎల్ఏ కు యునివర్సిటీ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు ఎంతో మంది ప్రముఖులు అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకునేందుకు ఈ యూనివర్సిటీ మీదుగానే ప్రయాణం చేయాల్సి ఉంటుందని.... అలాంటి యూనివర్సిటీ ప్రహరీ గోడ కు మరమ్మత్తులు లేకపోవడం , యునివర్సిటీ ప్రాంగణంలో సుందరీకరణ లేకపోవటం సరైనది కాదన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి తన పరిది వరకు పూర్తి సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ విషయం పై త్వరలో జిల్లా కలెక్టర్ తో చర్చలు జరుపుతామని స్పష్టం చేశారు. యునివర్సిటీ డీన్ అందుబాటులో లేకపోవటం వల్ల మరోసారి అందరితో కలిసి సమీక్ష నిర్వహించి ఉన్న సమస్యలకు పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు . ఈకార్యక్రమంలో గన్నవరం ఎమ్మార్వో శివయ్య, యూనివర్సిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ ల సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే యార్లగడ్డ



గన్నవరం,ఆగష్టు 17 (వార్తాప్రభ) : జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధి తో కృషి చేస్తానని గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ హామీ ఇచ్చారు. ఏపీయుడబ్ల్యూజే 67 వార్షికోత్సవం సందర్భంగా గన్నవరం ప్రెస్ క్లబ్ వద్ద శనివారం ఉదయం యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు అట్లూరి రాజశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన యార్లగడ్డ యూనియన్ జెండా ఎగురవేసి సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విజయవాడ కేంద్రంగానే అనేక పత్రికలు తమ కార్యకలాపాలు చేశాయని గుర్తుచేశారు. జర్నలిస్టుల సమస్యలు గత కొంతకాలంగా వింటూనే ఉన్నానని, గన్నవరం నియోజకవర్గం లో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే బాధ్యత తీసుకుంటానన్నారు. ప్రతి జర్నలిస్టుకు న్యాయం చేస్తానని స్పష్టం చేశారు. ప్రెస్ క్లబ్ సమస్యను అధికారులతో మాట్లాడి రెండు నెలల్లో పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. యూనియన్ వార్షికోత్సవం సందర్భంగా పండ్ల పంపిణీతోపాటు ప్రభుత్వ ఆసుపత్రినీ తనిఖీ చేశారు.ఆసుపత్రికి కావాల్సిన ప్రాథమిక అవసరాలను త్వరిత గతిన పూర్తి చేస్తామన్నారు. 100 పడకల ఆసుపత్రి గా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.నియోజక వర్గ అభివృద్ధి కి పూర్తి స్థాయి లో కట్టుబడి ఉన్నానని వెల్లడించారు.మల్లవల్లి పారిశ్రామిక వాడ రాష్ట్రానికే తలమికంగా మారుతుందని తేల్చి చెప్పారు. ఇప్పటికే రూ.130 కోట్ల మేర అశోక్ లే లాండ్ పెట్టుబడి పెట్టిందని, సెప్టెంబర్17 న పునఃప్రారంబానికి రూ. 10 కోట్ల తో ముమ్మరంగా పనులు జరుగుతున్నట్లు చెప్పారు.సెల్ డీడ్ కూడా ప్రారంభోత్సవం రోజునే ఇచ్చేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో మాట్లాడతనని భరోసా ఇచ్చారు. ప్రస్తుతం ఉన్న వాటికీ అదనంగా దాదాపు ఇంకా 160 పై చిలుకు పరిశ్రమలు రావటానికి ఆసక్తి చూపుతున్నాయన్నారు.మల్లవల్లి పారిశ్రామిక వాడ కు గన్నవరం ఎయిర్పోర్ట్ , రైల్వే , మచిలీపట్నం పోర్ట్ ఇలా అన్ని అతి దగ్గరగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. మూడే మూడు కంపెనీలతో ప్రారంభమైన హోసూరు పారిశ్రామిక వాడ నేడు 2000 కంపెనీలతో అభివృద్ధి చెందిందని అలానే కృష్ణ జిల్లా కూడా పారిశ్రామికవాడ గా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఎన్నికల ముందు హామీ ఇచ్చిన విధం గా నియోజకవర్గం లో 15వేల మంది కి ఉపాధి కల్పిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈసందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ ధనియాల అప్పారావు ను ఎమ్మెల్యే సన్మానించారు. ఈ కార్యక్రమం లో నాయకులు మున్నంగి నిరీక్షణరావు, ధనియాల గణపతి, కలపాల కరుణాకర్, చలమలశెట్టి శ్రీనివాసరావు, అక్కినేని శ్రీనివాస ఫణింద్ర, అవ్వారు గోవిందరాజులు, దాసరి చెంచు కృష్ణ, దరావత్ హరికృష్ణ, రెడ్డి రఘు, దరావత్ రాజగోపాల్, చాగంటిపాటి వెంకటేశ్వరవు, పామర్తి రవి, మాక్బుల్ బాషా, దేగల నాగరాజు, పడమటి నరేష్, తాటి కృష్ణ, నిడమర్తి దావీదు, అబ్బురి సునీల్, అబ్బురి వినోద్, రెమల్లి రాజేష్, చందు, బడుగు గౌరిశంకర్, రామకృష్ణ, నెమల శ్రీధర్, గోగులముడి విజయ్, చాగంటిపాటి మురళి, కొలుసు వాసు, వల్లూరి చక్రవర్తి, వల్లూరి శ్రవణ్, ఎంపీటీసీ పడమటి రంగారావు, ఉప సర్పంచ్ పాలడుగు నాని, వైస్ ఎంపిపి కొమ్మరాజు సుధీర్, రంగబాబు, దొంతు చిన్న తదితరులు పాల్గొన్నారు.

## లజ్జబండ మేజర్ డ్రైన్ పూడిక తీత పనులను పరిశీలించిన కలెక్టర్



పెడన,ఆగష్టు 17 (వార్తాప్రభ) : లజ్జబండ మురికి కాలువలో పూడిక తీత పనులు వెంటనే పూర్తిచేసి వరద నీరు ప్రవాహం సజావుగా సాగేలా చూడాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం పెడన మండలంలోని లజ్జబండ మురికి కాలువలో 7 కోట్ల రూపాయల వ్యయంతో జరుగుతున్న పూడిక తీత పనులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. కొంకేపూడి లోని లజ్జబండ మురికి కాలువ 15 వ కిలోమీటర్ల వద్ద పంటు మీద ప్రొక్లైనరుతో జరుగుతున్న పూడికతీత పనులను కలెక్టర్ పరిశీలించారు. రేఖా చిత్రం పరిశీలించి లజ్జబండ మురికి కాలువలో పూడిక తీత పనుల వివరాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పూడిక తీత లెవలింగ్ పరికరాలను కూడా స్వయంగా పరిశీలించి ఎలా నీటి లోతు వివరాలను చూస్తారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నందమూరు లోని లజ్జబండ మురికి కాలువ 7 వ కిలోమీటర్ వద్ద ఇదివరకే జరిగిన పూడిక తీత పనులను కలెక్టర్ పరిశీలించారు. కాలువ గట్టు పైన వేసిన పూడికను గమనించారు. అక్కడ ఉన్న పూడికను బయటికి తోడే రెండు డ్రెడ్జర్ వాహనాలను కూడా కలెక్టర్ పరిశీలించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట డ్రైనేజీ ఈ ఈ విజయలక్ష్మి, డిఈ ఈ మురళి పాల్గొన్నారు.

## డాక్టర్ల బందుకు పీఎంపీలు సంఘీభావం




కాకినాడ,ఆగష్టు 17 (వార్తాప్రభ) : కోల్ కత్తాలో జూనియర్ డాక్టర్ పై జరిగిన అత్యాచారానికి నిరసనగా కాకినాడ పీఎంపీలు సంఘీభావంగా నిరసన వ్యక్తం చేశారు.దేశవ్యాప్తంగా డాక్టర్స్ చేస్తున్న బందుకు మద్దతుగా కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి వద్ద జూనియర్ డాక్టర్లతో కలిసి కాకినాడ పీఎంపీ సభ్యులు నల్ల రిబ్బన్ ధరించి నిరసన తెలుపుతూ డాక్టర్లుపై జరుగుతున్న దాడులను ఖండించారు.ఈ నిరసన కార్యక్రమంలో ది ప్రయివేట్ ప్రాక్టీస్నర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా కాకినాడ సభ్యులు ఏడుకొండలు, కె. శ్రీనివాస్, పి. వీర భద్రరావు,కొమ్మన తాతారావు,తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ ఉత్తమ సేవా పథకం అందుకున్న కానుమోలు వాసి వినోద్ కుమార్



హనుమాన్ జంక్షన్,ఆగష్టు 17 (వార్తాప్రభ) : 78 వ స్వాతంత్ర్య స్వాతంత్ర్యదినోత్సవం పురస్కరించుకొని నెల్లూరు పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో లో జరిగిన వేడుకల్లో బాపులపాడు మండలం కానుమోలు గ్రామానికి చెందిన పోలీస్ డిపార్ట్మెంట్ లో పనిచేస్తున్న నెల్లూరు జిల్లా పోలీస్ లైజినింగ్ ఆఫీసర్ బోర వెంకట వినోద్ కుమార్ కు పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ చేతుల మీదుగా ప్రతిష్టాత్మకమైన ఉత్తమ పోలీస్ సేవా పథకం తో పాటు క్యాష్ అవార్డును రివార్డ్ ను అందుకున్నారు. ప్రజలకు అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా ప్రభుత్వం ఈ అవార్డును ప్రకటించింది. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత వినోద్ కుమార్ మాట్లాడుతూ తనకు ఈ అవార్డు రావడం, నెల్లూరు జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణకాంత్ సమక్షంలో సేవా పథకం అందుకోవటం ఆనందంగా ఉందని వినోద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా పలువురు బంధు మిత్రులు, కుటుంబ సభ్యులు వినోద్ కుమార్ ను అభినందించారు.

## ప్రజలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాసే కొత్త చట్టాలను ఉపసహరించుకోవాలి

**● లేదా ప్రజావ్యతిరేక సెక్షన్లను తొలగించాలి..**




తిరుపతి,ఆగష్టు 17 (వార్తాప్రభ) : కాంగ్రెస్ లీగల్ సెల్, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్, అల్ ఇండియా లాయర్స్ యూనియన్, ఇండియన్ లాయర్స్ అసోసియేషన్, బి.సి.న్యాయవాద సంఘం మరియు ఇతర ప్రజాసంఘాల సంయుక్త ఆధ్వర్యంలో ప్రజా వ్యతిరేక కొత్త చట్టాలు (బి.ఎన్.ఎస్.,బి.ఎన్.ఎస్.ఎస్.,బి.ఎస్.ఏ.) పై రౌండ్ టేబుల్ సమావేశంను శనివారం స్థానిక యూత్ హాస్టల్ నందు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ రాష్ట్ర కార్యదర్శి వై.షణ్ముగం యాదవ్ మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నాటి నేర చట్టాలు ప్రజల హక్కులు హరించే విధంగా ఉన్నాయని వాటి స్థానంలో కొత్త నేర చట్టాలను తీసుకొచ్చి ప్రజల హక్కులను మరింత మెరుగుపరుస్తాయని , సత్వర న్యాయం జరిగేట్లు చూస్తామని చెబుతున్నప్పటికీ బ్రిటిష్ కాలం నాటి చట్టాలే కొత్త చట్టాల కంటే మెరుగ్గా ఉన్నాయని, న్యాయవ్యవస్థ కంటే కూడా పోలీసులకు ఎక్కువ అధికారాలను కట్టబెట్టడం రాచరిక పాలన వచ్చే ప్రమాదం ఉందని అన్నారు. అల్ ఇండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు మరియు జిల్లా కార్యదర్శి పత్తికొండ మురళి మాట్లాడుతూ ఒక నేరం జరిగినప్పుడు పోలీసులు ఎఫ్ ఐ ఆర్ ను కచ్చితంగా వెంటనే నమోదు చేసి, తర్వాత నేరంపై విచారణ చేయాలని పాత నేర చట్టాలు చెబుతుండగా, కొత్త నేర చట్టాల ప్రకారం పోలీసులు ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయకుండానే మూడు రోజుల వరకు ప్రాథమిక విచారణ చేసిన అనంతరం ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయాలా!? వద్దా!!? అని పోలీసులే నిర్ణయించే అధికారం కొత్త చట్టాల్లో కల్పించడం వలన దీనితో పోలీసులకు అపరిమిత అధికారాలు ఇచ్చినట్లే అన్నారు. పోలీసులు కేసు నమోదు చేయనిపక్షంలో కోర్టు ఆదేశాల ప్రకారం ఎఫ్ఐఆర్ నమోదు చేసుకొనే అవకాశం ప్రజలకు ఉండగా కొత్త చట్టాలలో కోర్టు అధికారాలను తొలగించారని, నేరస్థులను పోలీసులు అదుపులోకి తీసుకున్న తర్వాత 24 గంటల్లో కోర్టులో హాజరు పరచాలని, అవసరమైతే విచారించడానికి 15 రోజుల్లోగా పోలీసులు మళ్లీ నిందితులను పోలీసు కస్టడీకి తీసుకోవచ్చని పాత చట్టాలు చెబుతుండగా , 90 రోజుల వరకు కూడా నిందితులను పోలీసు కస్టడీకి తీసుకోవచ్చని కొత్త చట్టాలు చెప్పడం అంటే నేరం చేయని వారు కూడా నెలల కొద్ది జైల్లో మగ్గిపోయే అవకాశం వస్తుందని వారు అన్నారు. కాంగ్రెస్ లీగల్ సెల్ తిరుపతి జిల్లా అధ్యక్షులు బి.రవి మాట్లాడుతూ నిందితులను కోర్టుకు హాజరపరిచేటప్పుడు అరుదైన కొన్ని కేసుల్లో మాత్రమే సంకెళ్లు వేయాలని, నేరం రుజువు గాని నిందితులను సంకెళ్లు వేసి అవమాన పరచకూడదని చెప్పిన సుప్రీంకోర్టు ఆదేశాలను కూడా దిక్కరించి అన్ని కేసుల్లోనూ నిందితులకు సంకెళు వేయవచ్చునని కొత్త చట్టాన్ని తీసుకురావడం ఏ నాగరికత ఈ చట్టంలో ఇమిడి ఉందో అర్థం కావడం లేదని, నిందితులపై నేరం రుజువైన తర్వాతనే వాళ్ల ఆస్తులను జప్తు చేసే అధికారం పాత చట్టాల ప్రకారం కోర్టుకు మాత్రమే ఉండగా, కొత్త చట్టాల ప్రకారం నేరం రుజువు కాకపోయినా వారి ఆస్తులను ఏ పోలీసు అధికారైన జప్తు చేయవచ్చునని కొత్త చట్టాల్లో చెప్పడం చాలా ప్రమాదకరమని అన్నారు. ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ జిల్లా కన్వీనర్ బొకం రమేష్ మాట్లాడుతూ పోలీసు కస్టడీలో నిందితులు ఉన్న సమయంలో లాకప్ డెత్, రేప్ లాంటి సంఘటనలు జరిగినప్పుడు జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ విచారణ జరపాలని పాత చట్టాలు చెబుతుండగా కొత్త చట్టాల ప్రకారం తహసీల్దార్ విచారణ జరిపితే సరిపోతుందని చెప్పడం న్యాయవ్యవస్థ అధికారాలను తగ్గించడమే అవుతుందని, కొత్త నేర చట్టాలతో సత్వర న్యాయం మాట అటు ఉంచితే, న్యాయప్రక్రియను సంక్లిష్టం చేసే పరిస్థితులు ఏర్పడి పోలీసు రాజ్యం తద్వారా రాచరిక పాలనకు కొత్త చట్టాలే నాంది పలుకుతాయని, పాత చట్టాలలో ఉండే రాజా ద్రోహం సెక్షన్ 124 %ూ% ను సుప్రీంకోర్టు రద్దు చేసినప్పటికీ దానిని మళ్లీ దేశద్రోహం పేరుతో యధాతథంగా బి.ఎన్.ఎస్. సెక్షన్ 150 లో తీసుకురావడం సుప్రీంకోర్టును దిక్కరించడమే అవుతుందని అన్నారు. బి. సి.న్యాయవాద సంఘం జిల్లా అధ్యక్షులు సుబ్రహ్మణ్యం యాదవ్ మాట్లాడుతూ ఆర్టికల్ 343 ప్రకారం అన్ని చట్టాలకు ఆంగ్లంలో అందరికి అర్థం అయ్యే విధంగా పేర్లు పెట్టాలని ఉండగా, ఎవ్వరికి అర్థం కాని పేర్లను పెట్టడం సబబు కాదని, ప్రజా బహుళ్యంలో ఉన్న పాత చట్టాలు వాటి సెక్షన్లను మార్చడం వలన ప్రజలు తమ న్యాయ పరిజ్ఞానం కోల్పోతారని అన్నారు. అనంతరం రౌండ్ టేబుల్లో సమావేశంలో వివిధ ప్రజాసంఘాల నాయకులతో పాటు న్యాయవాదులు మాట్లాడుతూ 24వ తేదిన విజయవాడలో జరిగే నిరసన కార్యక్రమం లో పాల్గొనాలని, ప్రజలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాసే కొత్త చట్టాలను ఉపసహరించుకోవాలనీ లేదా ప్రజావ్యతిరేక సెక్షన్లను తొలగించాలని, తిరుపతిలో ఈ చట్టాలపై అన్నీ ప్రజా సంఘాలతో సెమినార్ ఏర్పాటు చేయాలని తీర్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు లక్ష్మన్న, గొంది హరినాద్ నాయుడు, గిరి, నేతాజీ, భాను, వెంకట్, అజయ్, అమరేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడు అక్కడికక్కడే దుర్మరణం





జి.కొండూరు,ఆగష్టు 17 (వార్తాప్రభ) : గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడు అక్కడికక్కడే దుర్మరణం చెందిన ఘటన చెర్వుమాధవరం గ్రామంలో శనివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం చెర్వుమాధవరం గ్రామానికి చెందిన బాదావత్ శ్రీరామ్ నాయక్(18) శనివారం తెల్లవారుజామున బహిర్భూమికి వెళ్లి తిరిగి వస్తుండగా గుర్తు తెలియని వాహనం' ఢీకొట్టింది. ఈప్రమాదంలో శ్రీరామ్ నాయక్ తల పూర్తిగా చితికిపోవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.స్థానికుల సమాచారం మేరకు స్థానిక పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని జరిగిన ప్రమాద ఘటనపై ఆరా తీశారు.మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం మైలవరం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.మృతుడి తల్లి నాగమణి పిర్యాదు మేరకు ఎస్ఐ షబ్బీర్ 'అహ్మద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# డాక్టర్ల సమ్మెకు సిపిఎం శ్రేణుల మద్దతు..



గుడివాడ,ఆగష్టు 17 (వార్తాప్రభ) : శనివారం స్థానిక సుందరయ్య భవనంలో జరిగిన సమావేశంలో సీపీఎం నాయకులు ఆర్.సి.పి రెడ్డి మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ రాష్ట్రం కలకత్తా నగరం నడిబడ్డులో ప్రభుత్వ ఆసుపత్రిలో డ్యూటీ డాక్టర్ని అతి కిరాతంగా రేప్ చేసి చంపడం దారుణమన్నారు. దీనికి దేశవ్యాప్తంగా శనివారం ఇండియన్ మెడికల్ అసోసియేషన్స్ డాక్టర్స్ సమ్మె నిర్వహిస్తున్నారన్నారు. డాక్టర్స్ కి రక్షణ చట్టం కల్పించాలని అట్లాగే ఒక డ్యూటీలో ఉన్న డాక్టర్ మీద ఇంత కిరాతకంగా జరిపిన దోషుల్ని కఠినంగా శిక్షించాలన్నారు. ఈ ఘటన వల్ల దేశవ్యాప్తంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఇచ్చిన పిలుపులో భాగంగా నేడు నిరసన కార్యక్రమాలు దేశవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. దీనికి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఇచ్చిన ఈ డాక్టర్స్ సమ్మెకు సిపిఎం పార్టీ గుడివాడ పట్టణ కమిటీ పూర్తి మద్దతును తెలియజేస్తుందన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం డ్యూటీ డాక్టర్స్ కి రక్షణ చట్టం తీసుకురావాలని వాళ్ళు చేసే న్యాయమైన డిమాండ్ కి సిపిఎం పార్టీ పూర్తిగా మద్దతు తెలియజేస్తుందన్నారు. ఈ సమావేశం లో ఐద్వా పట్టణ కార్యదర్శి పి రజిని తదితరులు పాల్గొన్నారు.

# కఠారి రామ్ కుమార్ పుట్టిన రోజు అన్న క్యాంటిన్ లో అన్నదానం..



గుడివాడ,ఆగష్టు 17 (వార్తాప్రభ) : శనివారం శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం అధ్యక్షులు పుట్టి హరి కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో మాజీ శాసనసభ్యులు కీ॥ శే॥ కఠారి సత్యనారాయణ రావు (ఉక్కు కఠారి) కుమారుడు కఠారి రామ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా గుడివాడలోని స్థానిక అన్నా క్యాంటీన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ర్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం నాయకులు వసంతవాడ పెద్ద దుర్గారావు, వీర్ల వెంకటేశ్వరరావు, వేల్పుల నాగబాబు, లోయ శివాజీ, సయ్యద్ జబీన్ లు విచ్చేసి కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అన్న క్యాంటిన్ నందు అన్నదాన కార్యక్రమం ప్రారంభి ంచారు. ఈ కార్యక్రమం లో సయ్యద్ గఫార్, యలమర్తి కృష్ణారావు, బొగ్గరపు తిరుపతయ్య, మాకుల సత్యం, కొలుసు వెంకట కృష్ణారావు, పెద్దిపోయిన వెంకటేశ్వరావు, మెరుగుమాల ప్రసాద్, జాజుల తాతారావు, కంతేటి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు హామీ ఇచ్చిన గంటల్లోనే ఆటో అందచేత..

● మాట ఇస్తే.. సీఎం చంద్రబాబు ఖచ్చితంగా నెరవేరుస్తారని లబ్ధిదారుల్లో ఉన్న నమ్మకం మరోసారి ఆచరణలో నిరూపితమైంది.



గుడివాడ,ఆగష్టు 17 (వార్తాప్రభ) : ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక సీఎం చంద్రబాబు తరచూ చెప్తున్న మాట తనలో మార్పు చూస్తా రని.. అన్నట్లుగానే ఆయన తన మార్పు చూపించేందుకు ప్రయత్నిస్తున్నారు. తాజాగా గుడివాడ పర్యటన సంద ర్భంగా ఓ ఆటో డ్రైవర్ తో ముచ్చటి ంచారు. ఆయన కష్టాలను తెలుసు కున్నారు. అవి తీరాలంటే ఏం కావాలని అడిగారు. ఆటోడ్రైవర్ చెప్పిన విషయం విని ఓ హామీ ఇచ్చారు. రాజకీయ నాయకులంటే ఇదంతా సహజమే అని ఆ ఆటోడ్రైవర్ కూడా వదిలేశాడు. కానీ చంద్రబాబు ఆ హామీ నిలబెట్టుకున్నారు. స్థానిక రామబ్రహ్మం పార్కులోని అన్న క్యాంటీన్ న్ను సీఎం చంద్రబాబు రెండు రోజుల క్రితం పునరుద్ధరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో గుడివాడ మండలం వలివర్తిపాడుకు చెందిన ఆటో డ్రైవర్ రేమల్లి రజినీకాంత్ తో చంద్రబాబు మాట్లాడారు. ఆటో నడుపుతూ తన ఇద్దరు పిల్లలనూ ఉన్నత విద్య చదివిస్తున్నానని అతను ముఖ్యమంత్రికి తెలిపాడు. కొడుకు రవితేజ మాట్లాడుతూ తాను ఇంజినీరింగ్ పూర్తి చేసి ప్రైవేటు ఉద్యోగం చేస్తూ తన చెల్లి బీడీఎస్ చదువుకు అండగా ఉంటున్నట్లు తెలిపాడు. ఈ క్రమంలోనే రజనీకాంత్ కు చంద్రబాబు ఓ హామీ ఇచ్చారు. ముందు తన ఆటోను విద్యుత్ వెర్షన్ కు మార్చుకుంటే ఎంతవుతుందని చంద్రబాబు రజనీకాంత్ ను అడిగారు. 4 లక్షల వరకూ అవుతుందన్నాడు. కానీ సాధారణ ఆటోను విద్యుత్ ఆటోగా మార్చే పరిస్థితి లేదని అధికారులు చెప్పడంతో కొత్తగా 4 లక్షలతో ఆటో కొనివ్వాలని చంద్రబాబు ఆదేశించారు. దీంతో అధికారులు ఆఘమేఘాల మీద స్పందించారు. ఈ క్రమంలో 48 గంటల్లోనే అతనికి కలెక్టర్, ఆర్డీవో కలిసి కొత్త విద్యుత్ ఆటోను అందించారు. తన జీవితంలో చాలా మంది నేతలను చూశాను కానీ చంద్రబాబు లాంటి నేతను ఎన్నడూ చూడలేదని ఆటో డ్రైవర్ రజనీకాంత్ తెలిపాడు. ఆయన రుణం తీర్చుకోలేమన్నాడు. ఆయన చేసిన మేలును తమ కుటుంబం ఎప్పుడూ మరచిపోదన్నారు. గంటల వ్యవధిలో ఎలక్ట్రిక్ ఆటో సమకూర్చడం నమ్మలేకపోతున్నట్లు ఆటో డ్రైవర్ రజనీకాంత్ సంతోషం వ్యక్తం చేశాడు.

# ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న జీనియస్ గ్లోబల్ స్కూల్ యాజమాన్యంపై కేసులు నమోదు చేయాలి

● విద్యార్థి సంఘాలు రోడ్డుపై బైఠాయింపు



ఎమ్మిగనూరు,ఆగష్టు 17 (వార్తాప్రభ) : గోనెగండ్ల మండలంలో ఉన్నటువంటి జీనియస్ గ్లోబల్ పాఠశాలను సీజ్ చేయాలని విద్యార్థి సంఘం నాయకులు శేఖర్ నాయుడు ,రాజేష్ ,ఉదయ్ ,సోమశేఖర్ , మద్దిలేటి, మునిస్వామి ,మహేంద్ర ,వీరేష్ యాదవ్ ,నరసన్న యాదవ్ హుసేని మాట్లాడుతూ గోనెగండ్ల లోని జీనియస్ గ్లోబల్ పాఠశాల ప్రభుత్వ నిబంధనకు విరుద్ధంగా నిర్వహిస్తున్నారని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పాఠశాల ముందు రోడ్డుపైన అరగంట పాటు రాస్తారోకో చేసి పాఠశాలలు సీజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు మరియు విద్యార్థుల దగ్గర వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తూ రవాణా సౌకర్యం కొరకు ఫిట్నెస్ లేని బస్సులను ఏర్పాటు చేసుకొని టాటా సుమో ఏర్పాటు చేసుకుని విద్యార్థులను అధిక సంఖ్యలో ఎక్కించుకొని పాఠశాలకు తీసుకెళ్తూ విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించకుండా రేకుల షెడ్లలో తరగతులు ఏర్పాటు చేసి విద్యార్థులకు విద్యను బోధించడానికి క్వాలిఫైడ్ టీచర్స్ ను కూడా ఏర్పాటు చేయకుండా ఇంటర్ డిగ్రీ చదివినటువంటి టీచర్లను నియమించి నాణ్యత లేని విద్యను అందిస్తూ ధనార్జన ధ్యేయంగా పాఠశాల నిర్వహిస్తూ నిలువు దోపిడీ చేస్తున్నారని అలాగే పాఠశాల ప్రక్కనే పెట్రోల్ బంకు ఉండడం ద్వారా విద్యార్థులకు భవిష్యత్తులో ఒక పెద్ద ప్రమాదంగా ఉన్నటువంటి జీనియస్ గ్లోబల్ పాఠశాలను సీజ్ చేసి పాఠశాల యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేసి పాఠశాలను సీజ్ చేయాలని విద్యార్థి సంఘాలుగా డిమాండ్ చేస్తున్నాం ఈ పాఠశాలపై మండల జిల్లా విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించి విద్యార్థుల ప్రాణాలు కాపాడాలని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు రాజు ,కిరణ్ ,మంజు, మనోహర్ నాగేష్ తదితరులు పాల్గొన్నారు

గుడివాడ టు టౌన్ ఎస్.హెచ్.ఓ. గా సిహెచ్. నాగప్రసాద్ శనివారం బాధ్యతలు చేపట్టారు.... చల్లపల్లి సిఐగా ఇప్పటివరకు విధులు నిర్వహించిన నాగ ప్రసాద్ బదిలీపై గుడివాడ టూ టౌన్ ఎస్.హెచ్.ఓ గా వచ్చారు. ఇప్పటి వరకు విధుల్లో ఉన్న సి.ఐ. ఎం. నాగదుర్గా రావు కాకినాడ 1 టౌన్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయ్యారు..

–గుడివాడ,ఆగష్టు 17 (వార్తాప్రభ) :




# కొడాలి నాని ఎక్కడ.. ?



విజయవాడ, ఆగష్టు 17 (వార్తాప్రభ) : వైసీపీ ఫైర్ బ్రాండ్, మాజీ మంత్రి కొడాలి నాని ఎక్కడ? తూటాల్లాంటి మాటలతో ప్రత్యర్థులను చెడుగుడు ఆడుకునే కొడాలి నాని కొంత కాలంగా మీడియాకు దూరంగా వుంటున్నారు. ఆయన ఎక్కడున్నారో కూడా ఎవరికీ తెలియడం లేదు. గుడివాడలో ఓడిపోవడం, చంద్రబాబు సర్కార్ కొలువుదీరడంతో కొడాలి నాని ఎంతకైనా మంచిదని జాగ్రత్తగా వుంటున్నారని తెలిసింది. టీడీపీ టార్గెట్లో కొడాలి నాని, వల్లభనేని వంశీ మొదటి వరుసలో ఉన్నారు. కమ్మ సామాజిక వర్గానికి చెందిన ఈ ఇద్దరు నేతలు వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు, లోకేశ్లపై రెచ్చిపోయేవారు. మరీ ముఖ్యంగా కొడాలి దూకుడు మాటల్లో చెప్పేది కాదు. చంద్రబాబు, లోకేశ్లపై ఇష్టమొచ్చిన రీతిలో కొడాలి నోరు పారేసుకునేవారు. తమ ప్రభుత్వం రాగానే కొడాలిని అంకుశం సినిమాలో విలన్ రామిరెడ్డిని నడిరోడ్డుపై కొట్టుకుంటూ పోయినట్టు, కొడతామని టీడీపీ నేతలు హెచ్చరించిన సంగతి తెలిసిందే.. చంద్రబాబు సర్కార్ ఏర్పడిన తర్వాత గుడివాడలో నాని ఇంటిపై కొందరు టీడీపీ ఆకతాయిలు రాళ్లు రువ్వారు. అంతకు మించి ఆయనపై ఎలాంటి దాడుల్లేవు. ఓడిపోయిన తర్వాత కూడా ఒకట్రెండు సందర్భాల్లో టీడీపీ నేతలకు కొడాలి నాని సవాల్ విసిరారు. ఆ తర్వాత ఆయన కూడా సైలెంట్ అయ్యారు. ఎక్కువ కాలంలో కొడాలి నాని హైదరాబాద్లో ఉంటున్నారని తెలిసింది. బహుశా వ్యాపారాలపై ఆయన దృష్టి సారించినట్టున్నారు. కొడాలి నాని భయంతో తలదాచుకున్నారని చెప్పలేం. టైమ్ బాగోలేదని తెలిసి, ఇప్పటికిప్పుడు మీడియా ముందుకు రావడం ఎందుకనే ఆలోచనలో ఉన్నారని ఆయన మిత్రులు చెబుతున్నారు. కొత్త ప్రభుత్వం కావడంతో కొంత సమయం ఇచ్చి, ఆ తర్వాత జనంలోకి వెళ్లాలని ఆయన అనుకుంటున్నారని తెలిసింది. ఈ లోపు ఆయనపై ఏవైనా కేసులు పెట్టి, వేధిస్తే చెప్పలేం.. !

# భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజా కార్యక్రమం..



గుడివాడ,ఆగష్టు 17 (వార్తాప్రభ) : తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో శ్రావణ మాసం రెండవ శుక్రవారం విశిష్టమైనటు వంటి లక్ష్మీ దేవి కుంకుమార్చన కార్యక్రమం గుడివాడలో వేంచేసి ఉన్నటువంటి శ్రీ రమా సహిత వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానం ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో స్వామివారి యొక్క నామములతో లక్ష్మీదేవి యొక్క మంత్రములతో ఆలయ ప్రధాన అర్చకులు కుమార్ గారు వైభవో పేతంగా కుంకు పూజ కార్యక్రమం, తదుపరి తీర్థ ప్రసాద వినియోగం జరిగింది.. ఈ కార్యక్రమానికి తిరుమల తిరుపతి దేవస్థానం గుడివాడ విశిష్ట ధర్మాచార్య కావూరి శ్రీధర్ మరియు ఆలయ వంశపారంపర్య ధర్మకర్త గుదే లక్ష్మీ రంగనాయకమ్మ, మరియు దేవస్థానం ట్రస్టీ సభ్యులు గుదే వెంకటేశ్వరరావు, మాదాసు వెంకటలక్ష్మి, సి. హెచ్. శ్రీనివాస్, ఎం. జగదీశ్, సింహాచలం., భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# లైన్స్ క్లబ్ ఆఫ్ గుడివాడ ప్రగతి వారి ఆధ్వర్యంలో విద్యార్థి పాఠశాల ఫీజు వితరణ..



గుడివాడ,ఆగష్టు 17 (వార్తాప్రభ) : లైన్స్ క్లబ్ ఆఫ్ గుడివాడ ప్రగతి వారి ఆధ్వర్యంలో పట్టణంలో త్రివేణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు రవీంద్రనాథ్ పూర్వ అధ్యక్షులు 9వ తరగతి చదువు తున్న దీక్షిత ప్రియా విద్యార్థికి తల్లిదండ్రులు ఇద్దరు కరోనా లో మరణించడం వల్ల తన విద్యాభ్యాసం, స్కూలు ఫీజు నిమిత్తం 5000 రూపాయలను స్కూల్ యాజమాన్యం, స్కూల్ ప్రిన్సిపాల్ అయినటువంటి మట్టా యుగంధర్ కి అందచేయడమైనది. ఈ కార్యక్రమమునకు క్లబ్ అధ్యక్షులు శేషగిరిరావు, కోశాధికారి పి రవికుమార్, ఆర్. వేణు బాబు, ఏం వెంకట్రావు, ఎంవి శేఖర్, కేశవరావు, లాయర్ కృష్ణప్రియ తదితరులు పాల్గొన్నారు., లయన్ శివశంకర్ అభినందనలు తెలియజేశారు.

# ప్రభుత్వ వసతి గృహాల అభివృద్ధికి కృషి

● ఎంఎల్ఏ మండలి బుద్ధప్రసాద్.



అవనిగడ్డ,ఆగష్టు 17 (వార్తాప్రభ) : ప్రభుత్వ వసతి గృహాల అభివృద్ధికి కృషి చేస్తామని అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ వసతి గృహాలను జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణా జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్ రావు సందర్శించి పాలు సమస్యలను గుర్తించడంతోపాటు విద్యార్థుల కోరిక మేరకు తన స్వంత నిధులు వెచ్చించి సీలింగ్ ఫ్యాన్లు, నోటు పుస్తకాలు, జామెట్రీ బాక్సులు తదితరాలను అందించి విద్యార్థుల సమస్యలను వెలుగులోకి తెచ్చిన నేపథ్యంలో శనివారం అవనిగడ్డలో ఎమ్మెల్యే తన కార్యాలయంలో ప్రభుత్వ వసతి గృహాల సంక్షేమ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా సంక్షేమ అధికారి జి.రమేష్ విచ్చేయగా హాస్టళ్ళ అభివృద్ధి, మరమ్మత్తులు, మౌళిక సౌకర్యాల కల్పనపై చర్చించారు. వసతి గృహాల్లో విద్యార్థుల వసతులపై చర్చించారు. సమావేశంలో అవనిగడ్డ సహాయ సంక్షేమ అధికారిణి దివ్య, వసతి గృహ సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

# భూములు లాక్కుంటే ప్రాణత్యాగానికైనా వెనకాడబోము

● తహశీల్దార్ వెంకటేశ్వర్లు కి వినతిపత్రం అందజేస్తున్న కోడూరు రైతులు



జి.కొండూరు,ఆగష్టు 17 (వార్తాప్రభ) : ఎన్నో ఏళ్లుగా తాము సాగు చేసుకుంటున్న భూములను ప్రభుత్వం లాక్కుంటే ప్రాణత్యాగానికైనా వెనకాడబోము అని ఎన్టీఆర్ జిల్లా,జి. కొండూరు మండలం కోడూరు గ్రామానికి చెందిన సన్నచిన్నకారు రైతులు తమ ఆక్రంధన వెలిబుచ్చారు. ఉన్నపళంగా ప్రభుత్వం మా భూములు లాక్కుంటే జీవనోపాధి కోల్పోతామని, దీంతో మాకు ఆత్మహత్యలే శరణ్యమని ఆవేదన వ్యక్తంచేశారు. జి.కొండూరు మండలంలోని కోడూరు గ్రామ పరిధిలో 120 ఎకరాల రెవిన్యూ పోరంబోకు భూమిని ఆదే గ్రామానికి చెందిన బడుగు, బలహీన వర్గాలకు చెందిన రైతులు గత 50 ఏళ్లకుపైగా మామిడి సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అయితే ఆ భూములను రైతుల నుంచి స్వాధీనం చేసుకోవాలం టూ ఆర్డీఓ ఆదేశాలు జారీ చేయడంతో స్థానిక తహశీల్దార్,గ్రామ రెవిన్యూ సిబ్బంది ఇటీవల భూములు పరిశీలించారు. ఈ క్రమంలో నర్సరీ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ఆ భూమిని వెనక్కి తీసుకునేందుకు పావులు కదుపుతుందని రైతులకు తెలియడంతో ఆ భూమిలో మామిడి సాగు చేస్తున్న 60 మంది రైతులు తమ భూములను లాక్కోవద్దంటూ శనివారం తహసీల్దార్ వెంకటేశ్వర్లు ని కలిసి మొరపెట్టుకున్నారు. భూమినే నమ్ముకొని జీవిస్తున్నామని, ఇప్పుడు మా భూమి లాగేసుకుంటే ఎలా బ్రతకాల ని తహశీల్దార్ ముందు వాపోయారు. అనంతరం రైతులు వినతిపత్రాన్ని అందజేశారు.

# 11వ రోజు మండల్ దివస్ కార్యక్రమం..

● పాల్గొన్న బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు డి రాజారాం యాదవ్, బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్



వికారాబాద్,ఆగష్టు 17 (వార్తాప్రభ) : నిజామాబాద్ జిల్లా, ఆర్మూర్ నియోజక వర్గం నుంచి పోటీ చేసిన బీసీ జన సభ రాష్ట్ర అధ్యక్షుడు డి రాజారామ్ యాదవ్ ఆధ్వర్యంలో 11వ రోజు మండల్ దివస్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా రాజారామ్ యాదవ్ మాట్లాడు తూ రాష్ట్రవ్యాప్తంగా మండల దివస్ కార్యక్రమాలు అద్భుతంగా జరుగుతున్నాయని అన్నారు. ఇదే స్ఫూర్తితో ముందుకు సాగి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కులగణన చేపట్టి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు 42% కల్పించే విధంగా పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బీసీ ఐక్యవే దిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ బీసీల ఐక్యత ఒక్కటే బీసీలకు రాజ్యాధికారం తెచ్చిపెడుతుందని అన్నారు. బీసీలు సంఘటితమై బిపి మండల్ సిఫార్సు లను అమలు చేసే విధంగా ముందుకు సాగాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మండల సిఫార్సులను తప్పకుండా అమలు చేయాలని కులగణన చేపట్టాలని దామాషా పద్ధతిలో స్థానిక సంస్థల ఎన్నికల్లో సీట్లు కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, ఉమ్మడి మెదక్ జిల్లా గొర్రెల మేకల పెంపకం దారుల మాజీ చైర్మన్ పోచబోయిన శ్రీహరి యాదవ్, మేదరి సంఘం కార్యదర్శి వెంకట్, కృష్ణ గౌడ్, వడ్డెర సంఘం కిరణ్, యాదవ్ సంగం రాకేష్, మున్నూరు కాపు సంఘం రాజు, బెస్త సంఘం సుభాష్, రజక సంఘం గోపి, అశోక్ పద్మశాలి, మరియు వివిధ సంఘాల నాయకులు కార్యదర్శులు పాల్గొన్నారు.

# యాదవ భవన్ నిర్మాణానికి 6,00,000 విరాళాలు



తిరుపతి,ఆగష్టు 17 (వార్తాప్రభ) : పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుపతి నగరంలో యాదవుల కోసం ఒక భవనాన్ని నిర్మించాలని తిరుపతిలోని యాదవులు నడుం బిగించారు. ఇందులో భాగంగా వాసుదేవా యాదవ సేవా సంఘం ఆధ్వర్యంలో యాదవులందరూ కలసి తిరుపతి నడిబొడ్డున ఆర్టీసీ బస్టాండ్ కు కూత వేటు దూరంలో స్థలాన్ని కొని ఆగస్టు 28వ తేదీన ఘనంగా భూమి పూజ కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేసిన విషయం పాఠకులకు తెలిసిందే. వాసుదేవ యాదవ్ సేవా సంఘం ఆధ్వర్యంలో భవన నిర్మాణానికి యాదవ ప్రముఖులచే విరాళాలు సేకరిస్తున్నారు. భవన నిర్మాణం కోసం తిరుపతికి చెందిన మాజీ కౌన్సిలర్ , కెవిఆర్ డీలక్స్ ప్రొప్రైటర్ కామాటి వరదరాజులు యాదవ్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి దంపూరి భాస్కర్ యాదవ్ మూడేసి లక్షల రూపాయలు విరాళంగా అందించారు. విరాళాలు అందించిన వారికి వాసుదేవా యాదవ్ సేవా సంఘం కమిటీ సభ్యులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ ఈ యాదవ భవనం మొత్తం ఆరు అంతస్తులలో నిర్మించనున్నారు గ్రౌండ్ ఫ్లోర్ పార్కింగ్ 1 ఫ్లోర్ డైనింగ్ మరియు కిచెన్ 2 ఫ్లోర్ సమావేశ మందిరం గాను, మూడు ,నాలు ఐదు అంతస్తులు కాటేజీలుగా నిర్మిస్తున్నామని, ఎవరైనా యాదవులు సుధుర ప్రాంతం నుండి తిరుమల దర్శనార్థం తిరుపతికి నిత్యం వస్తుంటారు అయి తే వారికి ఈ యాదవ భవనంలోని కాటేజీలు ఎంతగానో ఉపయోగపడతాయని అంతేకాకుండా ఎవరైనా తిరుపతిలో సమావేశాలు, ఫంక్షన్లో చేసుకునేందుకు ఎంతో వీలుగా ఉంటాయని ఎంతగానో ఉపయోగపడతాయని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు డా మునుస్వామి యాదవ్ , ప్రధాన కార్యదర్శి ఈతమాకుల హేమంత్ కుమార్ యాదవ్, కోశాధికారి రామచంద్ర యాదవ్ , ఉపాధ్యక్షులు ముని మేఘనాధ యాదవ్ , కట్టా జయరామ్ యాదవ్ ,కార్యనిర్వహక కార్యదర్శి జల్లి తులసి యాదవ్ కార్యదర్శులు చింతా రమేష్ యాదవ్ సంయుక్త కార్యదర్శి చింతా భరణి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినికి ఆర్థిక సహాయం అందించిన దేవాంగ యూత్



పెడన,ఆగష్టు 17 (వార్తాప్రభ) : పట్టణంలోని దేవాంగ యూత్ సేవా సమితి సేవా కార్యక్రమాల్లో భాగంగా పదవ వార్డు రాజీవ్ నగర్ కాలనీలో అద్దె ఇంట్లో నివాసం ఉంటున్న కుర్మా ఆంజనేయులు కుమార్తె సాత్విక పదవ తరగతి ఫలితాల్లో 572 మార్కులతో బట్ట జ్ఞానకోటయ్య హై స్కూల్ టాపర్గా నిలిచింది. ఇడుపులపాయలోని రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం (ట్రిబుల్ ఐటీ) కళాశాలలో సీటు సాధించింది. తండ్రి అద్దె ఇంట్లో ఉంటూ చేనేత వృత్తి చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు ఈ పరిస్థితిలో విద్యార్థినికి ఏదైనా సహాయం అందించాలని దేవాంగ యూత్ సేవా సమితిని కోరారు. ఈ నేపథ్యంలో సభ్యులు ఈ విషయాన్ని దేవాంగ యూత్ సేవాసమితి దేవల మహర్షి దేవాంగ యూత్ అనే వాట్సాప్ గ్రూపులలో విషయాన్ని తెలియపరచక అందులోని సభ్యులు కొంతమంది స్వచ్ఛందంగా ఆర్థిక సహాయాన్ని అందించారు. వీటి ద్వారా సేకరించిన మొత్తం 28,634 రూపాయలను శనివారం రాజీవ్ నగర్ కాలనీలోని బాలిక ఇంటికి వెళ్లి సభ్యులు ఆర్థిక సహాయాన్ని అందించారు. సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ స్వచ్ఛందంగా సహాయం అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాంగ సేవ సమితి సభ్యులు వుటుకూరి సుధీర్ కుమార్ పుచ్చల సుబ్రమణ్యం పేరిశెట్టి నాగ రవి యర్రా సుబ్రహ్మణ్యేశ్వరరావ్ కాలనీ స్థానికులు కుర్మా గిరి తదితరులు పాల్గొన్నారు.

**మహారాజశ్రీ 7వ అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) విజయవాడ కోర్టు**

I.A. No.922/2023 in A.S.No.114/2023

Between :

ధనేకుల శేషగిరిరావు

---- పిటీషనర్/అప్పిలెంట్

And

ధనేకుల కోటేశ్వరమ్మ (Died)

ధనేకుల ఇంద్రారాణి మరియు ఇతరులు

---- రెస్పాండెంట్స్/రెస్పాండెంట్లు

To

**R3,** ధనేకుల రాజేష్ S/o లేటు పుల్లారావు D.No.65-2-3, 2nd Floor, ఫిన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు ప్రక్క సందు, N.T.R. సర్కిల్, పటమట,విజయవాడ-7

పై నెంబరు పిటీషన్ నందు మీ మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు ది.27-8-2024నకు వాయిదా యిచ్చియున్నారు. కావున తమరు ది.27-8-2024న ఉదయం గం॥10-30 ని॥లకు పై కోర్టు వారి యెదుట స్వయముగా గాని, లాయర్ గారి ద్వారా గాని హాజరు కావలసినదిగా తెలియపరచడమైనది. లేనిచో మీ పరోక్షమున తీర్మానంచబడును.

(కోర్టు వారి ఉత్తర్వుతో)

**ఇట్లు**

**KOTA RAMA KRISHNA,** B.com. M.L

Advocate

D.No.14-20-26, 1st Floor, Beside Sub-Registrar Office, Gandhinagar, Vijayawada - 520 003.

Cell : 9440331239

విజయవాడ

ది.17-08-2024

**మహారాజశ్రీ 7వ అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) విజయవాడ**

A.S.No.114/2023

Between :

ధనేకుల శేషగిరిరావు ----అప్పిలెంట్

మరియు

ధనేకుల కోటేశ్వరమ్మ (Died)

ధనేకుల ఇంద్రారాణి మరియు ఇతరులు

---- రెస్పాండెంట్స్

To

**R3,** ధనేకుల రాజేష్ S/o లేటు పుల్లారావు D.No.65-2-3, 2nd Floor, ఫిన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు ప్రక్క సందు, N.T.R. సర్కిల్, పటమట,విజయవాడ-7

పై అప్పిల్ నందు మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు ది.27-8-2024నకు వాయిదా యిచ్చియున్నారు. కావున తమరు పై కోర్టు వారి యెదుట ది.27-8-2024న ఉదయం గం॥10-30 ని॥లకు హాజరు కాగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానంచబడును. కావున తెలియపరచడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుతో)

**ఇట్లు**

**KOTA RAMA KRISHNA,** B.com. M.L

Advocate

D.No.14-20-26, 1st Floor, Beside Sub-Registrar Office, Gandhinagar, Vijayawada - 520 003.

Cell : 9440331239

విజయవాడ

ది.17-08-2024

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188